భర్తృహరి నీతి శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 189 | సోమవారం | 10-06-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

గాజాలో పౌరులే బాధితులు
త్వరలో అర్హులకు కొత్త రేషన్‌కార్డులు
అక్రమార్కులపై వేటు తప్పదు

లోపలి పేజీల్లో..

71 మంది మంత్రులతో మోదీ కొలువు

ప్రమాణ స్వీకారం చేసిన కేంద్ర కొత్త మంత్రివర్గం



తెలంగాణ నుంచి ఇద్దరికి, ఏపీలో ముగ్గురికి చోటు

న్యూఢిల్లీ: వరుసగా మూడోసారి కేంద్రంలో ఎన్‌డిఎ సర్కారు కొలువుతీరింది. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత మూడు పర్యాయాలు వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి, 73 ఏళ్ల మోదీ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ నుంచి జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి పెమ్మసాని చంద్రశేఖర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ కొత్త మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్నారు. మొత్తం 71 మందితో కూడిన మంత్రివర్గంలో 31 మంది కేబినెట్ మంత్రులు. ఐదుగురు స్వతంత్ర బాధ్యతలు కలిగిన సహాయ మంత్రులుకాగా, 36 మంది సహాయ మంత్రులు ఉన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి మోదీ తన కేబినెట్‌లో చోటు కల్పించారు. అదే విధంగా వివిధ సామాజిక సమూహాల ప్రాతినిధ్యంపై దృష్టి పెట్టారు. ఒబిసిలు 27 మంది, షెడ్యూల్ కులాల నుంచి 10 మంది, షెడ్యూల్ తెగల నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురు చొప్పున మంత్రులు ఉన్నారు. రికార్డు స్థాయిలో 18 మంది సీనియర్ మంత్రులు కొత్త కొలువులో ఉన్నారు. కేబినెట్‌లోని 43 మంత్రులు కనీసం మూడు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా వ్యవహరించారు. 39 మంది గతంలోనూ మంత్రులుగా సేవలు అందించారు.

కేబినెట్ మంత్రులు

నరేంద్ర మోదీ (బిజెపి), రాజ్‌నాథ్ సింగ్ (బిజెపి), అమిత్ షా (బిజెపి), తిన్ గడ్కరీ (బిజెపి), జగత్ ప్రకాష్ నడ్డా (బిజెపి), శివరాజ్ సింగ్ చౌహాన్ (బిజెపి), నిర్మలా సీతారామన్ (బిజెపి), సుబ్రహ్మణ్యం జైశంకర్ (బిజెపి), మనోహర్ లాల్ ఖట్టర్ (బిజెపి), హెచ్‌డి కుమారస్వామి (జెడిఎస్), పీయూష్ గోయల్ (బిజెపి), ధర్మేంద్ర ప్రధాన్ (బిజెపి), జితన్ రామ్ మాంఝీ (హెచ్ఎఎం), రాజీవ్ రంజన్ (లాలన్) సింగ్ (జెడియు), సర్బానంద్ సోనోవాల్ (బిజెపి), డాక్టర్ వీరేంద్ర కుమార్ (బిజెపి), కింజారపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), ప్రహ్లాద్ జోషి (బిజెపి), జుయల్ ఓరం (బిజెపి), గిరిరాజ్ సింగ్ (బిజెపి), అశ్విని వైష్ణవ్ (బిజెపి), జ్యోతిరాదిత్య సింధియా (బిజెపి), భూపేందర్ యాదవ్ (బిజెపి), గజేంద్ర సింగ్ షెకావత్ (బిజెపి), అన్నపూర్ణా దేవి (బిజెపి), కిరణ్ రిజిజు (బిజెపి),

తరువాయి 8లో

ధాన్యం కొనుగోళ్లలో ఈ ఏడాది సరికొత్త రికార్డు

మూడు రోజుల్లోనే నగదు జమా

ఇప్పటివరకు 8,35,109 మంది రైతులకు రూ.10355.18 కోట్లు చెల్లింపు

ప్రజాపక్షం /హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లలో ఈ ఏడాది ప్రభుత్వం సరికొత్త రికార్డు ను నెలకొల్పింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మూడు రోజుల్లోనే డబ్బులను చెల్లిస్తోంది. ఇప్పటి వరకు 8,35,109 మంది రైతులకు రూ.10355.18 కోట్లు చెల్లించారు. గత ప్రభుత్వంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేవి. కానీ ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రెండు వారాలు ముందుగానే మార్చి 25వ తేదీ నుంచే కొనుగోళ్లు ప్రారంభించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 7178 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయగా, 6345 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగాయి. ఈనెల 7 వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేశారు. ఇప్పటికే చాలాచోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి కాగా,మరో 10 రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యే

తరువాయి 2లో

ఉరుములు, మెరుపులతో మూడురోజులు వర్షాలు

ప్రజాపక్షం / హైదరాబాద్

రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కొన్ని జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని అధికారులు చెప్పారు. దీంతో గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్లు వేగంతో వీచే అవకాశం ఉందని, పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ దిశగా వెళ్తున్నాయని అధికారులు చెప్పారు. రాష్ట్రంలో కింది స్థాయి గాలులు ప్రధానంగా నైరుతి దిశ నుంచి వీస్తున్నాయన్నారు. ఇవాళ ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, జనగాం,

తరువాయి 2లో

వెడ్ లహోటికి టాప్ ర్యాంక్

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

మహిళా టాపర్‌గా దివిజ ధర్మేష్‌కుమార్

టాప్ 10లో ఐదుగురు తెలుగు విద్యార్థులే...

న్యూఢిల్లీ : దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటిల్లో ఇంజినీరింగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాలు ఆదివారం ఉదయం విడుదలయ్యాయి. ఫలితాల్లో ఐఐటి ఢిల్లీ జోన్‌కు చెందిన వెడ్ లహోటి టాప్ ర్యాంక్

తరువాయి 2లో

రూ.20కోట్లతో విదేశాలకు పరార్

అధిక వడ్డీ, కంపెనీ లాభాల్లో 25 శాతం షేర్ అంటూ మోసం

ధర్మారంతో పాటు హైదరాబాద్‌లోనూ కేసులు నమోదు

లబోదిబోమంటున్న బాధితులు

ప్రజాపక్షం/హైదరాబాద్

అధిక వడ్డీ ఇస్తానని ఆశ చూపుతాడు..తనకు కంపెనీలు, బడా కాంట్రాక్ట్ పనులు ఉన్నాయంటాడు..తన కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాల్లో 25 శాతం షేర్ ఇస్తానంటాడు.. ఇలా నమ్మించి ఓ వ్యక్తి సుమారు రూ.20 కోట్లు వసూలు చేసుకుని విదేశాలకు పారిపోయిన ఉదంతం ఇది. ఇతని ఉచ్చులో చిక్కిన వందలాది మంది బాధితులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం పోలీసులు, హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు అతడిపై కేసులు నమోదు చేశారు. పరారీలో ఉన్న అతన్ని కోసం గాలిస్తున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేటలోని ఇబ్రహీంనగర్‌కు చెందిన యువకుడు తాళ్లపల్లి సాయిరోహిత్‌గౌడ్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లికి చెందిన మమతను వివాహం చేసుకున్నాడు.ఆ తరువాత అత్తగారి ఊరితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాను

తరువాయి 2లో

పార్లమెంట్‌లో మీ గొంతుకనవుతా..

నీట్ విద్యార్థులకు రాహుల్‌గాంధీ హామీ

న్యూఢిల్లీ : నీటి–యుజి ప్రవేశపరీక్ష వివాదానికి సంబంధించి మూడవ సారి భారత ప్రధానిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ నేత తీవ్ర విమర్శలు చేశారు. ప్రమాణస్వీకారానికి ముందే పరీక్షలో జరిగిన అవకతవకల్లో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనం చేశారని మండిపడ్డారు. ఈ విషయంలో తాను పార్లమెంటులో తమ గొంతుకగా నిలుస్తానని, వారి భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానని దేశంలోని విద్యార్థులకు గాంధీ హామీ ఇచ్చారు. నీటి–యుజి మెడికల్ ప్రవేశపరీక్షలో వచ్చి మార్కులపై తీవ్ర ఆరోపణలు

తరువాయి 2లో

ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష

74 శాతం హాజరైన అభ్యర్థులు

త్వరలోనే 'కీ' విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్

గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 74 శాతం (3.02 లక్ష) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్ష 'కీ' ని త్వరలోనే వెబ్‌సైట్‌లో అందుబాటులోపడతామని టిజిపిఎస్‌సి వెల్లడించింది. గ్రూప్ మెయిన్ ఫరీక్షను అక్టోబర్ 21 నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.03లక్ష మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 3.02 లక్షమంది మాత్రమే పరీక్ష రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 897 పరీక్ష కేంద్రాలలో సిసికెమెరాలను ఏర్పాటు చేశారు. తద్వారా టిజిపిఎస్‌సి కమాండ్ కంట్రోల్ ద్వారా పరీక్ష కేంద్రాలను అధికారులు పర్యవేక్షించారు. 'పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేశారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు కూడా

తరువాయి 8లో

పరుగులు తీయనున్న పాలన

సంక్షేమం -అభివృద్ధి జోడెడ్లుగా సాగాలని సర్కారు నిర్ణయం

12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సిఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు, క్షేత్ర పర్యటనలు

నెలాఖరులోగా అధికారులు, ఉద్యోగుల బదిలీలు

అధికారుల పనితీరుపై ప్రతి నెలా నివేదికలు, సమీక్షలు

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టింది. ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచుతూ అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకునే వారికి జీరో బిల్లు మంజూరును అమల్లోకి తెచ్చారు. మహిళలకు హామీ ఇవ్వక పోయినప్పటికీ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల బకాయిలను మంజూరు చేశారు. 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒక్కసారి గా పాలనకు బ్రేక్ పడి పాలనలో కొంత స్తబ్దత ఏర్పడింది. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ నెల 9 నుంచి పాలన పరుగులు పెట్టాలని ముఖ్యమంత్రి

తరువాయి 2లో

ఇమ్రాన్‌పై ముప్పేట దాడి!

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పిటిఐ) అధినాయకుడు ఇమ్రాన్ ఖాన్‌పై మరో మాజీ ప్రధాని, పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ (పిఎంఎల్‌ఎన్) నాయకుడు నవాజ్ షరీఫ్ ముప్పేట దాడులను కొనసాగిస్తున్నారు. ఇమ్రాన్ జైలు నుంచి బయటకు రాకుండా చూడడమే లక్ష్యంగా ఆయన విమర్శలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆయన ఒక సమావేశంలో మాట్లాడుతూ దేవాన్ని నిరంతరం వెంటాడుతున్న రాజకీయ సక్షోభానికి తెరదించేందుకు సయోధ్య అవసరమని, అయితే, ఈ దిశగా జరిగే ప్రయత్నాలకు ఇమ్రాన్ అడ్డంకిగా ఉన్నారని ఆరోపించారు. ఇమ్రాన్ వల్లే దేశంలో రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు. తాము ప్రతీకార చర్యలకు పాల్పడడం లేదని ఆదివారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నవాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. చర్చల్లో భాగస్వామిగా ఉండాల్సిన ఒక పార్టీ నుంచి సరైన స్పందన లేనప్పుడు సయోధ్య ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. గతంలో పలు సందర్భాల్లో తాము స్నేహ ప్రతిపాదనలు చేసినప్పటికీ, ఇమ్రాన్ తిరస్కరించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 'నేను చాలా సార్లు ఒక సేల్స్‌మన్ మాదిరి ఇమ్రాన్ ఇంటికి స్వయంగా వెళ్లాను. రాజకీయ శాంతి కోసం మేము చేసే ప్రయత్నాలను చిన్నచూపు చూశారు. మా బలహీనతగా పరిగణించారు. ఇమ్రాన్ వైఖరే సయోధ్య కుదిరేందుకు వీల్లేని పరిస్థితులను తెచ్చిపెట్టింది' అన్నారు. ప్రతీకార రాజకీయాలపై తమకు నమ్మకం లేదని అన్నారు. గతంలో మాజీ ప్రధాని బేనజీర్ భుట్టోతో ప్రజాస్వామ్య చార్టర్‌పై తాను సంతకం చేయడమే తమ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం పరఢవిల్లాలని కోరుకుంటున్నామని చెప్పారు. మొత్తం మీద ఇమ్రాన్‌ను రాజకీయంగా ఒంటరిని చేయడం ద్వారా, పిఎంఎల్‌ఎన్ పునాదులను మరింత బలోపేతం చేయడమే నవాజ్ షరీఫ్ లక్ష్యంగా కనిపిస్తున్నది.

గాజాలో పౌరులే బాధితులు

బెర్ అల్ బలా (గాజా) : హమాస్ ఉగ్రవాదులను ఏరివేసే పేరుతో ఇజ్రాయెల్ సైన్యం కొనసాగిస్తున్న దాడులతో గాజా స్ట్రిప్ ధ్వంసమవుతున్నది. పౌరులు నరకయాతన పడుతున్నారు. ఆకలి కేకలతో గాజా హోరెత్తిపోతున్నది. దీనికితోడు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, జనావాసాలపైన కూడా దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో వేలాది మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోతున్నారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న నలుగురు ఇజ్రాయెల్ పౌరులు, నోవా అర్గమణి (26), అల్మోగ్ మీర్ జాన్ (22), ఆండ్రీ కోజ్లోవ్ (27), షోమీ జివ్ (41)లను, ఇజ్రాయెల్ దళాలు విడిపించాయి. ఈ క్రమంలో జరిపిన దాడుల్లో 274 మంది మృతి చెందినట్టు పాలస్తీనా ప్రకటించింది. కనీసం 700 మంది తీవ్రంగా గాయపడ్డారని పేర్కొంది. కాగా, ఇజ్రాయెల్ దళాలు దాడులు చేయడం, విధ్వంసం సృష్టించడం ఇదే మొదటి సారి కాదు. హమాస్‌పై దాడుల పేరుతో జనావాసాలను కూడా ఇజ్రాయెల్ దళాలు విడిచిపెట్టడం లేదు. దీనితో పౌరులు ప్రణాలు కోల్పోతున్నారు. కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. లెక్కలేనన్ని భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమైన నేపథ్యంలో, వేలాది మంది బాధితులు విద్యా సంస్థల్లో, ఆసుపత్రుల్లో తలదాచుకుంటున్నారు. గాయపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్న తరుణంలో, ఆసుపత్రుల్లో సరైన వైద్య సేవలు లభించడం లేదు. మందుల కొరత తీవ్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితితోపాటు, వివిధ దేశాల నుంచి మానవతా సాయం కూడా అందకుండా ఇజ్రాయెల్ అడ్డుకుంటున్నది. సాయం అందక, కనీస వతులు లేక ప్రజలు నరక యాతన పడుతున్నారు. దీనికితోడు, ఎప్పుడు, ఎటువైపు నుంచి ప్రమాదం విరుచుకుపడుతుందోనన్న భయాందోళనలు వారిని వెంటాడుతున్నాయి. దాడులను నిలిపివేయాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ మొండి వైఖరి వీడకపోవడంతో గాజాలో రక్తపుటేరులు పారుతున్నాయి.

ఇయు చివరి దశ పోలింగ్ పూర్తి

బ్రసెల్స్: యూరోపియన్ యూనియన్ (ఇయు) పార్లమెంటుకు తొలిదశ పోలింగ్ ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు అధికారంలో ఉండే ఈ పార్లమెంటు ఎన్నికల ఫలితాలను స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి (సోమవారం తెల్లవారుజామున) ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. 27 దేశాలతో కూడిన ఇయు పార్లమెంటు ఎన్నికల్లో, గతంలో ఎన్నడూ లేని విధంగా పలు స్థానిక, అంతర్జాతీయ అంశాలకు ఓటర్లు ప్రాధాన్యం ఇస్తున్నట్టు కనిపిస్తున్నది. నిరుద్యోగం, పేదరికం పెరుగుతున్న కారణంగా, అత్యధిక శాతం మంది ప్రజలు ఈ అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. పార్టీల పరంగా ఇచ్చిన హామీలను జాగ్రత్తగా సమీక్షించుకుంటూ, అభ్యర్థులను గమనిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. గాజా యుద్ధం, రష్యా:ఉక్రెన్ పోరు వంటి అంతర్జాతీయ పరిణామాలు కూడా ఈ ఎన్నికల్లో కీలక భూమిక పోషిస్తున్నాయి. డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సెన్‌పై దాడి తర్వాత పరిస్థితులు ఎవరికి అనుకూలిస్తాయన్నది ఉత్కంఠ రేపుతున్నది. మరోవైపు, ఈసారి ఎన్నికల్లో అసాధారణ ఫలితాలు వెల్లడవుతాయని, సంప్రదాయ పార్టీలకు చెల్లుచీటీ తప్పదని కరడుగట్టిన మితవాద నాయకుడు, ఇటలీ ప్రధాన మంత్రి జియోర్జియా మెలోనీ జోస్యం చెప్తుండగా, పోలాండ్ ఓటర్లు ఉక్రెన్ యుద్ధ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. నాటో కూటమి భవిష్యత్ నిర్ణయాలను కూడా ఈ ఎన్నికలు ప్రభావితం చేస్తాయని పరిశీలకులు అంటున్నారు. ఇయులోని కొన్ని దేశాలకు అపారమైన అధికారం ఉందన్న విమర్శలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో, ఇయులోని అన్ని సభ్యదేశాలకూ సమాన హక్కులు ఉండాలన్న డిమాండ్‌కు సానుకూల స్పందన ఉండవచ్చని కూడా అంటున్నారు. మొత్తం మీద ఇయు దేశాల ప్రజలు ఏం కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాలతో స్పష్టం కానున్నది.

ఇయు సభ్య దేశాలు..

ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రొయేషియా, రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్, చెక్ రిపబ్లిక్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, హంగరీ, ఐర్లాండ్, ఇటలీ, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రొమేనియా, పోర్చుగల్, స్లోవేనియా, స్పెయిన్, స్వీడన్.

చైనా, కిర్గిజిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లో రైల్వే ప్రాజెక్ట్‌తో కొత్త శకం



బీజింగ్ : చైనా, కిర్గిజిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల మధ్య కుదిరిన రైల్వే ఒప్పందంతో, కొత్త శకానికి తెరలేచింది. జిన్హువా న్యూస్ ఏజెన్సీ ప్రకారం, ఈ మూడు దేశాల మధ్య అంతర్ ప్రభుత్వ ఒప్పందం కుదిరింది. దీనిపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వీడియో లింగ్ ద్వారా భాగస్వామ్య దేశాలకు అభినందనలు తెలిపారు. రైల్వే అనేది చైనా, మధ్య ఆసియాల మధ్య అనుసంధానానికి సంబంధించిన వ్యూహాత్మక ప్రాజెక్టుగా ఆయన అభివర్ణించారు. ఈ మూడు దేశాల మధ్య రాకపోకలు పెరగడమేగాక, వ్యాపార, వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయని జిన్ పింగ్ అభిప్రాయపడ్డారు. పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడానికి మూడు దేశాలకు ఉన్న దృఢ సంకల్పం ఈ ఒప్పందం ద్వారా ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఇలావుంటే, ఈ మూడు దేశాలు సంయుక్తంగా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌ను నిర్మించడంలో రైల్వే ప్రాజెక్టు అత్యంత కీలకంగా మారింది. భవిష్యత్ ఒప్పందాలకు మార్గం ఏర్పడింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, ఆసియాను యూరప్, పర్షియన్ గల్ఫ్ దేశాలతో కలిపే కొత్త రవాణా మార్గంగా మారుతుంది. దేశాల మధ్య, వివిధ ప్రాంతాలమధ్య కనెక్టివిటీని ప్రోత్సహించడానికి రైల్వే మార్గం ఉపయోగపడుతుంది.

క్యూబా అధ్యక్షుడి ప్రత్యేక రాయబారితో చర్చలు..



క్యూబా అధ్యక్షుడి ప్రత్యేక రాయబారి బ్రూనో రోడ్రిగ్జి పరిల్లాతో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఈ చర్చల అనంతరం వాంగ్ మాట్లాడుతూ, చైనా, క్యూబా మధ్య స్నేహ సంబంధాలు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్నదని అన్నారు. ఒకే ఆలోచనను పంచుకొని, పరస్పర భాగస్వామ్యంతో అద్భుత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ దిశగానే చర్చలు కొనసాగాయని పేర్కొన్నారు.

కాళేశ్వరం విచారణ వేగవంతం

ప్రజాపక్షం/హైదరాబాద్: మేడిగడ్డ సహా కాళేశ్వరం ప్రాజెక్టులో ఇటు విచారణ, అటు మరమ్మతు పనులు వేగవంతం కానున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై జస్టిస్ పిసి ఘోష్ కమిటీకి విచారణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ కమిటీ ఇటీవలే మేడిగడ్డ అన్నారం,సుందిళ్లను సందర్శించి వచ్చింది. స్థానికంగా పరిస్థితులను తెలుసుకున్న జస్టిస్ పిసి ఘోష్ కమిటీ నేటి నుండి వరుసగా ఆరు రోజుల పాటు హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు (బిఆర్‌కెఆర్) భవన్‌లోని కమిషన్ కార్యాలయంలో విచారణ జరుపనుంది.ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ ప్రత్యేకంగా సమావేశం కానుంది. రెండు రోజుల్లోనే తనకు పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని ఆయన కోరే అవకాశముంది.బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టులపరిస్థితి,ప్రస్తుత పరిస్థితులు,మరమ్మతులపై చర్చించనున్నారు.

మీ గొంతుకనవుతా.. (మొదటి పేజీ తరువాయి)

వచ్చిన నేపథ్యంలో 1,500 మందికి పైగా అభ్యర్థుల గ్రేస్ మార్కులను సమీక్షించడానికి విద్యా మంత్రిత్వ శాఖ నలుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) శనివారం నాడు ప్రకటించింది. కాగా, 'నరేంద్ర మోడీ ఇంకా ప్రమాణ స్వీకారం చేయకముందే నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు 24 లక్షల మందికి పైగా విద్యార్థులను, వారి కుటుంబాలను నాశనం చేశాయి' అని రాహుల్ ఆదివారం 'ఎక్స్'లోఈ హిందీలో పోస్టు చేశారు. ఒకే పరీక్షా కేంద్రం నుండి ఆరుగురు విద్యార్థులు గరిష్ట మార్కులతో పరీక్షలో అగ్రస్థానంలో నిలిచారు. చాలా మందికి సాంకేతికంగా సాధ్యం కాని మార్కులు కూడా వచ్చాయి. అయితే పేపర్ లీక్ అయ్యే అవకాశం లేదని ప్రభుత్వం పదే పదే త్రోసిపుచ్చుతోందని రాహుల్ అన్నారు.విద్యా మాఫియా, ప్రభుత్వ యంత్రాంగంతో కుమ్మక్కై నడుస్తున్న ఈ 'పేపర్ లీక్ పరిశ్రమ'ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పటిష్టమైన ప్రణాళికను రూపొందించిందని ఆయన అన్నారు. చట్టం చేయడం ద్వారా విద్యార్థులకు పేపర్ లీక్ నుంచి విముక్తి కల్పిస్తామని మా మేనిఫెస్టోలో హామీ ఇచ్చామని చెప్పారు. 'దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ గొంతుకగా మారుస్తానని, మీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానని హామీ ఇస్తున్నాను' అని రాహుల్ చెప్పారు. తమ గొంతును అణచివేయనివ్వని ఇండియా కూటమిపై యువత విశ్వాసం వ్యక్తం చేసిందన్నారు. ఇదిలా ఉండగా, మెడికల్ కోర్సుల కోసం నీట్‌లో అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ శుక్రవారం డిమాండ్ చేసింది. యువతను బిజెపి మోసం చేసి వారి భవిష్యత్తుతో ఆడుకుంటోందని ఆరోపించింది.

నగదు జమా (మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అంచనా వేస్తోంది. ఆలస్యంగా పంటలు వేసిన రైతులకు ఇబ్బంది తలెత్తకుండా ఈనెలా చివరి నాటి వరకు అవసరమైన చోట్ల కేంద్రాలు తెరిచి ఉంచాలని అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది దాదాపు 75.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని సివిల్ సప్లయిస్ శాఖ మొదట్లో అంచనా వేసింది. అయితే ఈ ఏడాది ధాన్యానికి మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలకడం, ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరకు కొనుగోలు చేయటంతో కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా తగ్గింది.

ముందస్తు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు మేలు

ప్రభుత్వం ఈ ఏడాది రెండు వారాలు ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో సత్ఫాలితాలను ఇచ్చింది. మే నెలలో దాదాపు 15 రోజుల పాటు భారీ అకాల వర్షాలు కురిశాయి. అలాగే ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సివిల్ సప్లయిస్ విభాగం సైతం పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకే ఈదురు గాలులు, అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశారు. ఈ సారి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్ధిపేట, సిరిసిల్ల, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జనగామ జిల్లాలు ముందంజలో ఉన్నాయి.

కేంద్రంలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు

ప్రమాణ స్వీకారం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఇద్దరికి చోటు లభించింది. మూడోసారి కొలువుదీరిన ఎన్‌డిఎ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎంపి జి. కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. గత ప్రభుత్వంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించిన కిషన్ రెడ్డికి రెండవ సారి కేంద్ర మంత్రి పదవి దక్కగా, బండి సంజయ్‌ని మెదటి సారి మంత్రి పదవి వరించింది. అయితే కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ఎంపిలు డి.కె.అరుణ, ఈటల రాజేందర్ ఆశించారు. ఒకసి నుంచి ఒకరు, బిసి నుంచి మరొకరికి మంత్రివర్గంలో చోటు దక్కింది. మంత్రివర్గం ప్రమాణ స్వీకరానికి ముందే బిజెపి సీనియర్ నేత అమిత్‌షా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపిలతో మాట్లాడినట్టు తెలిసింది.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల రాజేందర్..?

బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమించే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది. కేంద్ర మంత్రిగా అవకాశం లభిస్తుందని ఆశించిన ఈటలకు రాష్ట్ర పార్టీ బాధ్యతలను అప్పగించే అవకాశాలు ఉన్నట్టు బిజెపి వర్గాలు చెబుతున్నాయి. తొలుత బిసికి చెందిన ఈటలను మంత్రివర్గంలో తీసుకుంటారని జోరుగాప్రచారం జరిగినప్పటికీ, బిసి కోటాలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కు అవకాశం దక్కింది. ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి మరోసారి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. దీంతో ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిలో కొనసాగేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే విషయాన్ని ఆయన జాతీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా కిషన్ రెడ్డిని తప్పించి, ఇతర ఎంపిలకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిసింది.రాష్ట్ర అధ్యక్షునిగా ఈటల రాజేందర్‌కు అవకాశం దక్కుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి బండి సంజయ్‌ని కేంద్ర మంత్రివర్గంలో తీసుకున్నందున, అదే జిల్లా నుంచి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే ఒకే జిల్లాకు రెండు అధికార కేంద్రాలు ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వెడ్ లహోటికి టాప్ ర్యాంక్

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు. 360 మార్కులకు గానూ 355 మార్కులు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఐఐటి మద్రాస్ జెఇఇ అడ్వాన్స్ పరీక్షలను నిర్వహించింది. మహిళా విద్యార్థుల్లో ఐఐటి బాంబే జోన్‌కు చెందిన దివిజ ధర్మేష్‌కుమార్ టాపర్‌గా నిలిచారు. 332 మార్కులు సాధించారు. మొదటి పది టాప్ ర్యాంకుల్లో ఐఐటి మద్రాస్‌కే నాలుగు ర్యాంకులు వచ్చాయి. కాగా, రెండవ ర్యాంకు ఆదిత్య (ఢిల్లీ జోన్), మూడవ ర్యాంకు భోగల్‌పల్లి సందేశ్ (మద్రాస్ జోన్) సాధించా రు. అదే క్రమంలో రిథం కెడియా (ఐఐటిరూర్కెజోన్), పుట్టి కుషాల్ కుమార్ (ఐఐటి మద్రాస్), రాజ్‌దీప్ మిశ్రా (ఐఐటి బాంబే జోన్), కోడూరి తేజేశ్వర్ (ఐఐటి మద్రాస్ జోన్), ధృవి హేమంత్ దోషి (ఐఐటి బాంబే జోన్), అల్లడబోన ఎస్ఎస్‌డిబి సిధ్విక్ సుహాస్ (ఐఐటి మద్రాస్ జోన్) తదుపరి ర్యాంకులు సాధించారు. అత్యధికంగా ఐఐటి మద్రాస్ జోన్ నుంచి అభ్యర్థులు అర్హత సాధించారు.ఆతరువాత ఐఐటి ఢిల్లీ జోన్, ఐఐటి బాంబే జోన్‌ను పెద్ద మొత్తంలో క్వాలిఫై అయ్యారు. టాప్ ర్యాంకులు వచ్చిన 500 మంది అభ్యర్థుల్లో ఐఐటి మాద్రాస్ జోన్‌లో 145, ఐఐటి బాంబేలో 136, ఐఐటి ఢిల్లీ జోన్‌లో 122 మంది ఉన్నారు. అదే విధంగా మొత్తం ఏడుగురు విదేశీ, 179 మంది ఒసిఐ విద్యార్థులు పరీక్షలో క్వాలిఫై అయ్యారు. కాగా, ఐఐటి–జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో రెండు పేపర్లకు గానూ మొత్తం 1,80,200 మంది పరీక్షకు హాజరయ్యారు. 48,248 మంది క్వాలిఫై కాగా, అందులో 7964 మంది మహిళా విద్యార్థులు ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం జెఇఇ–మెయిన్ నిర్వహిస్తారు. అందులో క్వాలిఫై అయిన వారికి జెఇఇ–అడ్వాన్స్‌డ్ నిర్వహిస్తారు. ఈ పరీక్ష మే 26న జరిగింది. అయితే సంయుక్త సీట్ కేటాయింపు కౌన్సెలింగ్‌ను సోమవారం నుంచి నిర్వహించనున్నారు.

పరుగులు తీయనున్న పాలన

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు ప్రణాళికలు రూపొందించారు.వరుస సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలకు రంగం సిద్ధం చేశారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో పాతుకుపోయిన అధికారులు, ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. మూడేళ్లకు పైగా ఒకే చోట పాతుకుపోయిన అధికారులందరినీ కదిలించాలని నిర్ణయించినట్లు సమాచారం. 9నుండి ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు కార్యాచరణ ప్రారంభమైంది.ఈనెల చివరకు ఈ ప్రక్రియ ముగియనుంది.సంక్షేమం, అభివృద్ధి జోడేడ్ల తరహాలో రాష్ట్రంలో పాలన ముందుకు సాగాలని ముఖ్యమంత్రి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రజాపాలన అందించడంలో అధికారుల భాధ్యత తీవ్రంగా ఉంటుంది. అధికారుల పనితీరుపై ప్రతి నెలా నివేదికలు తెప్పించుకొని సమీక్షలు నిర్వహించాలని, అశ్రద్ధ వహించే అధికారులను పక్కకు పెట్టాలని ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

12 ,13న ఖమ్మంలో డిప్యూటి సిఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు, క్షేత్ర పర్యటనలు

నీళ్లు, నిధులు, నియామకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్‌కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్‌కు సాగునీటిని మళ్లించేందుకు డిప్యూటి సిఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఎన్నికల కోడ్‌కు ముందే 75కోట్ల రూ పాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనుల పైన సమీక్ష నిర్వహించనున్నారు. ఖమ్మంలో సమీక్ష చేపట్టిన మరుసటి రోజే ఈనెల 13న సాగునీటి ప్రాజెక్టుల పనులు, వాటి ప్రగతిని తెలుసుకునేందుకు డిప్యూటి సిఎం ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సంయుక్తంగా క్షేత్ర పర్యటన చేపట్టనున్నట్టు తెలిసింది. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్‌కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిసింది. ఇదే సందర్భంలో విద్యాశాఖ పరిధిలోని మన ఊరు మన బడి, సంక్షేమ శాఖలోని వివిధ పథకాల అమలు తీరును సైతం పరిశీలించనున్నట్టు సమాచారం.

మూడురోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట,యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశంఉందన్నారు. రాష్ట్రంలో సోమవారం ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ,సిద్దిపేట్,యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు.మంగళవారం ఈదురుగాలులతో కూడిసవర్షాలు కురిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నల్లగొండ, సిద్దిపేట్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణ పేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలోఉరుములతో కురిసిన వర్షాలు పడుతాయన్నారు.

రూ.20కోట్లతో విదేశాలకు పరార్

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తనంటూ, బడా కాంట్రాక్టర్ నంటూ పరిచయం చేసుకున్నాడు. తనకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో పెద్ద వర్కులు కాంట్రాక్టులు ఉన్నాయని నమ్మించాడు. తన వద్ద పెట్టుబడి పెడితే వచ్చిన లాభాల్లో 25 శాతం ఇస్తానని నమ్మించి పలువురు నుంచి సుమారు రూ.5 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఇక తన వద్ద డిపాజిట్లు చేస్తే అధిక శాతం వడ్డీలు ఇస్తానని కూడా నమ్మించి సుమారు మరో రూ.3 కోట్లు వసూలు చేశాడు.రోజులు గడుస్తున్నా అతను చెప్పినట్లు తిరిగి డబ్బులు చెల్లింపులు జరగలేదు. వడ్డీ డబ్బులు కూడా రాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు అతన్ని నిలదీశారు. దీంతో అక్కడి నుంచి అతను మకాం మార్చాడు. చేసేది ఏమిలేక బాధితులు ధర్మారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక అక్కడి నుంచి తన మకాంను దిల్‌సుఖ్‌నగర్‌కు మార్చాడు. గచ్చిబౌలిలోని ఓ కార్పోరేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇక్కడే పనిచేస్తున్న యూసుఫ్‌గూడకు చెందిన సింహాద్రి మురళీకృష్ణ (34)తో పరిచయం ఏర్పడింది. కొద్ది నెల

త్వరలో అర్హులకు కొత్త రేషన్‌కార్డులు

- రేషన్‌కార్డుదారులకు మొత్తం సన్నబియ్యం పంపిణీ
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రంలో అర్హులైన అందరికి త్వరలో కొత్త రేషన్‌కార్డులు అందించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, విద్యుత్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కొత్త రేషన్‌కార్డులను అందించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ దుకాణాల ద్వారా మొత్తం సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనికి అనుగుణంగానే ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500ల బోనస్ చెల్లించి ధాన్యం సేకరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రతి పేద కుటుంబానికి తినేందుకు సన్నబియ్యమే అందిస్తామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుల వలన ఆ స్థాయిలో ఆయకట్టు పెరగ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ వ్యయంతో తక్కువ సమయంలో అధిక ఆయకట్టుకు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లిఫ్టుల నిర్వహణ సరిగా లేనందున లిఫ్టుల ఆయకట్టు రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందన్నారు.సాగర్ ఎడమకాల్వ ఆయకట్టు కింద ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహిస్తుందని నిర్వహణకు ఉన్న రైతుల కమిటీలకు సాంకేతిక పరిజ్ఞానం లేని విషయాన్ని ప్రభుత్వం గుర్తించి లిఫ్టుల నిర్వహణకు ప్రభుత్వమే ఒక ఆపరేటర్,ఒక ఫిట్టర్, ఒక ఎలక్ట్రిషియన్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 35 లిఫ్టులు, కోదాడ నియోజకవర్గంలో 16 లిఫ్టులు మొత్తం 54 లిఫ్టులను సామర్థ్యం మేరకు ఉపయోగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిస్వార్థంగా, నిజాయితీగా సమాజ ప్రజాహితం కోసం రాజకీయాలలో తాను ఉంటున్నట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బిశాఖ ద్వారా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.171 కోట్లతో, కోదాడ నియోజకవర్గంలో రూ.156 కోట్లతో పనులు జరుగు తున్నాయన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, మున్సిపల్‌చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,సీనియర్ నాయకులు సామల శివారెడ్డి,చక్కర వీరారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, మంజూనాయక్,ఆర్‌అండ్‌బి, విద్యుత్, పంచాయతీరాజ్ అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇల్లు లేని ప్రతి ఒక్కరి ఇల్లు

రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందించేందకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ శివారులో రామస్వామిగుట్ట వద్ద రూ. 74.80 కోట్లతో పునరుద్ధరిస్తున్న 2160 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేసినప్పుడు 17లక్షల ఇండ్లను నిర్మించి పేదలకు అందచేశామన్నారు. అదే సమయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో రామస్వామి గుట్ట వద్ద హౌసిం గ్ కాలనీ నియమించేందుకు పనులు ఈ ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతతో ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయని డిశంబర్‌లోగా నిర్మాణాలు పూర్తి చేస్తామని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలపై అనేక ఫిర్యాదు వ స్తున్నాయని వాటిపై పునః సమీక్ష జరిపి అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇ చ్చారు. రాష్ట్ర హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

రామోజీరావుకు కన్నీటి వీడ్కోలు

ప్రజాపక్షం /హైదరాబాద్ : రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు, మంత్రులు, ఉభయం రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల అధినేతలు, సీని ప్రముఖులతో పాటు వేలాది మంది రామోజీ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంతిమ యాత్ర మారు మోగింది. చివరగా అశ్రు నయానలతో అక్షర యోధుడు రామోజీ రావుకు కడసారి నివాళ్లు అర్పించి తుది విడ్కోలు పలికారు. టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్మృతి వనం వద్ద రామోజీరావు పాడెనుమోశారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో రామోజీ ఫిల్మ్ సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన బతికి ఉండగానే స్వయంగా నిర్మించుకున్న స్మృతివనంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపగా, రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండి చెరుకూరి కిరణ్ నిప్పంటించారు. అంత్యక్రియల్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, బిజెపి ఎంపిలు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ పోచారం శ్రీనివాస్ రెడ్డి, టిడిపి ఎంఎల్‌ఎ నారా లోకేష్, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు.

సిఎం చెక్కును అమలు చేయని...

ఆర్‌టిసి యాజమాన్యంపై చర్యలు

బోర్డు మాజీ డైరెక్టర్ నాగేశ్వర రావు

ప్రజాపక్షం /హైదరాబాద్ : ముఖ్యమంత్రి చెక్కును అమలు చేయని ఆర్‌టిసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే చెల్లింపులకు ఆదేశాలు ఇవ్వాలని ఆర్‌టిసి బోర్డ్ మాజీ డైరెక్టర్, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎం. నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పదేళ్ల క్రితం బాండ్ రూపంలో కార్మికులు దాచుకున్న రూ. 280 కోట్లను చెల్లించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఆర్‌టిసి ఎండి సజ్జనార్‌కు చెక్కు ఇచ్చారన్నారు. ఈ చెక్కు అందజేసి నాలులు నెలలు గడిచినా గానీ చెల్లింపులు లేవన్నారు. 27 వేల మంది ఆర్‌టిసి కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది ఫైనాన్సియల్‌గా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఆర్‌టిసి యాజమాన్యం స్పందించి కార్మికులను ఆదుకోవాలని ఎం. నాగేశ్వర రావు డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ప్రజాపక్షం/ ఖమ్మం : పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు పరిధిలో వామపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి రికార్డు మెజార్టీ ఇచ్చిన ఖమ్మం ఓటర్లకు భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనపై ప్రజ లు ఇచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు. కేంద్రంలో బిజె పి విషయంలో బిఆర్‌ఎస్ ఆడిన దోబుచులాట ఈ ఘోర ఓటమికి కారణం గా సిపిఐ భావిస్తుందన్నారు. వామపక్షాలు కాంగ్రెస్ కూటమిని ప్రజలు పూ ర్తి స్థాయిలో స్వాగతించారని ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా స మస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రసాద్ తెలిపారు. కమ్యూనిస్టు పా ర్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటిలాగే ముందు వరుసలో నిలుస్తుందని, సహకరించిన ప్రతి ఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ప్రభుత్వ ధనం

దుర్వినియోగంపై ఫేక్ నోట్..

బిఆర్‌ఎస్ సోషల్ మీడియాపై కేసు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్: టిఎస్ నుంచి టిజిగా పేర్ల మార్పునకు రూ.2767 కోట్లు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేస్తున్నట్లు ఫేక్ నోట్ సృష్టించిన వారిపై హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు.టిఎస్ నుంచి టిజిగా మార్చేందుకు ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ఫేక్ నోట్ సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించిన ఉదంతం ఇటీవలే వెలుగు చూసింది.బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా నాయకులే ఈ ఫేక్ లెటర్ సృష్టించినట్లు సిసిఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు అంటున్నారు. ఇటీవలే ఉస్మానియా యూనివర్సిటీ పేరిట ఫేక్ నోట్స్ సృష్టించిన కొందరు కేటుగాళ్లు. అసత్యాలను ప్రచారం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

జస్టీస్ రాజశేఖర్ రెడ్డి

రెరా ఛైర్ పర్సన్‌గా బాధ్యత స్వీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్(రెరా) ఛైర్ పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి(రిటైర్డ్), సభ్యులు(అడ్వకేట్, జ్యూడిషియల్)గా ప్రదీప్ కుమార్ రెడ్డి పల్లె, చిత్రా రామచంద్రన్(టెక్నికల్, అడ్మిని స్ట్రేటివ్ మెంబర్)గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెంబర్ 67 ద్వారా జస్టీస్ ఎ.రాజశేఖర్ రెడ్డిని రెరా ఛైర్ పర్సన్‌గా, జి.ఓ నెంబర్ 67 దావ్రా సభ్యులుగా అడ్వకేట్, జ్యూడిషియల్ సభ్యులుగా ప్రదీప్ కుమార్ రెడ్డి పల్లె, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిత్రా రామచంద్రన్‌లను నియమిస్తూ ఈనెల 7వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెరా అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాస్ రావు, జె.లక్ష్మి నారాయణ, అప్పిలెట్ ట్రిబ్యునల్ ఛైర్ పర్సన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందచేసి, అభినందనలు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సర్కార్ అడుగులు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే చారిత్రత్మక నిర్ణయాలు తీసుకున్నామని పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ ఉండడంతో సంక్షేమం, అభివృద్ధి పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడిందని ఇక నుంచి పాలన పరుగులు తీయనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈనెల తొమ్మిది నుంచి పాలనలో మరింత వేగం పెంచాలని సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా ముందుకు సాగాలని సర్కార్ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మధిరలో పర్యటించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించడంతో పాటు వివిధ శాఖలకు సంబంధించి సమీక్షలు నిర్వహించారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖాధికారులతో సమీక్షించిన భట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్లు, నియమాకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాకు అన్యాయం చేశారని రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆ ప్రాజెక్టుల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈనెల 12న సీతారామ ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్ కు సా గర్ కాలువ అనుసంధానం జోన్ 3 ద్వారా సత్తుపల్లి, మధిర నియోజక వర్గాలకు సాగునీటి సరఫరా అంశాలను సంబంధిత మంత్రులతో కలిసి సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ ఎడమ కా లువ ద్వారా వైరా రిజర్వాయర్‌కు సాగు నీటిని మళ్లించేందు కు ఎన్నికల కోడ్‌కు ముందే ప్రభుత్వం రూ. 75 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆ పనులపై సమీక్షించనున్నామన్నారు. ఈ నెల 13న సాగునీటి ప్రాజెక్టు పనులు, ప్రగతి పై సహచర మంత్రులు తు మ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటన చేయనున్నట్లు సమాచారం. మంత్రులు దుమ్ముగూడెం, జూలూరుపా డు, ఏన్కూరు తదితర ప్రాంతాలలో పర్యటించే అవకాశం ఉందని తెలుస్తుం ది. మధిరలో జరిగిన సమీక్షా సమావేశంలో అధికారుల పనితీరును వ్యక్తిగతంగా సమీక్షించారు.

చరిత్రలో నిలిచేలా అభివృద్ధి :చరిత్రలో నిలిచేలా మధిర ని యోజక వర్గ అభివృద్ధి జరగనుందని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో అండర్ డ్రైనేజీ పనులకు రూ. 128 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మధిర నియోజక వర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం రూ. 430 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. దశల వారీగా చేపట్టనున్న అభివృద్ధితో చరిత్రలో నిలిచిపోవాలన్నారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అందుకు సమిష్టి కృషి జరగాలని ఆయన తెలిపారు. డ్రైనేజీలు, ఇతర పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గ పరిధిలో తాగు, సా గు నీటి సమస్యలతో పాటు విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు పని చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమీక్షలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లత తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యా సంస్థకు ఐదులోపు ర్యాంకులు

భవిష్యత్‌లో విద్యాసంస్థను మరింత విస్తరిస్తాం

ప్రజాపక్షం/హైదరాబాద్: ఐఐటిజి అడ్వాన్స్‌డ్2024 ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో టాప్ 10 ర్యాంకులలో శ్రీచైతన్య ఐదు ర్యాంకులను సాధించింది. టాప్ 1, 4,5,6,9,10 ర్యాంకులను సాధించి, తెలుగు రాష్ట్రాల కీర్తిని దశదిశలా వ్యా పింపచేసిందని శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. మొదటి వంద ర్యాంకులలో 27 మంది, వెయ్యి ర్యాంకులలో అత్యధిక ఆలిండియా ర్యాంకులను సాధించినట్టు వివరించారు. రాబోయే రెండేళ్లలో ప్రతి రా ష్ట్రానికి తమ విద్యాసంస్థను విస్తరిస్తామని వెల్లడించారు. ఆలిండియా 1వ ర్యాంక్ రాఘవశర్మ,4వ ర్యాంక్ రిథమ్ కేడియా, 5వ ర్యాంక్ పుట్టి కుశాల్, 6వ ర్యాంక్ రాజదీప్ మిశ్రా, ధృవిన్ హేమంత్ దోషి, 10వ ర్యాంక్ అల్లడబోయిన ఎస్ఎస్‌డిబి సిద్విక్ ర్యాంకులను సాధించారు. ఐఐటిజి అడ్వాన్స్‌డ్2024 ఫలితాల్లో టాప్ ర్యాంకులను సాధించిన విద్యార్థులను హైదరాబాద్‌లో సుష్మ ఆదివారం పథకాన్ని బహుకరించి,సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 4, 5, 6 9, 10, 12, 14 ర్యాంకులతో శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించిందని, టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని ఆగస్థానంతో దూసుకెళ్ళిందని వివరించారు. ఈసార్ ఐఐటీల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారని తెలిపారు. దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమై శిక్షణను అందిస్తున్నామని సుశ్మ తెలిపారు. అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్‌నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్ లాంటి వల్లనే అద్భుతమైన ఫలితాల సాధ్యమయ్యాయని తెలిపారు. అందుకే ఐఐటి ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారన్నారు. ఇంత ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. 1986లో ప్రారంభమైన శ్రీచైతన్య గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక , ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, గుజరాత్, చత్తీస్గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, అస్సాం అంతటా విస్తరిస్తామని, తద్వారా 900 శాఖలతో ఉన్న శ్రీచైతన్య సంస్థ 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తోందని తెలిపారు. 39 సంవత్సరాల వ్యవధిలో, శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థగా అవతరించిందని, విద్యార్థులు కొన్ని ప్రముఖ ఇంజనీరిం, మెడికల్ కాలేజీలలో అడ్మిషన్ పొందేందుకు సహాయపడే వినూత్న విద్యా కార్యక్రమాలను పరిచయం చేయడంలో ప్రసిద్ధి చెందింది.

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

నండూరి కరుణ కుమారి, ప్రేమ్‌పావని, జంపాల రవీందర్ రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు రూ.10 వేతనం చెల్లించాలని ఎఐటియుసి సీనియర్ నేత పి.ప్రేమ్‌పావని డిమాండ్ చేశారు. హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్‌లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం ప్రేమ్ పావని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ నివేదిక ప్రవేశ పెట్టారు. ఎఐటియుసి అదనపు కార్యదర్శి నండూరి కరుణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నండూరి కరుణ కుమారి, ప్రేమ్ పావని, జంపాల రవీందర్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులుగా కేవలం రూ. 3000 వేతనంతో పనిచేస్తున్నారని తెలిపారు. స్వంత డబ్బులు పెట్టి వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. ఆ తర్వాత బిల్లులు రాక అనేక అవస్తలు పడుతున్న వంట కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రూ. 10 వేల వేతనాలు కూడా వెంటనే చెల్లించాలన్నారు. అందుకు జి.ఓ విడుదల చేయాలని కోరారు. వంటలకు సంబంధించిన అన్ని వస్తువులు, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు అన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఇతరత్రా కారణాలతో కార్మికులను తొలగించకుండా జి.ఓ విడుదల చేయాలన్నారు. వంటలు చేస్తున్న సమయంలో జరిగే ప్రమాదాలలో జరిగే ఆరోగ్య పరిస్తితులకు నష్ట పరిహారం అందించాలన్నారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. బిల్లులు, వేతనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని ప్రేమ్‌పావని, రవీందర్ డిమాండ్ చేశారు. ఇవన్ని సాధించుకోవడానికి క్షేత్ర స్థాయిలో కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అడుగనిదే అమ్మ కూడా అన్నం పెట్టదని, పోరాడనిదే సమస్యలు పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు డి. కామారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయ లక్ష్మి , ఉపాధ్యక్షులు కొరిమి సుగుణ, టి. చక్రపాణి, సహాయ కార్యదర్శులు ధరుముల రామ్మూర్తి, మీస లక్ష్మణ్, కోశాధికారి రంగారెడ్డి, సాయిలు, భోయిని ప్రసాద్, రామకృష్ణ, ముంతాజ్, పోలప్పోలు వెంకటేశ్, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై వేటు తప్పదు

అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్లు

పాలేరు పర్యటనలో మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/ ఖమ్మం : అక్రమంగా గత ప్రభుత్వంలో లబ్ది పొందిన వారిపై వేటు తప్పదని భూములు, స్థలాలు, పింఛన్లు ఇతరత్రా అక్రమ మార్గంలో ఏవిధంగా లబ్దిపొందిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అక్రమ పద్ధతులను సహించబోదని ఆయన తెలిపారు. ఆదివారం పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో శ్రీనివాసరెడ్డి పర్యటించారు. రమణతండా, విసరాజు పల్లి, ఎదుళ్లచెరువు, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం సహా దాదాపు 20 గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రతి గ్రామంలోను స్వ యంగా ప్రజలను కలిసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టం ఫలితంగానే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుందన్నారు. ముఖ్యంగా ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు వీలైనంత త్వరలో పరిష్కారం చూపుతామని పొంగులేటి స్పష్టం చేశారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో కొంత మంది అనర్హులు పైరవీలతో పింఛన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటిని ఆపేస్తామని ఆయన తెలిపారు. అర్హులైన పేదలకు పింఛన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొందరు స్థానిక సమస్యలను ప్రస్తావించగా అప్పటికప్పుడే ఆ శాఖాధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. పాలేరు నియోజక వర్గంలో మూడేళ్లుగా పూర్తి స్థాయిలో అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. కాలువ చివరి భూములకు సాగునీరు అందేవిధంగా సీజన్‌కు ముందే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కూసుమంచి మండలం పోచారంలో రామసహాయం, పద్మమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు జెడ్పిటిసి బెల్లం శ్రీను, రామసహాయం నరేష్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

డెస్టినేషన్ వెడ్డింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రకృతి రమ

సాహితీ విహారి

నిత్యయవ్వనుడు షెర్లాక్ హోమ్స్

'షెర్లాక్ హోమ్స్'.. 'ఆలివర్ ట్విస్ట్'... 'జేమ్స్ బాండ్'... 'ఇండియానా జోన్స్'... 'రోమియో'... 'జూలియట్'... 'హకిల్‌బెరీ ఫిన్'..'డాన్ క్విక్సోట్'.. 'హ్యారీ పోర్టర్'... ఇలాంటి ఎన్నో పేర్లు. నిజంగా ఈ పేర్లతో మనుషులు జీవించి ఉండేవారని లేదా ఇప్పటికీ జీవించి ఉన్నారని బలంగా నమ్మేవారు చాలా మందే ఉంటారు. కానీ, ఇవన్నీ ప్రఖ్యాత రచయితల, ప్రసిద్ధి చెందిన పుస్తకాల్లోని పాత్రల పేర్లు. సాహసకృత్యాలకు మారుపేరుగా 'జేమ్స్ బాండ్' పేరు వాడతారు. ఆంగ్ల సాహిత్యంలో లక్షలాది పుస్తకాలు... కోట్లాది పాత్రలు.. కానీ, కొన్ని పాత్రలను మాత్రం జీవం పోసుకొని మన కళ్ల ముందు కదలాడతాయి. అలాంటి పాత్రల్లో ఎవర్‌గ్రీన్‌గా షెర్లాక్ హోమ్స్‌ను పేర్కోవాలి. సర్ ఆర్థర్ కానన్ డోయల్ సృష్టించిన ఈ పాత్ర అపరాధ పరిశోధనకు మారుపేరుగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా 'షెర్లాక్ హోమ్స్ డే'ను జరుపుకోవడం ఈ పాత్రకు ఉన్న ప్రాచుర్యానికి, ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనం. షెర్లాక్ హోమ్స్ అనే వ్యక్తి కోసం ఇప్పటికీ వెతికేవారు కోకొల్లలు. 'బాండ్... మై నేమ్ ఈజ్ జేమ్స్ బాండ్' మాదిరిగానే 'నా పేరు షెర్లాక్ హోమ్స్. ఇతరులకు తెలియని విషయాలు తెలుసుకోవడమే నా పని' అనే డైలాగ్ కూడా విస్తృతంగా ప్రచారమైంది. షెర్లాక్ హోమ్స్ పాత్ర ద్వారా ఆర్థర్ కానన్ డోయల్ ఆంగ్ల సాహితీ ప్రపంచానికి మొట్టమొదటి కన్సల్టింగ్ డిటెక్టివ్‌ను అందించాడు. డిటెక్టివ్ ఫిక్షన్ పాపులర్ కల్చర్, ఫోరెన్సిక్ సైన్స్‌ను ఒక చోట చేరిస్తే షెర్లాక్ హోమ్స్ సిరీస్ అవుతుంది. సాధారణ ప్రజల దృష్టికిరాని ఎన్నో అంశాలు షెర్లాక్ హోమ్స్‌కు మాత్రమే కనిపిస్తాయి. వాటిని అతను అద్భుతంగా విశ్లేషిస్తాడు. మేకవన్నె పులల బండారం బయటపెడతాడు. దోషి ఎవరో తేలుస్తాడు. ఎడ్గార్ అలన్ పో సృష్టించిన సి. అగస్టే డుపిన్ పాత్ర స్ఫూర్తితో షెర్లాక్ హోమ్స్‌ను ఆర్థర్ కానన్ డోయల్ తీర్చిదిద్దాడని అంటారు. సత్యం ఎప్పుడూ సాదాసీదాగా, ఎవరి కళ్లకూ కనిపించని రీతిలో దాగి ఉంటుందనేది షెర్లాక్ హోమ్స్ సిద్ధాంతం. ఒక అంశాన్ని ఎంత లోతుగా, ఎంతటి సునిశితమైన దృష్టితో పరిశీలించాలో చూపిస్తాడు. ఎలాంటి ప్రాధాన్యత లేదని అనుకునే చిన్నచిన్న విషయాలు కూడా సత్యాన్వేషణకు ఎలా సహకరిస్తాయో వివరిస్తాడు. నేర పరిశోధనలోనేకాదు... నిజ జీవితంలోనూ అలాంటి పరిశీలన అవసరం మనకు అవగతమవుతుంది. డిటెక్టివ్ ఫిక్షన్ స్వర్ణయుగానికి షెర్లాక్ హోమ్స్ సిరీస్‌తోనే దారులు పడ్డాయి. పరిశోధనకు సైన్స్ ఫిక్షన్‌ను కూడా కలిపి, కొత్తకొత్త కోణాల్లో ప్రపంచాన్ని చూడడం షెర్లాక్ హోమ్స్ ప్రత్యేకత. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పంటికే అత్యుత్తమ డిటెక్టివ్ ఎవరంటే, షెర్లాక్ హోమ్స్ పేరే చెప్తారు. ఆ పాత్రను మన కళ్ల ముందు ఆవిష్కరించడంలో ఆర్థర్ కానన్ డోయల్ సఫలీకృతుడయ్యాడు. షెర్లాక్స్ హోమ్స్ అనగానే ఎవరికైనా పొడవాటి టోపీ పెట్టుకొని, పొడవైన కోటు ధరించి, పైపు కాల్చే ఆకారం మన మనస్సుల్లో మెదలుతుంది. కేసు వివరాలను తన సహచరుడు, స్నేహితుడు, సన్నిహితుడు జాన్ వాట్సన్‌తో పంచుకోవడం గుర్తుకొస్తుంది. ఆ పాత్ర ప్రజల్లో విపరీతమైన క్రేజ్‌ని సంపాదించింది. అందుకే, అత్యధిక సంఖ్యలో సినిమాలు, టెలివిజన్ సిరీయల్స్ వచ్చిన డిటెక్టివ్‌గా షెర్లాక్ హోమ్స్ పేరు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. ఆర్థర్ కానన్ డోయల్ రచనల ఆధారంగా వచ్చిన నాటకాలు, ధారావాహికులు, చలనచిత్రాలకు లెక్కే లేదు. ఇతరులకు అసంబద్ధంగానూ, అసందర్భంగానూ అనిపించే అంశాలను పసిగట్టి, పరిశోధించి, నిజానాలను నిగ్గుతేల్చే శక్తి షెర్లాక్ హోమ్స్‌కు ఉంది. అందుకే మిగతా డిటెక్టివ్స్ కంటే ఎక్కువ ఆదరణ పొందాడు. తన సునిశిత పరిశీలనా శక్తితో అలరిస్తున్నాడు.

షెల్లీ ది గ్రేట్..

ఆంగ్ల సాహిత్యంలో మహరాజులుగా వెలిగే కొద్ది మంది రచయితల జాబితాలో పెర్సీ బైషే షెల్లీ ముందు వరుసలో ఉంటాడు. 1792, ఆగస్టు 4న ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన షెల్లీ జీవించింది కేవలం 30 సంవత్సరాలు మాత్రమే. కానీ, ఆయన సృష్టించిన సాహిత్యం అజరామరం. చిన్నతనం నుంచే షెల్లీ అపారమైన తెలివితేటలు ప్రదర్శించేవాడు. అందుకే, తోటి విద్యార్థులకేకాదు.. ఉపాధ్యాయులకు కూడా అతని ఆలోచనా సరళి అంతుబట్టేది కాదు. తోటివారు అతనిని 'పిచ్చి షెల్లీ' అని పిలిచేవారు. బాలుడిగా ఉన్నప్పుడే అలవడిన ప్రశ్నించే తత్వం, క్రమంగా పెరిగిందే తప్ప తగ్గలేదు. సాధారణమైన అంశాలు అతనికి తీవ్రమైన విసుగు తెప్పించేవి. చర్చి తత్వాలు, బోధనలను పట్టించుకునేవాడు కాదు. అందుకే, ఈటన్ కాలేజీలో చదువుతున్నప్పుడు, నాస్తికుడిగా ముద్రపడ్డాడు.

అయితే ఈ ప్రశ్నించే స్వభావమే అతనిని కవిగా మార్చింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో చేరిన తర్వాత, 1810లో 'ది నెసెసిటీ ఆఫ్ ఎథీయిజం' అనే పెద్ద కరపత్రాన్ని ప్రచురిచాడు. తన జీవితకాల మిత్రుడు థామస్ జెఫర్సన్ హంగ్ ఈ కరపత్రానికి సహరచయిత. ఈ కరపత్రం కారణంగా వర్శిటీలో అతనిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. దేవుడులేడని వాదించడం, కరపత్రంలో తాను పేర్కొన్నవి తప్పని చెప్పడానికి నిరాకరించడం అధికారులకు నచ్చలేదు. అందుకే, అతనిని బహిష్కరించారు. ఈ పరిణామంతో షెల్లీ తీరుపట్ల ఆగ్రహించిన తండ్రి అతనిని ఇంటి నుంచి బయటకు పంపాడు. కేవలం 18 ఏళ్ల వయసులో, ఇంటి నుంచి బహిష్కరణకు గరైన షెల్లీ లండన్ వెళ్లాడు. అక్కడ ఒక సత్రం యజమాని కుమార్తె హ్యారియెట్ వెస్ట్‌బ్రూక్‌ను కలిశాడు. ఇద్దరూ ప్రేమించుకొని, ఎడిన్‌బర్గ్‌కు పారిపోయారు. అనంతరం హ్యారియెట్ సోదరి ఎలిజా కూడా వీరితో కలిసింది. ముగ్గురూ బ్రిటిష్ దీవుల్లో సుమారు రెండు సంవత్సరాలు సంచార జీవితాన్ని గడిపారు. ఆ సమయంలోనే ఇయాంతే అనే కుమార్తెకు హ్యారియెట్ జన్మనించింది. రెండో బిడ్డ గర్భంలో ఉండగా, ఈ జంట తిరిగి లండన్ చేరుకుంది. అక్కడ ఇంగ్లీష్ రాడికల్ తత్వవేత్త విలియం గాడ్విన్ వద్ద షెల్లీ శిష్యరికం చేశాడు. దీనితో షెల్లీ, హ్యారియెట్ మధ్య విభేదాలు మొదలయ్యాయి. అదే సమయంలో గాడ్విన్ కుమార్తె, స్త్రీవాద కార్యకర్త మేరీ ఒల్స్టోన్‌క్రాఫ్ట్‌తో షెల్లీ ప్రేమలో పడ్డాడు. ఈ విషయం తెలిసిన హ్యారియెట్ అతని నుంచి విడిపోయింది. మొత్తం మీద అతని వ్యక్తిగత జీవితం తీవ్ర విమర్శలకు గురైంది. అనైతికత, నాస్తికత్వం వంటి లక్షణాలకు అతనిని మారుపేరుగా వ్యవహరించేవారు. షెల్లీ అనుసరించిన 'ఫెడోఫిలిక్' జీవన శైలి కూడా సమాజం నుంచి అతనిని దూరం చేసింది. హ్యారియెట్ రెండో బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత, వారి సంరక్షకుడిగా ఉంటానన్న షెల్లీ విజ్ఞప్తిని బ్రిటిష్ కోర్టులు తిరస్కరించాయి. ఈ పరిణామాలు షెల్లీలోని కవిని దెబ్బతీశాయి. షెల్లీ, మేరీ దంపతులకు క్లారా, విలియం అనే పిల్లలు జన్మించినా, ఇద్దరూ మరణించారు. దీనితో మేరీ పూర్తి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. కుమారుడు ఫ్లోరెన్స్ జన్మించిన తర్వాత మేరీ కొంత కోలుకున్నప్పటికీ, షెల్లీతో బంధం బలహీనపడింది. మరోవైపు షెల్లీ తన సమకాలీనుడైన లార్డ్ బైరన్‌తో ఎక్కువ సమయం గడుపుతూ, సాహిత్య చర్చల్లో మునిగితేలుతుండేవాడు. కొద్దికాలం బైరన్, మేరీతో కలిసి యూరోప్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించాడు. ఆ సమయంలోనే షెల్లీ, బైరన్ అత్యుత్తమ సాహిత్యాన్ని ప్రపంచానికి అందించగలిగారు. 1820 నాటికి, షెల్లీ, మేరీ ఇటలీలోని పిసాలో స్థిరపడ్డారు, అక్కడ షెల్లీ తన సాహిత్యాన్ని విస్తరించాడు. బైరన్, లీ హంట్, ఎడ్వర్డ్ ట్రెలానీ, ఎడ్వర్డ్ విలియమ్స్, థామస్ జెఫర్సన్ హాగ్, యువకవి జాన్ కీట్స్ తదితరులను తరచు కలుస్తుండేవాడు. 1822, జూలై 8న, పెర్సీ షెల్లీ, ఎడ్వర్డ్ విలియమ్స్ లెఘోర్న్ నుండి లెరిసికి మార్గంలో బోటు ప్రయాణం మొదలు పెట్టారు. ఒక భారీ ఉప్పెన వారి నౌకను బోల్తా కొట్టి, ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. మూడు పదుల వయసులోనే షెల్లీ కన్నుమూశాడు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ఎడ్వర్డ్ ఆన్సో ఫోర్డ్ చెక్కిన షెల్లీ స్మారక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఏ యూనివర్శిటీ నుంచి బహిష్కృతుడయ్యాడో, అదే యూనివర్శిటీలో అతని విగ్రహం నెలకొనడం ఒక అద్భుతం. షెల్లీ లాంటి అరుదైన వ్యక్తులకే అలాంటి గౌరవం లభిస్తుంది.

ఆ రచనలు ఎవరివి?

'జూలియట్ సీజన్' లేదా 'ఒథెల్లో'... 'మర్చెంట్ ఆఫ్ వేనిస్ లేదా 'రోమియో జూలియట్'.. ఇలా ఎన్నో అద్భుత రచనలు చేసింది ఎవరంటే, వెంటనే షేక్స్‌పియర్ అని సమాధానం వస్తుంది. కానీ, నిజానికి షేక్స్‌పియర్ ఈ రచనలు చేయలేదా? ఎవరో రాసిన నాటకాలను తన పేరిట మార్చుకున్నాడా? లేక ఆ పేరుతో కొంత మంది రచయితలు రచనలు చేశారా? ఒకే వ్యక్తి నుంచి అజరామరమైన అన్ని ప్రసిద్ధ నాటకాలు సాధ్యమా? వంటి ప్రశ్నలకు జెమ్స్ విల్మోట్ కారణమవుతున్నాడు. 1781లో అతను షేక్స్‌పియర్ నాటకాలపై విస్తృతంగా పరిశోధనలు చేశాడు. స్ట్రాట్‌ఫోర్డ్‌కు చెందిన ఒక సాధారణ నటుడు అంత గొప్ప నాటకాలు ఎలా రాయగలిగాడన్న కోణంలో విస్తృతంగా అధ్యయనం చేశాడు. స్ట్రాట్‌ఫోర్డ్‌కు వెళ్లి, అక్కడ నమోదైన షేక్స్‌పియర్ వివరాలు తీసుకున్నాడు. అతనికి లభించిన సమాచారం మేరకు, షేక్స్‌పియర్ ఉన్నత చదువులు చదువుకోలేదు. కిష్టమైన కథాంశాలను ఎంచుకోవడం, మరపురాని పాత్రలతో గొప్పగొప్ప నాటకాలు రాయడం అనేవి ఒక చదువుకోని వ్యక్తికి సాధ్యం కాదనే అనుమానం విల్మోట్‌కు కలిగింది. మరింత లోతుగా అతను పరిశీలించాడు. చరిత్ర, సాహిత్యం, తత్వశాస్త్రం, చట్టం, న్యాయశాస్త్రం వంటి వివిధ రంగాల్లో అపూర్వమైన పరిజ్ఞానం ఒకే వ్యక్తికి ఉండవన్న నిరాధరణకు వచ్చాడు. షేక్స్‌పియర్ నాటకాలో మానవ భావోద్వేగాల పరిధిని, లోతులను మృధువుగా స్పర్శిస్తాయని, ప్రత్యేకించి కులీనులు ఎలా ప్రవర్తిస్తారో వివరిస్తాయని అందరికీ తెలిసిందే. ఈ అంశాలన్నీ మారుమూల గ్రామంలో పుట్టి, బతుకు తెరువు కోసం నాటక కంపెనీలో పని చేస్తూ, ఊహించని విధంగా వచ్చిన చిన్న పాత్రతో నటుడిగా మారిన వ్యక్తికి ఇంతటి పరిజ్ఞానం సాధ్యం కాదనేది విల్మోట్ వాదన. అంతేగాక, లాయర్లు ఎలా మాట్లాడతారు? ఎలా ఆలోచిస్తారు? అనేది షేక్స్‌పియర్ పాత్రలతో తెలుస్తుంది. రాజులు, రాచరికపు పోకడలు, రాణులు, వారి జీవన విధానాలు.. ఇలా, ప్రపంచానికి తెలియని ఎన్నో రహస్యాలు షేక్స్‌పియర్ ఎలా పసిగట్టాడని కూడా విల్మోట్ ప్రశ్నించాడు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది రాసిన నాటకాలను షేక్స్‌పియర్ అనే పేరుతో ప్రపంచానికి తెలిశాయని అనుమానించాడు. అయితే, తన పరిశోధనా వివరాలను ప్రచురించడానికి విల్మోట్ ఇష్టపడలేదు. తన అనుమానాలను మిత్రులతో పంచుకునేవాడు. తదనంతర కాలంలో, తాను రాసుకున్న పరిశోధనా పత్రాలను కాల్చేశాడు. అయితే, విల్మోట్ తనతో పంచుకున్న అభిప్రాయాలను అతని స్నేహితుడు ఒకరు రికార్డు చేశాడు. అతను రాసుకున్న వివరాలను 1932 వరకూ వెలుగు చూడలేదు. ఇలావుంటే, అంతకు ముందే, అంటే 1856లోనే విలియమ్ హెన్రీ స్మిత్ అనే రచయిత, షేక్స్‌పియర్ నాటకాలను సర్ ఫ్రాన్సిస్ బేకన్ రాసినట్టు అనుమానం వ్యక్తం చేశాడు. బేకర్ ఒక తత్వవేత్త, వ్యాసకర్త. రాజనీతిజ్ఞుడు. ఎలిజబెత్ రాణి వారసుడు జేమ్స్ I వద్ద ఉన్నత పదవిని నిర్వహించాడు. అందుకే, అంత లోతుగా రాజకుటుంబాల గురించి, న్యాయస్థానాల్లో వాదోపవాదాల గురించి బేకన్ రాయగలిగాడని స్మిత్ వాదించాడు. అయితే, అతని వాదనను షేక్స్‌పియర్ అభిమానులు తోసిపుచ్చారు. కాగా, 1955లో కాల్విన్ హాఫ్మన్ అనే అమెరికన్ పండితుడు కూడా షేక్‌పియర్స్ రచనలపై అనుమానం వ్యక్తం చేశాడు. అంతేగాక, ఎలిజబెత్ నాటక రచయిత క్రిస్టోపర్ మార్లో ఆ రచనలు చేశాడంటూ కొత్త వాదన తెరపైకి తెచ్చాడు. ఆరోజుల్లోని మత విశ్వాసాలకు వ్యతిరేకంగా నడచుకున్నందుకు మార్లో 1593లో జైలు శిక్షను ఎదుర్కొన్నాడు. జైల్లోనే అతను మరణించి ఉంటాడని చరిత్రకారుల అనుమానం. నిజానిజాలు ఎవరికీ తెలియవుగానీ, విల్మోట్ లేవనెత్తిన అనుమానం ఇప్పటికీ సాహిత్యాభిమానులను వెంటాడుతునే ఉంది. షేక్స్‌పియర్ ఒకరా? ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్నారా? పలువురు రచయితల నాటకాలు షేక్స్‌పియర్ పేరుతో ప్రచారమయ్యాయా? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేదు.

కణకణమండే ఉద్యమాల నెగడు కనకమ్మ

భారత జాతీయోద్యమంలో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఎంతో మంది తెరపరుగునే ఉండిపోయారు. తగినంత గుర్తింపు లేక చరిత్ర పుటల్లో ఏదో ఓ మూలకు చేరిపోయారు. కానీ, తమ పోరాటాలతో వారు ఆయా సందర్భాల్లో జాతిని ఉత్తేజపరచిన తీరు అద్భుతం. అలాంటి గొప్ప నాయకురాళ్లలో పొణక కనకమ్మ పేరును మొదటగా ప్రస్తావించుకోవాలి. 1892, జూన్ 10న ఆంధ్రప్రదేశ్‌లోని మీనగల్లులో జన్మించిన కనకమ్మ కణకణ మండే ఓ ఉద్యమాల నెగడు. తన పోరాటాలతో, రచనలతో వేలాది మందికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత. కనకమ్మ తండ్రి మరువూరు కొండారెడ్డి ఓ రైతు. తొమ్మిది సంవత్సరాల వయసులోనే మేనమామ పొణకా సుబ్బరామి రెడ్డితో వివాహం జరగడంతో, కనకమ్మ చదువుకోలేకపోయింది. ఉధృతంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో తాను స్వయంగా పాల్గొంది. కుటుంబ సభ్యులనూ తన దారిలో నడిపింది. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నందుకు, 1930లో జైలుకు కూడా వెళ్లింది. ఖద్దరు వాడకాన్ని ప్రచారం చేసింది.

రాజకీయ రంగంలో ద్రోణం రాజు లక్ష్మీ బాయమ్మ సహకారంతో ముందంజ వేసింది. తనకు బాల్యంలో చదువుకునే అవకాశం లేకపోవడంతో, వివిధ భాషలపై పట్టు సంపాదించడానికి విశేషంగా కృషి చేసింది. స్వయంకృషితో తెలుగు, సంస్కృతం, హిందీ భాషలు నేర్చుకుంది. ప్రావీణ్యం సంపాదించింది. క్రమంగా సాహిత్య రంగంలో విశేషంగా రాణించింది. 1907లో కనకమ్మను టైఫాయిడ్ సోకడంతో, చికిత్స నిమిత్తం నెల్లూరు చేరుకుంది. ఆ సమయంలోనే ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, 'లాల్ బాల్ పాల్' త్రయంలో ఒకరైన బిపిన్ చంద్రపాల్ నెల్లూరు వచ్చినప్పుడు, ఆయనకు కనకమ్మ ఆతిథ్యం ఇచ్చింది. ఆమె మరిది పట్టాభిరామారెడ్డి విద్యావంతుడు. గ్రంథాలయోద్యమంలో, ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నాడు. మరిదితో కలిసి కనకమ్మ 19013, మార్చి 18న పోట్లపూడిలో 'సుజన రంజని సమాజం' పేరుతో ఒక సాంస్కృతిక సంస్థను, వివేకానంద గ్రంథాలయాన్ని నెలకొల్పింది. సుజనరంజని తరపున పోట్లపూడిలో పాఠశాల నెలకొల్పింది. నాటక ప్రదర్శనలు నిర్వహించింది. కవులను, పండితులను పిలిపించి సాహితీ చర్చాగోష్ఠులు జరిపించింది. ప్రముఖ కథారచయిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి పోట్లపూడిలో దాదాపు ఏడాది ఉన్నప్పుడు, ఆయన సహకారంతో సాహితీ సేవ చేసింది. జాతీయోద్యమ స్ఫూర్తితో, నెల్లూరు రామానాయుడు సహకారంతో పోట్లపూడిలో చేనేత మగ్గాలు పెట్టి, చేనేతను ప్రోత్సహించింది. ఆమె కారణంగాలో అప్పట్లో ఇంటింటా మగ్గాలు వచ్చాయి. ఖద్దరుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పడమేకాదు.. తాను స్వయంగా ఆచరించి చూపింది. జీవితాంతం ఖద్దరు చీరలే కట్టుకుంది. పొట్లపూడి చుట్టుపక్కల ప్రాంతాల్లో కలరా, ఇతర వ్యాధులు వ్యాప్తిచెందినప్పుడు, కనకమ్మ బాధితులకు సేవలు అందించింది. ముఖ్యంగా దళిత వాడలకు వెళ్లి, రోగులకు ఉచితంగా మందులు, ఆహారం ఇచ్చి ఆదుకుంది. బాలగంగాధర్ తిలక్ ఉపన్యాసాలు, ఆయన భావజాలం పట్ల ఆసక్తిని పెంచుకున్న కనకమ్మ 1915–16 సంవత్సరాల్లో విప్లవ పంథా పట్ల ఆకర్షితురాలైంది. వెన్నెలకంటి రాఘవయ్యను తిలక్‌ను కలిసి మాట్లాడాల్సిందిగా పుణే పంపింది.

అనంతరం కనకమ్మ తన సొంత ధనంతో కొన్ని రివాల్వర్లు పాండిచ్చేరి నుంచి రహస్యంగా తెప్పించుకుంది. వాటిని దాచడంతోపాటు, ఉపయోగించడాన్ని రహస్యంగా నేర్చుకోవడానికి పల్లిపాడులో 13 ఎకరాల తోటను కొనుగోలు చేసింది. అయితే, అపారమైన ఆయుధ సంపత్తి ఉన్న బ్రిటిష్ సైన్యా న్ని పరిమితమైన ఆయుధాలతో ఎదుర్కోవడం అసాధ్యమని గ్రహించింది. ఆ సమయంలోనే అనీ బిసెంట్‌ను అనుసరించడం మొదలుపెట్టింది. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడం, ఉద్యమాల కోసం భారీగా ఖర్చు చేయడం, అడిగిన వారికి లేదనకుండా ఇవ్వడం వంటి కారణాలతో కనకమ్మ కుటుంబం ఆర్థికంగా దెబ్బతిన్నది. చివరరికి ఆమె భర్త సుబ్బరామి రెడ్డి వేంకటగిరి జమిందారు వద్ద సిరూరు గ్రామంలో భూములుకొని వ్యవసాయం చేశాడు. ఒప్పందం ప్రకారం జమీందారు ఆ పొలాలకు నీటి వసతి కల్పించాలి.కానీ, అందుకు జమీందారు నిరాకరించడంతో వ్యవసాయం దెబ్బతిన్నది. నమ్మిన వారు కూడా నిలువునా ముంచేశారు. పొలాలు పరాధీనమయ్యాయి. పుట్టింటి నుంచి వచ్చిన ఆస్తుల తోపాటు, అత్తింటి ఆస్తిని కూడా కనకమ్మ స్వాతంత్ర్య ఉద్యమం కోసమే ఖర్చుచేసింది. చివరికి చేతిలో చిల్లిగవ్వ లేకుండా మిగిలిపోయింది. ఒకప్పుడు ఆమె విప్లవమ కార్యకలాపాల కోసం పల్లిపాడులో కొన్న 13 ఎకరాల స్థలంలో 'పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం' నెలకొల్పింది. ఆతర్వాత ఆమె నెల్లూరులో స్థిరపడింది. 1923 అక్టోబరు 18, విజయదశమి రోజు కస్తూరిదేవి విద్యాలయాన్ని అద్దె ఇంటిలో నెలకొల్పింది. 1934 వరకు ఈ బాలికా విద్యాలయం పనిచేసింది. ఆమె జైలుకు వెళ్లిన తర్వాత స్కూల్ నిర్వహిచడం కష్టమై 1934 చివరలో మూతపడింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యురాలిగా సేవలు అందించిన ఆమె, నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్‌ను నెలకొల్పి, జాతీయోద్యమంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. 'జమీందారీ రైతు' పేరుతో ఒక పత్రికను నెలకొల్పి, మూడు సంవత్సరాలు నిపించింది. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుల ఆందోళనను సమర్థించింది. ఉద్యమ నేతగా, రైతు బాంధవిగా, సాహితీకుసుమం గా, విద్యావేత్తగా, దార్శనికురాలిగా పేరు సంపాదించిన కనకమ్మ 1963, సెప్టెంబరు 15న తదిశ్వాస విడిచింది. నిస్వార్థసేవకు ప్రతిరూపంగా నిలిచిన కనకమ్మ మహిళా లోకానికి మార్గదర్శకురాలు.

సత్యశ్రీ

ఈ వారం కవితలు

'బాడుగ 'జీవితాలు

మూడు చక్రాల బాడుగ బండి
లాగీలాగీ ములుకులు ఒక్కటే నెప్పులాయే,
కడుపులోని ఆకలి తరుముతుంటే
కంచంలో గంజీ నీళ్ళు వంచుకుని
గటకలా తాగాలని షావుకారు అంగడికి
చేరితే!

పచ్చనోటు తీసుకుని
భుజంపై కండువాలో నూకలు
రాల్చుతుంటే!
చిరుగుల అంగీ తొంగి చూస్తూ నవ్వుకుంది.
మూడు పూటలు కడుపు నిండా
ముద్ద దొరికేది ఎన్నడో!..అంటూ

సూరీడయ్య పొద్దు దిగిపోయే!
దినమంతా శ్రమిస్తే దొరవారి బాడుగకే
సరిపోయే!
చెమట చుక్కతో తడిసిన శరీరం
అలసిపోయే!

రేపటి రోజుపై ఆశతో తనువు
బొంతలోదూరిపోయే!

గుడిసె చుట్టూ దోమలు రోద జోలపాటాయే!
కటిక నేలపై అతుకులు పంచె పట్టు
పానుపాయే.
రాత్రికి జాగారం చేసే శునకం నేస్తమాయే..
ఎవ్వరు లేని ఒంటరి జీవితం.. నిశీధిలో
మిగిలిపోయే!

రాము కోలా
దెందుకూరు, ఖమ్మం.

ఓటరు ఘనవిజయం!!

ఏ పార్టీ నెగ్గలేదు
ఏ నాయకుడు నెగ్గలేదు
ఓటరు నెగ్గేడు.. అంతే!
ఓటరు అనుకొన్నది నెగ్గింది..
కృష్ణ పరమాత్మలా ఓ ఆట ఆడేసుకున్నాడు!
చూస్తున్నాడు.. చూస్తున్నాడు..
నేలకు దింపేశాడు!తలకాయలు మార్చేసాడు!
కఠోర వాస్తవం చూపాడు
సగటు మనిషి ఊపిరి తీసికొనే తీర్పిచ్చి
చక్కదిద్దేడు
కొత్త విత్తనాలు నాటేడు
కొత్త నీరు పోసేడు కొత్త ఆశలు
మొలకెత్తించడం మొదలెట్టేడు!
ఓటరు తల్చుకుని రంగంలోకి దిగితే
కథ ఇలా ఉంటుంది అని నలుగురూ
చెప్పుకొనేలా చేసి చూపించాడు
నిశ్శబ్దంగా ఎప్పుడు గురి పెట్టేడో తెలీదు!
ఒక్కొక్క ఓటూ ఎలా సంధించి వదిలేడో
తెలీదు..!
బిందువు బిందువు సింధువైనట్టు!
సునామీలా చుట్టేశాడు!
తాననుకొన్నది అనుకొన్నట్లుగా చేసి..
ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో రెండూ
తెల్సిన వాడు ఓటరే అని నిరూపించి..
ఓటరు పేరు చెబితే నాయకులు వణికి
పోయేంత కఠినమైన తీర్పు ఇచ్చిపడేశాడు!!

–మవరపు పురుషోత్తమ్
సెల్ :9949800253.

భూమాత రక్షణ–ప్రాణికోటి పరిరక్షణ

భగభగమండే సూర్యుడొక్కడే..
నివాసయోగ్య భూగ్రహమొక్కటే..
సువిశాల అనంత గగనమొక్కటే..
మన గృహానికి ఆధార పునాదొక్కటే..
ప్రాణికోటి నిలబడే నేల ఒక్కటే..
పృథ్విని చుట్టే వాతావరణమొక్కటే..
అయినా అన్నీ తెలిసిన అవివేకి..
నడవంత్రపు నరుడి దుచ్ఛేష్టలనేకం !

శిలావరణానికి శిలువ వేసి..
జలావరణంతో జగడం చేసి..
వాతావరణంతో రణం చేసి..
జీవావరణంతో జీవులకు హానిచేసి..
పర్యావరణంతో పరాచికాలాడేసి..
రేపటి విపత్తులకు విత్తులు నాటి..
విచక్షణ మరిచాడు విశ్వ మానవుడు
తెలివి తెల్లారిన అజ్ఞాన నరుడు !

ఊపిరికి అడ్డుపడే గత్తర గాలులు
గొంతు దిగనంటున్న గరళ జలాలు
నేల సత్తువను నాకే పురుగుమందులు
చెవుల్లో పేలుతున్న విష్పోటన శబ్దాలు
సముద్ర గర్భాన విషతుల్య ప్లాస్టిక్కులు
ఎక్కడ చూసినా ఏమున్నది గర్వకారణం
ప్రపంచాన్ని కబలించే కాలుష్య భూతమే !

పర్యా(వాతా)వరణంలో రణమంటే..
నీ వేళ్లతో నీ కంట్లో పొడుచుకోవడం
నీ ప్రాణాన్ని నువ్వే తీసుకోవడం
నీ చితికి నువ్వే నిప్పు పెట్టుకోవడం
నీ మాత రొమ్మును నువ్వే తన్నేయడం
నీ బొందను నువ్వే తవ్వుకోవడం
నీ ఆరోగ్యాన్ని నువ్వే పాడుచేసుకోవడం !

నీటి నాణ్యతకు పట్టం కట్టి..
గాలి గబ్బును తుదముట్టించి..
నేల తల్లి ఒడిలో సత్తువ నింపి..
శబ్ద తరంగాలకు తెరలు వేసి..
ప్లాస్టిక్‌కు పాపాన్ని కడిగి పారేసి..
భూమాత ఆరోగ్యానికి నడం బిగించి..
ధరిత్రి సహజ ధర్మాన్ని సంరక్షిద్దాం !

దీపం ఉండగానే భూగ్రహాన్ని సర్ది..
కూర్చున్న కొమ్మను కాపలాతో కాపాడి..
చేతులు కాలక ముందే ఆకులు పట్టి..
చెరువు తెగక ముందే కట్టను బలపరిచి..
పర్యావ'రణం'లో రణం మానేసి..
వాతావ'రణం'తో ఒప్పందం చేసుకొని..
గట్టిగా లెంపలేసుకొని బుద్ధి తెచ్చుకొని..
కాపాడుదాం భూనివాసయోగ్యతను !

–మధుపాళీ
సెల్ నెం.9949700037

అమ్మ ఆదర్శ పాఠశాల

విద్యలో
బోధన ఉంటుంది
అభ్యసనం ఉంటుంది
మూల్యాంకనం ఉంటుంది
పాలనే కాదు
నిర్వహణా ఉంటుంది
వీటిలో
ఏ ఒక్కటి లేకున్నా
అది అసంపూర్ణమే
పాలకుడు
మొదట
నా దేశంలో విద్య
ఎలా ఉందో చూడాలి
పెద్ద సారు
నా బళ్ళో
సార్లు పాఠాలు
ఎలా
బోధిస్తున్నారో చూడాలి
కేంద్ర రాష్ట్ర
పాలకులు
బల్లకు నిధులెన్నో
కేటాయించాలి
బళ్ల అభివృద్ధికి తండ్లాడలే
అసమానతలతో నిండివున్న
భారత సమాజం
పురోగమించాలంటే
కామన్ పాఠశాలలే
ఉండాలన్న
కొఠారి మాటలను
నిజం చేయాలి
బళ్లన్నీ కామన్ బళ్ళు కావాలి
ప్రభుత్వ బళ్ళు కావాలి
అప్పుడే

167 హైవే నరకప్రాయం

బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు తవ్వి ఆరు నెలలు...
ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం / మిర్యాలగూడ : అది నిత్యం వేలాది మంది ప్రయాణించే జాతీయ రహదారిపై ప్రతిరోజు వేల సంఖ్యలో వేలాది మంది అతి భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తూ రద్దీగా ఉండే రోడ్డు. ఆ రోడ్డును బ్రిడ్జి నిర్మాణం పేరుతో ఆరు నెలల క్రితం నేషనల్ హైవే తవ్వారు. సగం రోడ్డు తవ్వి ఎక్కడి పనులు అక్కడే వదిలివేయడంతో ఆ రోడ్డు ప్రమాద కరంగా మారింది. దీంతో ఆ ప్రాంతంలో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. ఇది ఎక్కడో కాదు మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఫ్లైఓవర్ సమీపంలోని జాన్‌డీర్ ట్రాక్టర్ షోరూమ్ దగ్గర. ఈ రోడ్డు మీద వెళ్లే ప్రతి ఒక్కరు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా రోడ్డు పూర్తి కాకపోగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాదుడు లేరంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నా జాతీయ రహదారి 167పై బ్రిడ్జి నిర్మాణం తక్షణమే పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు.

ఐఐటి జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో జయ జూనియర్ కళాశాల విజయభేరి

ప్రజాపక్షం/సూర్యాపేట : ప్రతిష్ఠాత్మక ఐఐటి జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్షలో జూనియర్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి 293, 1070, 1143, 1864, 2717, 2840, 3067, 3271, 4047, 5153, 5421, 5648, 7092 వంటి క్యాటగిరి ఆలిండియా ర్యాంకులతో 14 మంది విద్యార్థులు ఐఐటి సీట్లు సాధించగలిగారని పాఠశాల కరస్పాండెంట్ ఆదివారం జయ వేణుగోపాల్ తెలిపారు. ఐఐటి అడ్వాన్స్‌డ్ 2024 జాతీయ స్థాయి కేటగిరీ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కె.వెంకటేష్ ఆలిండియా 293వ ర్యాంకు, బి.హర్షిత ఆలిండియా 1070వ ర్యాంకు,బి.గోపి ఆలిండియా 1143వ ర్యాంకు, జి.చందన ఆలిండియా 1864వ ర్యాంకు, యం.అక్షయ ఆలిండియా 2840వ ర్యాంకు, కె.సిద్ధార్థన్ ఆలిండియా 3067వ ర్యాంకు, పి.గౌతమ్ ఆలిండియా 3271వ ర్యాంకు, వి.మహేష్ ఆలిండియా 5153వ ర్యాంకు, జి.అక్షయ ఆలిండియా 5421వ ర్యాంకు, జి.శశికుమార్ ఆలిండియా 5648 వ ర్యాంకు, పి.కౌషిక్ ఆలిండియా 7092వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరక్టర్లు బింగి జ్యోతి,జెల్లా పద్మ అభినందించారు.

నీట్ లీకేజీపై విచారణ జరపాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్‌లు డిమాండ్ చేశారు. మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విధ్యార్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విధ్యార్థులు, విధ్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విధ్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడమేనని, వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడంతో అనుమానాలకు బాలన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విధ్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విధ్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

ఉత్సవాలకు ఎమ్మెల్యే వీరేశం



ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ప్రారంభమైన ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. బొడ్రాయి పండుగతో పాటుగా గ్రామ దేవతలు కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, మారెమ్మ తల్లి పండుగలను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బొడ్రాయి దగ్గర గ్రామస్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. ఆయనతో పాటుగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, పోకల దేవదాసు, కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, మారగోని ఆంజనేయులు, ఎద్దులపురి కృష్ణ, వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

3283 మంది గైర్హాజరు

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లాలో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సవ్యంగా జరిగాయని ఆమె తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష మధ్యాహ్నం 1:00గంటకు ముగిసిందని చెప్పారు.జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా,పరీక్షలు రాసేందుకు జిల్లా నుండి 16,899 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు 13616 మంది హాజరయ్యారని, 3283 మంది గైర్హాజరయ్యారని, పరీక్షకు హాజరైన వారి శాతం 80.57 గా ఉన్నట్లు వెల్లడించారు.పట్టణంలోని పలు పరీక్ష సెంటర్ లను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్షల సక్రమ నిర్వహణకు గాను తనతో పాటు ,జిల్లా ఎస్పీ చందనా దీప్తి బందోబస్తును పర్యవేక్షించారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అలాగే జిల్లాలోని సీనియర్ అధికారులు సైతం పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించినందుకుగాను ఆమె అధికారులను ,సిబ్బందిని అభినందించారు .అదేవిదంగా నిమిషం ఆలస్యమైతే అనుమతి లేదని నిబంధనలతో పలు సెంటర్లో ఆలస్యం కొచ్చిన విద్యార్థులను అనుమతించకపోవడంతో పరీక్ష రాయకుండానే వెనుతిరిగి వెళ్ళిపోయారు

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాం

7734 మంది అభ్యర్థులు హాజరు

ప్రజాపక్షం/సూర్యాపేట : గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. ఆదివారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ నేపథ్యంలో స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను సందర్శించారు.కేంద్రాల్లో బయోమెట్రిక్, అభ్యర్థుల హాజరు శాతం, పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలో 32 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. జిల్లాలో 9725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షలకు 7734 మంది హాజరు కాగా 1991 మంది గైర్హాజరైనారని అలాగే 79.53 శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. అంధులకు ప్రత్యేక గదులు,వికలాంగులకు కింద ఫ్లోర్ లలో సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. సూర్యాపేట నందు పరీక్షల నేపథ్యంలో ఉదయం సమయంలో సూర్యాపేట పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి,తిరుమలగిరి నుండి ఆర్‌టిసి బస్సుల సదుపాయం కల్పించామని, అదే విధంగా ఖమ్మం,నల్లగొండ, మిర్యాలగూడెం, జనగాం నుండి సూర్యాపేటకు అభ్యర్థులు చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించామని ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టరేట్ స్టాంగ్ రూమ్ నుండి రూట్ల వారీగా ప్రశ్నపత్రాల పంపిణీ ప్రక్రియను అదనపు కలెక్టర్ ప్రియాంక, ఏఎస్పీ నాగేశ్వరరావుతో కలసి పరిశీలించారు. అదనపు కలెక్టర్ లత, డిప్యూటి సిఈవో శిరీష, రీజనల్ కో ఆర్డినేటర్ డా.వి వెంకటేశులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

ప్రజాపక్షం / హుజురాబాద్ : వైద్యులను దేవుళ్లతో సమానంగా కొలుస్తారని, రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించి, వైద్య వృత్తిపై నమ్మకాన్ని పెంచాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కూరగాయల మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రకృతి హస్పిటల్‌ను ఆదివారం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హస్పిటల్‌కు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వైద్యుల గొప్పతనాన్ని చాటుకోవాలన్నారు. అధునాతన వైద్య చికిత్సలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ నందిత రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప్ తిరుమల్ రెడ్డి, కల్లెపల్లి రమాదేవి, మారెపల్లి సుశీల, ముత్యం తొగరు సదానందం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆర్ఎంపి వైద్యులు తదితరులున్నారు.

యథావిధిగా ప్రజావాణి

అధికారులు తప్పక హజరు కావాలి
జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ : సోమవారం నుండి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం యదావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్,శాసనమండలి ఎన్నికలు ముగియడంతో ఎన్నికల సంఘం కోడ్ ఎత్తివేయడం జరిగిందని, జిల్లాతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా చేపట్టాలని ఇట్టి సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పక హజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయ రహదారిపై నిలువుదోపిడీ

ప్రజాపక్షం/చిట్యాల : అర్ధరాత్రి సుదూర ప్రయాణం చేస్తూ అలిసిపోయి వాహనం ఆపుకుని నిద్రకు ఉపక్రమించిన ఓ కుటుంబాన్ని దోపిడి దొంగలు నిలువు దోపిడి చేసిన సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి 65పై ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సైదాబాబు తెలిపిన దాని ప్రకారం సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావారి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం నుండి పల్లెపు శృతి తన సోదరుడు, వదిన వారి కుమారుడితో కలిసి శనివారం సాయంత్రం బొలెరో వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. సంఘటన స్థలానికి ఆదివారం తెల్లవారు జామున సుమారు 2.30 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. విశ్రాంతి కోసం వారు వాహనం దోర్లు తాళాలు వేసుకుని నిద్రకు ఉపక్రమించారు. సుమారు 4 గంటల ప్రాంతంలో ముసుగులు ధరించిన ఇరువురు వ్యక్తులు పెద్ద బండరాయితో వాహనం అద్దాలు పగులగొట్టి, వాహనంలోని వారిని బయటకు లాగి వారిపై దాడిచేశారు. పల్లెపు శృతి మెడలో ఉన్న 10 గ్రాముల బంగారు ఆభరణం, తన వదిన మెడలోని 3 తులాల బంగారు గొలుసు, తన అన్న చేతికి ఉన్న 10 గ్రాముల ఉంగరాన్ని దోచుకుని పారిపోయారు. శృతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్పి చందనా దీప్తి, డిఎస్పి శివనందరెడ్డిలు ఎస్ఐతో కలిసి సందర్శించారు.

కట్టమైసమ్మ గుడిని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/మోత్కూర్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ట్యాంక్ బండ్ పై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కట్ట మైసమ్మ తల్లి గుడినీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదివారం ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకెళ్తుందని అన్నారు. మాదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి గుడికి, చెరువును కాపాడే కట్టమైసమ్మ తల్లి గుడి అభివృద్ధికి అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం ఎంఎల్‌ఏ మందుల సామెల్‌ను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గుజ్జం కవితా లక్ష్మి నరసింహా రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నరసింహా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శ్రీను, కారుపోతుల వెంకన్న, ముదిరాజ్ సంఘం అధక్ష్య కార్యదర్శులు మన్నే భీమయ్య, కోమటి మత్స్యగిరి, ఉపాధ్యక్షులు మొలకల రమేష్, డైరెక్టర్లు మన్నే రాములు నల్ల నాగయ్య, ఆరే శ్రీనివాస్, బుంగపట్ల లక్ష్మి, కనుకు రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్థానికం'పై స్థానికుల నజర్

ప్రజాపరిషత్, పంచాయతీ, మున్సిపల్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల కన్ను
నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలు.. జెడ్పీ పదవిపైనా దృష్టి
మరోవైపు స్థానిక ఎన్నికల్లో మరింత పాగా వేసేందుకు కాంగ్రెస్ ప్లాన్
ప్రాబల్యం నిలుపుకునేందుకు బిఆర్ఎస్, బిజెపి ప్రయత్నాలు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్‌లో దశాబ్దాల తరబడి పని చేస్తున్న పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల పదవులపై దృష్టి సారించాయి. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్, చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలకు గ్రామాల్లో, పట్టణాల్లో నాయకులు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. బీజేపీ స్థానిక సంస్థల్లో మరింతగా పాగా వేసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తుండగా, బీఆర్ఎస్ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల కోసం జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు కొందరు నాయకులు నామినేటెడ్ పదవులు దక్కని పరిస్థితుల్లో జిల్లాలో కీలకమైన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం లెక్కలు వేసుకుంటున్నారు. అయితే ఈ పదవులకు సంబంధించి రిజర్వేషన్లు, మహిళల కోటా కేటాయింపుల నేపథ్యంలో ఎక్కడికక్కడ లెక్కలు వేసుకుంటున్నారు. పదేళ్ల తర్వాత అధికారం దక్కిన నేపథ్యంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న నాయకులతో పాటు, ఏళ్లతరబడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు సైతం స్థానిక సంస్థల పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల కోసం అధికార పార్టీ కౌన్సెలర్ టిక్కెట్టు కోసం డిమాండ్ పెరుగుతోంది. జాతీయ పార్టీలో ప్రత్యేక గౌరవం దక్కనున్న నేపథ్యంలో గ్రామాల్లోనూ అధికార పార్టీలో సర్పంచ్ పీఠం కోసం పావులు కదుపుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసినవారికే స్థానిక సంస్థల పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో లోక్సభ ఎన్నికల్లో గట్టిగానే పనిచేశారు. అయితే లోక్ సభ స్థానం పరిధిలో ఓటు శాతం పెంచుకుని గెలుపు కైవసం చేసుకున్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ, ప్రజాపరిషత్ ఎన్నికలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో శ్రేణులు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నాయి.

బిఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా..

తెలంగాణ ఆవిర్భావం నుంచి వరుసగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో సింహభాగం గెలుచుకుంది. గత డిసెంబర్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత జరిగిన తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీగా ఓట్లను కోల్పోయింది. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కేవలం 2,54,833 ఓట్లు మాత్రమే సాధించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం ఆవరించింది. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాబల్యం నిలుపుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

గెలుపు కోసం బిజెపి ప్రణాళికలు..

భువనగిరి పార్లమెంట్ స్థానానికి పోటి చేసిన బీజేపీ 4,01,513 ఓట్లతో రెండవ స్థానంలో నిలచి ఓట్ల శాతాన్ని పెంచుకుంది. గత శాసన సభ ఎన్నికల్లో సైతం పోటీసి చేసినప్పటికి ఓటమి పాలైంది. జిల్లా కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీలో 8 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుని వైస్ చైన్మన్ పధవిలో కొనసాగుతున్నారు. అదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో భువనగిరి మున్సిపాలిటీల్లో పూర్తిస్థాయిలో పాగా వేసేందుకు ముమ్మర ప్రణాళికలు రచిస్తోంది.

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని టియూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల హక్కులను కాపాడుకునేందుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు పోవాలని అన్నారు. జర్నలిస్టులందరూ కలిసి ఉన్నట్లయితే అక్రిడిటేషన్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్ పాసులు, రైల్వే పాసుల వంటి వాటిని త్వరగా సాధించుకోవచ్చని ఆయన జర్నలిస్టులకు సూచించారు. ఈ సమావేశంలో టియూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా సినియర్ నాయకులు శ్రీనివాస్, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్‌రావు, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు కరీంభాయ్ కుమార్తె వివాహ వేడుకల్లో ఆదివారం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా, గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణగౌడ్, జానీపాషాలు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగ్గురు బిఆర్ఎస్ నాయకుల సస్పెన్షన్

ప్రజాపక్షం/కరీంనగర్ : పార్టీ క్రమశిక్షణా రాహిత్య చర్యలో భాగంగా ఆదివారం కరీంనగర్ 49వ డివిజన్ కార్పోరేటర్ కమల్‌జిత్ కౌర్, వారి భర్త బిఆర్ఎస్ నాయకులు సోహన్‌సింగ్, సుడా మాజీ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు, బిఆర్ఎస్ నాయకుడు కామారపు శ్యామ్‌లను బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు తెలిపారు. కార్పోరేటర్ కమల్‌జిత్ కౌర్, వారి భర్త సోహన్ సింగ్ చేసే కార్యకలాపాలు పార్టీకి తీవ్రంగా నష్టం వాటిల్లుతున్నవన్నారు. గతంలో జిల్లా పార్టీ నుంచి షోకాజ్ నోటీసు ఇచ్చినప్పటికీ వారి తీరు పార్టీ పట్ల మారలేదన్నారు. ఇటీవల పత్రికా సమావేశంలో ఒక బాధ్యతగల స్థానంలో ఉన్న నాయకుని పట్ల మాట్లాడిన అంశాలను, కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థికి డిపాజిట్ వచ్చినప్పటికీ రాలేదని తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను జిల్లా పార్టీ చాలా సీరియస్‌గా పరిశీలించిందని తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగానే పార్టీకి నష్టం వాటిల్లే విధంగా వారి ప్రవర్తన ఉంది కావున ఇరువురిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. శ్యామ్ సుడా డైరెక్టర్ అయి ఉనప్పటికీ పార్టీ నుంచి ఎలాంటి లబ్ధి పొందలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్‌లో మాట్లాడి, పదే పదే జిల్లా అధ్యక్షుని ఆడియో రికార్డింగ్‌లను గ్రూపులలో పెట్టి పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేలా ప్రవర్తించినందుకు క్రమశిక్షణా చర్యలకు పాల్పడినందున వీరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని, పార్టీతో వీరికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

సోనియా,రాహుల్‌ని కలిసిన కావ్య

ప్రజాపక్షం/హన్మకొండటౌన్: ఢిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాలులో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో వరం గల్ పార్లమెంటు స్థానం నుంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యను సోనియా , రాహుల్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కెసిఆర్‌ను కలిసిన ఎన్ఆర్ఐ

ప్రజాపక్షం/వరంగల్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి తోపాటు వరంగల్‌జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన ఎన్ఆర్ఐ శాన బోయిన రాజ్‌కుమార్ కేసీ ఆర్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సం దర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో రాకేష్‌రెడ్డి కోసం తీవ్రంగా కృషి చేసి గెలుపు అంచు వరకు తీసుకొచ్చినందుకు కేసీఆర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు. వచ్చే ఐదేళ్ల పాటు ప్రజా సమస్యల పరి ష్కారం కోసం కృషి చేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని కేసీఆర్ సూచించారు.

పత్తి గింజలు మొలకెత్తడంతో ఆనందంలో రైతన్నలు

ప్రజాపక్షం/నెక్కొండ : గత వారం రోజుల క్రితం కురిసిన తొలకరి వర్షానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో కౌలు రైతు చెరుకు యాకయ్య రెండు ఎకరాల భూ మిలో పత్తి గింజలు పెట్టారు. ఆ యనతో పాటు ఇదే గ్రా మంలో చాలా మంది రైతులు పత్తి గింజలు పెట్టారు. అదృష్టం కలిసి వచ్చి పత్తి గిం జలు నాటిన నాటి నుండి రెండు పర్యా యాలు వర్షం పడడంతో నాటిన పత్తి గింజలు మొలకెత్తడంతో రైతులకు ఆశలు మొలకెత్తాయి. గ్రామంలో దాదాపు 50 శాతం రైతులు రోహిణి కార్తెలో కురిసిన మొదటి వర్షానికి పత్తి విత్తనాలు నాటితే మంచి దిగుబడి ఇస్తాయనేది రైతు నమ్మకం. ఏది ఏమైనా ప్రస్తుతం వర్షాలు మాత్రం రైతులకు అనుకులంగానే కురుస్తు న్నాయి. మున్ముందు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితి.

తీన్మార్ మల్లన్న గెలుపు చారిత్రాత్మకం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు చారిత్రాత్మకమని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. తీన్మార్ మల్ల న్నను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానేతగా మల్లన్న గెలవడం మంచి పరిణామమని తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి, ఈ గెలుపుకు కృషి చేసినటువంటి అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి యూత్ నాయకులు మచ్చ సందీప్ కుమార్, నల్లగోని వేణుగౌడ్, లక్కర్సు శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీచర్ కిషోర్‌కు ఇస్రో ఆహ్వానం

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెం దిన ఉపాధ్యాయుడు పూ స కిషోర్‌కు ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమో ట్ సెన్సింగ్, ఇస్రో ఆధ్వ ర్యంలో ఐదు రోజుల శిక్షణకు అవ కాశం దక్కింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో), ఇం డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఐఎస్ఆర్) సంయు క్తంగా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో ఇస్తున్న శిక్ష ణలో కిషోర్‌కు అవకాశం లభించింది. స్థానిక ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పనిచేస్తున్న కిషోర్ హిందీ బోధనతో పాటు సైన్స్ అండ్ టె క్నాలజీ, స్కూల్ ఇన్నోవేటివ్ ఛాలెంజెస్ తదితర కార్యక్రమాలలో కొన్నే ళ్లుగా చురుకుగా పాల్గొంటూ శాస్త్ర, సాంకేతిక అంశాలపై తన ఆసక్తిని కనబరుస్తుంటారు. ఈ క్రమంలో జూన్ 10 నుండి14 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా కిషోర్‌ను స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, తదితరులు అభినందించారు.

రక్తదాతలు ముందుకు రావాలి

- రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : రక్తదాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలని రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం హన్మకొండ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముస్తాక్ నెహాల్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరానికి అతిథులుగా రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి విచ్చేసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాసరావు మాట్లా డుతూ రక్తదానంతో తలసేమియా పిల్లలకు పునర్జన్మ ప్రసాదించ వచ్చున న్నారు. అనంతరం అతిథులు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివా సరావు రక్తదానం చేయగా రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రంగు సుధీర్, రావుల ధనుంజయ్, పలువురు రక్తదాతలు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది ఎఐటియుసే..

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రమేష్
సంఘంలో పలువురు చేరికలు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి కార్మిక సంఘాలకు పెద్దన్నగా ఉండి 100 సంవత్సరాల చరిత్ర కలిగింది ఏఐటీయూసీ సంఘమని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు మోట పలుకుల రమేష్, క్యాత రాజ్ సతీష్ లు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి నుండి ఏఐటీయూసీ నాయకత్వంలో ట్రాన్స్పోర్ట్ జనరల్ హమాలి కార్మిక సంఘంలో పనిచేయడానికి నిర్ణయిం చుకొని సిఐటియు నుండి ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి క్యాత రాజు, సతీష్, జిల్లా అధ్యక్షులు మోట పలు కుల రమేష్ ఆధ్వర్యంలో ఏఐటియుసిలో సుమారు 20 మంది కార్మికులులో చేరారు. వారికి ఏఐటీయూసీ జి ల్లా అధ్యక్షుడు మోట పలుకుల రమేష్, క్యాతరాజు సతీష్ లు ఏఐటీయూసీ కండువా కప్పి సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ప్రపం చవ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాలు చేసి 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. పని గంటల విధానాన్ని తగ్గించి, కార్మి కుల పట్ల వారి సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి సమస్య పరిష్కారమయ్యేంత వరకు నిత్యం ఉద్యమాలు చేసే సంఘం కేవలం ఏఐటీయూసీ మాత్ర మేనన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులందరూ ఏఐటి యూసీ సంఘంలో పనిచేస్తున్నారని వారి సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం ఏఐటీయూసి ఉద్యమాలు చేస్తుందని అన్నారు. అదేవిధంగా మిగతా కార్మికులు కూడా పోరాటాలు చేసే ఏఐటీయూసీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి ఏఐటీయూ సీ మండల కార్యదర్శి గులాం నబి, సిపిఐ మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య, తోపాటు ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన హమాలీలు కుమ్మరి మొగిలి చంద్ర మౌళి, రాజయ్య, గుడిసెల రవి, కదుర్ల కొమురయ్య, కొంకటి రాములు, గోన రవి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/మహాదేవపూర్ : తెలం గాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదు కోవాలని తెలంగాణ ఉద్య మకా రుల ఫోరం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, సహాయ కార్యదర్శి ఆన్కారి ప్రభాకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారుల మండల శాఖ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర నాయకుడు అయ్యూ బొద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఉద్యమకారులను గుర్తించి కమిటీ ఏర్పాటు చేయాలని గుర్తించిన ఉద్యమకారులకు గుర్తింపుకా ర్డులు మంజూరు చేయాలన్నారు. తెలం గాణ ఉద్యమకారుల సక్షేమ బోర్డును ఏర్పాటు చేసి అన్ని విధాల ఆదు కోవా లన్నారు. ఉచిత బస్సుపాసు, హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జాగృతి మహేష్, ఠాకూర్ ర మేష్ సింగ్,మేసినేని వెంకటేశ్వర్ రావు, మేసినేని దేవేందర్,పిడుగు సమ్మయ్య, ఎండి అక్రమొద్దీన్,నట్టబూగ ధర్మయ్య, జాడి గట్టయ్య, కూరతోట శ్రీహరి,కోల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ప్రజాపక్షం/నెక్కొండ : ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్ష ణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమకారులను గుర్తించి 250గ జాల స్థలం ఇవ్వాలని, జార్ఖండ్ రాష్ట్రం లో ఉద్యమ కారులకు ఇచ్చే విధంగా పె న్షన్ ఇవ్వాలని ఉద్యమకారులకు గుర్తి ంపు కార్డులు మంజూరు చేయాలన్నా రు. వివిధ సంక్షేమ పథకాలలో అవ కాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సం ఘం మండ లాధ్య క్షుడు కొత్త సంపత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మాదాసు యాకయ్య, జిల్లా ఉపాధ్య క్షు రాలు అల్లి ఉమ, శాడ సరిత, మండల ఉపాధ్యక్షురాలు శాడ అనిత, పరిపాటి ఇంద్రసేనారెడ్డి, పాల్గొన్నారు.

ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత

సమాజాభివృద్ధి గురువుల చేతుల్లోనే ఉంది
శ్రీకర సత్య సేవ వ్యవస్థాపకులు నూతి శ్రీకర శర్మ

ప్రజాపక్షం/గజ్వేల్ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రముఖ న్యాయవాది, శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు నూతి శ్రీకర శర్మ పేర్కొన్నారు. ఆదివారం వర్గల్ మం డల కేంద్రంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు నూక లింగ మూర్తి గుప్తను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమాజంలో గురువు పాత్ర ఎంతో విలువైనది. ఉన్నతమైనదని స్పష్టం చేశా రు. ప్రపంచంలో మేధావులుగా పిలువబడే స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రామకృష్ణ పరమహంస వంటి ప్రముఖులను తీర్చిదిద్దింది గురువులేనన్నారు. సమాజ ప్రగతికి స్వలాంభ లేకుండా ముందుకు సాగాలని, గ్రామీణ విద్యా ర్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజా నికి అందించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో 22 ఏళ్లుగా విద్యార్థులను తీర్చిదిద్దిన గురువు లింగమూర్తి గుప్త భవిష్యత్తులో విద్యార్థు లకు బంగారు బాట చూపాలని, విద్యార్థులకు వి లువలతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని పేర్కొంటూ పలువురు ప్రముఖులను ఆయన ఉదహరిచారు. అనంతరం ఉపాధ్యాయుడు లింగమూర్తి మాట్లాడుతూ ఉపా ధ్యాయుడిగా గ్రామీణ విద్యార్థులకు సేవలందిం చడం పూర్వజన్మ సుకృతమని, ఉపాధ్యాయ వృత్తి తనకు ఎంతో సంతృప్తి కలిగించిందన్నారు. భవి ష్యత్తులో పేద విద్యార్థులకు తన సంపూర్ణ సహ కారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ స భ్యులు మనిగండ్ల శ్రీని వాస్, షామీర్ పేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కిష్టయ్య గుప్త, వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు అధ్యక్షులు బాలెడ్డి, రైస్ మిల్లర్స్ అసో సియేషన్ అధ్యక్షులు బిక్షపతి గుప్త పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మళ్ళించేందుకే మంత్రి పొన్నంపై ఆరోపణలు

ప్రజాపక్షం/కమలాపూర్ : రాష్ట్ర రవాణా, బిసి సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసత్యపు ఆరోప ణలను ఖండిస్తూ హుజురా బాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోడేటి బిక్షపతి ఆధ్వర్యంలో కమ లాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాల సాని రమేష్ గౌడ్, పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆగ్రహానికి కాలిపోయి బూడిదైపోయిన బిఆర్ఎస్ పార్టీలో కొన సాగుతున్న పాడికౌశిక్‌రెడ్డి బూడిద రవాణాపై అర్థంలేని అసత్యపు ఆరో పణలు చేయటం సిగ్గుచేటని, 38 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అంచలంచెలుగా ఎదిగి నేడు ఒక రాష్ట్ర మంత్రిగా నిబద్ధతతో నిజాయితీతో విధులు నిర్వహి స్తున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై అసత్యపు ఆరో పణలు చేసే అధికారం కౌశిక్‌రెడ్డికి లేదన్నారు. ప్రజల దృష్టిని మళ్ళించడానికి మంత్రి పై విమ ర్శలు చేస్తున్నాడు కౌశిక్ రెడ్డి అన్నారు. 2018 లో కౌశిక్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఎప్పుడో కనుమరుగైపోయేవాడని, కాంగ్రెస్ బిక్షతోనే రాజకీయంగా ఎదిగిన కౌశిక్ రెడ్డి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై నిజాయితికి నిలువుటద్దమైన పొన్నం ప్రభాకర్ గౌడ్ పై విమ ర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఇక పై ఇలానే కొనసాగితే నియోజకవర్గంలో తిరగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని ఐలయ్య గౌడ్, నాంపల్లి ప్రభాకర్, శివకృష్ణ, పెరుమాండ్ల పరశురాములు గౌడ్, నల్లాని సురేష్, తాటిపా ముల రాములు, గట్టు శ్రీధర్, మౌటం రమేష్, ఆడెపు శ్రీకాంత్, మొగి లిచర్ల శ్రీనివాస్, పాక చంద్రమౌళి, భాషబోయిన రమేష్, కుమ్మరి ప్రశాంత్, వెంగళ శివానందం, కంకటి రామకృష్ణ, పుల్ల వెంకటేష్, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూపు–1 పరీక్ష

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
74.47 శాతం నమోదు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జిల్లాలో జరిగిన గ్రూప్ 1 పరీక్షలు ప్రశాంత వాతా వరణంలో ఎటువంటి ఘటనలు జరగకుండా జరి గాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీ ఎస్సీ) ద్వారా జరుగుతున్న పరీక్షను గన్ పూర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలె క్టర్ భవేశ్ మిశ్రా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేకపోవడంతో కలెక్టర్ సెల్ ఫోన్ ను తన వాహనంలో ఉంచి కేంద్రంలోకి వెళ్లారు. గ్రూ ప్–1 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన ప రీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థులు, సిబ్బంది హాజరు గురించి ముఖ్య పర్య వేక్షకులను అడిగి తెలుసు కున్నారు. బయోమె ట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమిం చిన ఇన్విజిలేటర్లను బయోమెట్రిక్ సేకరణలో ఏ మైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏఎన్ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ కార్డుతో సరిచూ సిన తదుపరి అభ్యర్థులను మెయిన్ గేట్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోనికి అను మతించినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నా రు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రంలోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సదుపా యాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4473 మ ంది అభ్య ర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3331 మంది హాజరయ్యారని, 1142 మంది గైర్హాజర య్యారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుం డి కట్టు దిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్లు వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు సకాలంలో తరలించామన్నారు. జిల్లా యంత్రాంగం పరీక్ష నిర్వహణకు విస్తృత స్థా యిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్ష ముగిసినట్లు ఆయన తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయిం చామని ఆయన పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : వరంగల్ నగ రంలోని హంటర్ రోడ్డులోని గ్రీన్‌వుడ్ పాఠశాల, ఫాథర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాలలో నిర్వహి స్తున్న గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను ఆది వారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మి కంగా తనిఖీ చేశారు. టిజిపిఎస్‌సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షా నిర్వహణ తీరును,పరీక్ష నిర్వహణ తీరును, పరీక్షా కేం ద్రా ల్లో ఏర్పాటును పరిశీలించారు. బయోమెట్రిక్ వి ధానంద్వారా అభ్యర్థులహాజరును, పరీక్ష కేం ద్రం లోని సిసిటివిల పనితీరును పరిశీలించారు. రూల్ నెంబర్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు తదితర అంశా లపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రంలో ఉన్న మౌలిక వసతుల వివరాలడిగి తె లుసుకున్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాం త వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూ డాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. 144సెక్షన్ అమ లును, మెడికల్ ఫస్టె ఎయిడ్ కిట్లను పరిశీలించా రు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్వి జిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ

సిట్టింగ్ జడ్జితో జరిపించాలి
ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేణిగుంట్ల ప్రవీణ్, నేరెళ్ల జోసఫ్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిం చిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరి పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్ష, కార్యదర్శు లురేణిగుంట్ల ప్రవీణ్, నేరెళ్లజోసఫ్‌లు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నీట్ ఫలితాలపై స్పందించారు. వారు మాట్లాడుతూ, మే 5న పరీక్షను నిర్వహిం చడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రక టించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగా యని ఆరోపించారు. విద్యార్థులు, విద్యార్థి తల్లి దండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నార న్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మా ర్కులకు 720 మార్కులు రావడం వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన అను మానాలకు బలాన్ని స్తుందని పేర్కొన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని, ప్రస్తుత విద్యాసం వత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టిం గ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని రేణిగుంట్ల ప్ర వీణ్, నేరెళ్ల జోసఫ్ డిమాండ్ డిమాండ్ చేశారు.

ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పదిలం

ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా
స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లా డుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ కడి యం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించిన పార్టీ శ్రేణులు, ప్రజలకు కృత జ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కొంత మంది సభ్యతా సంస్కారం లేకుండా కడియం కావ్యపై స్థాయిని మరిచి నీచమైన ఆరోప ణలు చేశారన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మ కం పెరిగిందన్నారు. ఎన్డీఏ కూటమికి ఓటింగ్ శాతం తగ్గితే ఇండియా కూటమి ఓటిం గ్ శాతం పెరిగిందని భక్తి వేరు రాజకీయాలు వేరు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకర్గ ప్రజలకు నా జీవితాంతం రుణపడి ఉంటానని, అభివృద్ధే నా లక్ష్యంగా కృషి చేస్తానని కడియం తెలిపారు.కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల లతా శంకర్, జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, పోగుల సారంగ పాణి, చింత ఎల్లయ్య, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో టిజిపిఎస్‌సి పరీక్ష ప్రశాంతం

1534 అభ్యర్థులు గైర్హాజరు
పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, నోడల్ అధికారి, పోలీస్ కమిషనర్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జి ల్లాలో టిజిపిఎస్సీ గ్రూపు 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్ర శా

ప్రశాంతంగా గ్రూప్–1 పరీక్ష

కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : జిల్లాలో గ్రూప్ 1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రతిభ కళాశాల, మిమ్స్ ప్లే స్కూల్, ఆర్‌బిహెచ్‌వి. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్ష కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 7 వేల 443 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. నియమ, నిబంధనల మేరకు అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పరీక్ష నిర్వహించడం జరిగిందని, పరీక్షా కేంద్రంలో ఉదయం 9.30 గంటల నుండి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరిగిందని, బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఒఆర్ ఎస్ ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి యధావిధిగా ప్రజావాణి

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో నిమగ్నమై ఉండటం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, ఈ నెల 10వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని, ఈ విషయాన్ని గమనించి వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.

కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని ప్రభుత్వ విప్, ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, కొండగట్టు ఆంజనేయ స్వామివారి దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే సత్యం, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల ఆధ్వర్యంలో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ఎవరి బాధ్యత?

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా కేంద్రంలో 28వ వార్డులో ఇష్టానుసారంగా చెట్లను నరికివేయడం పర్యావరణ పరిరక్షణ ఎవరికి పట్టిం పు లేకుండా ఉందని తెలియజేసే విధంగా ఉందని వార్డు ప్రజలు అంటున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించాలని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం పలు కీలక అంశాలపై ఆదేశాలు జరిచేస్తూ అన్ని జిల్లా కేంద్రాలతో పాటు అన్ని పట్టణాలలో, మండలాలు, గ్రామాలలో స్థానిక అధికారులు, ఉపాధి హామీ అధికారులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు అందరూ కలిసి ఇంటింటా తిరుగుతూ శపథంలా ప్రజలందరితో ప్రమాణం చేపిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కానీ ఇందుకు విరుద్ధంగా జగిత్యాల పట్టణంలో 28వ వార్డులో పట్టణ ప్రగతిలో భాగంగా గత నాలుగు సంవత్సరాల క్రితం నాటినటువంటి మొక్కలను నరికివేసింది ప్రభుత్వ అధికారులా లేకా వార్డులో ఉండేవారా అనేది స్పష్టత లేకుండా ఉందని మొక్కలను నరికివేసింది ఎవరో తెలుసుకుని వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా చూడాలని 28వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో అల్ఫోర్స్ అద్భుత విజయం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఐఐటి అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించారు. యం.హర్షిత్ 64వ ర్యాంకు సాధించగా, జి.శ్రీహాస్ 290, బి.భరద్వాజ్ 396, ఆర్.పునీత్ మనోహర్ 477, సుబోద్ చౌదరి 545, ఎ.శివ వరుణ్ 557, పి.రాహుల్ 571, దేవదత్త 751, విశాల్ రెడ్డి 838, డి.రిశ్వంత్ కుమార్ 1029, పి.మనోహర్ 1229, నిహాల్ 1379, ఆదిత్యవర్ధన్ రావు 1523, లహరి 1609, అరుణ్ కుమార్ 1658, బి.అభినవ్ సిద్దార్థ రెడ్డి 1851, సత్య అమూల్య 1933 ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని మరింత పెంచారని తెలిపారు. వెయ్యిలోపు 9 మంది విధ్యార్థులు, 2 వేల లోపు 17 మంది విధ్యార్థులు, 5 వేల లోపు 32 మంది విధ్యార్థులు ర్యాంకులు సాధించడం విశేషం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విధ్యార్థుల అహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాధించే విధ్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ఐఐటి 2024 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విధ్యార్థులను, వారి తల్లిదండ్రులను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. ఘన విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

బీర్సాముండ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాపక్షం/ ఇచ్చోడ : భూమి, భుక్తి, విముక్తి కోసం బ్రిటీష్ వారితో విరోచితంగా పోరాడి చంపబడ్డ ఆదివాసీ అమర జ్యోతి భగవాన్ బీర్సముండ ఆశయాలను నేటి తరం యువత కొనసాగించాలనీ, ఆయన అడుగు జాడల్లో పయనించాలనీ ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన ఇచ్చోడలో ఆదివారం బీర్సముండ 124 వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బీర్సముండ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్, మం డల కార్యదర్శి సిడాం మురళీ కృష్ణ, గేడాం నాగేందర్, మెస్రం దేవ్ రావ్, మడవి భీంరావ్, సోయం విశ్వనాథ్, ఆత్రం గంగారాం, తొడ షం భీంరావ్, పెందూరు మహేందర్, సోయం రాములు, గేడాం వసంత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సుష్మకు ఘన సన్మానం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన తేలుకంటి సుష్మ 540 మార్కులతో మెడికల్‌లో సీటు సాధించగా ఆదివారం శాంతినికేతన్ స్కూల్ యజమాన్యం, విడీసి సభ్యులు సుష్మను ఘనంగా సన్మానించారు. పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన సుష్మను గ్రామ ప్రజలు పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ భూరం నారాయణ మాట్లాడుతూ సుష్మ తండ్రి శాంతినికేతన్ స్కూల్‌లో చదివారని, ఆయ న కడుపులో సరస్వతి పుత్రిక సుష్మ పుట్టడం, అదే విధంగా నీట్‌లో సీటు సాధించడం స్కూలుకు గ్రామానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నేటి యువత సుష్మను ఆదర్శంగా తీసుకుని ఆయా రంగాలలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విడీసి అధ్యక్షులు ఓంకారి లక్ష్మణ్, జగన్ రావు, మాజీ ఎంపిపి, అడ్వకేట్ కోటగిరి వెంకటస్వామి, సినీ నటులు గోధూరి మురళి, గోపాలకృష్ణ, విద్యానికేతన్ కరస్పాండెంట్ గంగాధర్, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ ఎడిపెల్లి వెంకటస్వామి, వేముల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటు

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

ప్రజాపక్షం/మంథని: రామోజీ గ్రూపు అధినేత, చలన చిత్ర నిర్మాత, మీడియా వ్యవస్థాపకులు రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటు అని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజ గృహాలో రామోజీరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వ్యాపారవేత్తగా మీడియా వ్యవస్థాపకులుగా, రామోజీ ఫిల్మ్‌సిటీ, ఉషాకిరణ్ మూవీస్‌లాంటి సంస్థలను స్థాపించి ప్రజారంజక సమాజానికి ఉపయోగపడే వాటిని సృష్టించారని ఆయన గుర్తు చేశారు. మీడియా రంగం ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించారని, రామోజీరావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, రాజుగౌడ్, గర్రెపల్లి సత్యనారాయణ, సమ్మయ్య, బత్తుల సత్యనారాయణ, బాలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'నీట్' లీకేజ్‌పై సమగ్ర విచారణ

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రీతం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారని, వారి అనుమానాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందని, కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు..అదే విధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్

ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 7692 మంది అభ్యర్థులు 22 పరీక్ష కేంద్రాల్లో పరీక్షకు హాజరుకావడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు వచ్చిన అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయంలో చేరుకునేందుకుగాను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ వినోద్ కుమార్, డిఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఉన్నారు.

14 కేంద్రాల్లో గ్రూప్–1 పరీక్ష

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ జిల్లా కేంద్రంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ట్రినిటీ, మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్ద కల్వలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్‌లో హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షకు మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 4737 మంది విద్యార్థులు హాజరు కాగా, 78 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 1361 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్‌ను అందించారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం : మంచిర్యాల జిల్లా కేంద్రంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపుపై పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు. సిపి వెంట పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, గోదావరిఖని ఎసిపి రమేష్ పెద్దపల్లి ఎసిపి జి కృష్ణ, మంచిరాల ఎసిపి ఆర్ ప్రకాష్, ఎఆర్ ఎసిపి సురేంద్ర, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపెల్లి సిఐ కృష్ణ, మంచిర్యాల ఇన్స్‌పెక్టర్ బన్సీలాల్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.

పుచ్చకాయపై మోదీ చిత్రం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని కార్వింగ్ కళాకారుడు పుచ్చకాయపై ప్రధాని మోదీ చిత్రాన్ని చెక్కి ప్రతిభను చాటుకున్నాడు. ఆదివారం రోజున ఆర్టిస్టు శ్యామంతుల అనీల్ కార్వింగ్ చేశారు. గతంలో అనేక సందర్భాలలో వివిధ కళా రంగాలలో, రాజకీయ ప్రముఖుల వ్యక్తుల, దేశం కోసం పోరాడే జవాను చిత్రాలను పుచ్చకాయపై కార్వింగ్ చేశారు. అతనిలోని కళా ప్రావీణ్యాన్ని ఆయా సందర్భాలో ఎవరి చిత్రాలనైన అవలీలగా అరగంటలో చేసేస్తాడు. మోదీ దేశ ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారంతో దేశంలో ప్రజలు సంబ్రమణ అశ్చర్యానికి లోనయ్యారు. దేశంలోనే కాకుండా ప్రపంచ దేశ చరిత్రలో మూడోసారి ప్రధానిగా చరిత్రను తిరగ రాసుకున్నారని ప్రజలు అనుకుంటున్నారు.

పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్–1

కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. అంతకుముందు అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల వివరాలు నమోదు చేసి, తరువాత లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిశీలన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం, సిరిసిల్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల గీతా నగర్, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వికాస్ డిగ్రీ కళాశాల లోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్‌పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి, అలాగే సిరిసిల్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల వెంకంపేట్, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కాలేజీ, తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ స్కూల్ వేములవాడ లోని పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ పరిశీలించారు. 3780 మంది హాజరు మొత్తం జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలు ఏర్పాటు చేయగా, మహిళ అభ్యర్థులు 2034, పురుష అభ్యర్థులు 2,663, ట్రాన్స్ జెండర్స్ 2 మొత్తం 4699 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, మహిళ అభ్యర్థులు 1,644, పురుష అభ్యర్థులు 2,135, ట్రాన్స్ జెండర్స్ 1 హాజరు కాగా, మొత్తం 3,780 మంది పరీక్ష రాశారు. పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇక్కడ ఆర్డీఓ వడ్లూరి శ్రీనివాస్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీ ఎస్ పి నాగేంద్రా చారి, పర్యవేక్షకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

గుట్కాపై నిషేధం అమలయ్యేనా?

మంథనిలో యధేచ్ఛగా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు
ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుగా దిగుమతి చేస్తున్న వైనం

ప్రజాపక్షం/మంథని: ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే పొగాకు ఉత్పత్తులు, గుట్కాలపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించినా అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. గత నెలలో ప్రభుత్వం గుట్కా ఉత్పత్తులు, క్రయ విక్రయాలపై నిషేధం విధిస్తూ జీఓ జారీ చేసింది. ఈ క్రమంలో జీఓ జారీ అయిన మరుసటి రోజు నుంచి గుట్కా స్థావరాలపై పోలీసులు దాడి చేసి పెద్ద ఎత్తున గుట్కా, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో గుట్కా అమ్మకందారులపై దాడులు చేయవద్దనే ఆదేశాలు రావడంతో వ్యాపారులు గుట్కా దందాను యదేచ్ఛగా నడిపించారు. లక్షలు, కోట్ల విలువ చేసే గుట్కాలను తమ స్థావరాల్లో నిల్వ చేసుకున్నారు. అయితే ప్రభుత్వం ఒక్కసారిగా నిషేదం విధించడంతో నిల్వలను ఇతర ప్రాంతాలకు తరలించే లోపేపోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. కానీ గుట్కా అమ్మకాలు మాత్రం ఆగిపోలేదు. పెద్దపల్లి జిల్లా మంథనిలాంటి ప్రాంతంలో గుట్టుగా గుట్కా వ్యాపారం కొనసాగుతూనే ఉంది. ఇతర ప్రాంతాల నుంచి గుట్టుగా తీసుకువచ్చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ వ్యవహారంపై పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప గుట్కా అమ్మకాలను అరికట్టే అవకాశాలు లేకపోలేదు.

గుట్కాకు బానిసలుగా మారుతున్న యువత

యువకుల్లో గుట్కా తినడం సరదాగా మొదలై వ్యసనంగా మారుతుంది. స్నేహితులతో కలిసి టైం పాస్ పేరుతో మొదలు పెట్టి ఆ గుట్కాలకే బానిసలు అవుతున్నారు ఎంతో మంది యువకులు. నిద్ర లేచిన దగ్గరు నుంచి మొదలు రాత్రి పడుకునే వరకు గుట్కా లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. గతంలో గుట్కాలపై నిషేధం విధించగా పాన్‌మసాలా పేరుతో మళ్లీ యదేచ్ఛగా అమ్మడం ప్రారంభించారు. పాన్ మసాలకు తోడుగా పొగాకుతో కూడిన ప్యాకెట్‌లను అమ్ముతూ సొమ్ము చేసుకునే వారు. ఒక్కసారి తినడం మొదలు పెడితే ఇక దానిని ఆపాలనే ఆలోచనను కూడా లెక్క చేయలేని స్థితి ఏర్పడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో గుట్కా, అంబార్ తినడం వయస్సుతో పాటు పురుషులు, స్త్రీలు కూడా తినడం గమనార్హం.

అధిక రేట్లకు విక్రయాలు

ప్రభుత్వం గుట్కా, అంబార్‌లాంటి పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించడం వ్యాపారులకు వరంగా మారుతుంది. గుట్కాల నిషేదం అమలులోకి రావడంతో పలు రకాల గుట్కాల రేట్లు పెంచారు. గతంలో ఉన్నదాని కంటే ఐదు నుంచి పది రూపాయాలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం గుట్కాల అమ్మకాలపై గట్టి నిఘాపెట్టినా అవి అధిక ధరలకు లభ్యమవుతాయనే ధీమాలో యువత ఉన్నారు. ఈక్రమంలో యువత అమాయకత్వాన్ని,వారి అలవాటును ఆసరాగా చేసుకుని ఈ దందాను కొంతమంది యదేచ్ఛగా సాగిస్తున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి

తెలంగాణ రాష్ట్రంలో గుట్కాల, అంబార్‌లాంటి పొగాకు ఉత్పత్తులపై నిషేదం విధించడంతో ఇతర రాష్ట్రాల నుంచి గుట్టు చప్పుడు కాకుండా దిగుమతి చేస్తున్నారు.జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన మంథని, రామగుండం లాంటి ఏరియాల్లో యువత ఎక్కువగా గుట్కాల నమలడం అలవాటుగా మారడంతో గుట్టుగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.నిషేధం విధించినా ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగుతోంది. గత కొన్నేళ్లుగా ఈ దందా చేస్తున్న వ్యాపారులు తమదైన శైలిలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా దందాను కొనసాగిస్తున్నారు.

నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న అధికారులు

గుట్కా పొగాకు ఉత్పత్తులపై ప్రభుత్వం నిషేధం విధించిన తర్వాత కొన్ని చోట్లు దాడులు చేసిన అధికారులు మళ్లీ అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నామమాత్రపు దాడులతోనే సరిపెడుతున్నారే తప్ప వ్యాపారులపై కఠినంగా వ్యవహరించడం లేదనే విమర్శలు ఉన్నాయి. దందా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటే మరొకరు ఈ దందాను చేయరనే అభిప్రాయాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గుట్టు చప్పుడు కాక

అప్పు తీర్చలేక రైతు ఆత్మహత్య

ప్రజాపక్షం/పాపన్నపేట(మెదక్): పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు ఎక్కువై రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన టప్ప మల్లేశం (36) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తనకున్న సొంత పొలంతో పాటు ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని పంట సాగు చేయగా గత ఏడాదిలో వడగండ్ల వానకు పూర్తిగా వరి పంట నష్టం జరిగి అప్పుల పాలయ్యాడు. అంతేకాకుండా ఈ ఏడాది కూడా దిగుబడి అనుకున్న స్థాయిలో రాకపోవడంతో అప్పులు చెల్లించలేక మే 30న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వెంటనే కుటుంబీకులు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి తరలించి చికిత్స జరిపించారు. జూన్ 9న చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే తుది శ్వాస వదిలాడు. దీనితో కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్యా పిల్లలు రోడ్డున పడ్డారు. అతని కుమార్తె, కుమారుడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నారు. భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

17,834 మంది హాజరు

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను ఆదివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. హన్మకొండలోని అరుణోదయ డిగ్రీ కళాశాల, కాకతీయ మహిళా కళాశాల, వడ్డెపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షా కేంద్రాలను తనిఖి చేసి ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన వసతులపై అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కాగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో 22,665 మంది అభ్యర్థులకు గాను 17,834 మంది అనగా 78.69 శాతం మంది అభ్యర్థులు హాజరయినట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 1 పరీక్ష సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

శ్రామిక కులాల అభ్యున్నతే లక్ష్యం

ప్రజాపక్షం/అడ్డగూడూరు: శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న సంఘం దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) అని డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు శాంతికుమార్ అన్నారు. ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదీలలో యాదగిరిగుట్టలో జరుగుతున్న డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, కులవివక్షత, దోపిడి, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ పనిచేస్తుందన్నారు. ఈ నెల 18, 19,20న లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్‌హాల్ యాదగిరిగుట్ట, యాదాద్రి జిల్లాలో జరుగుతున్నాయని, శిక్షణ తరగతులకు దళితులు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. దళిత నాయకులు ఎలిజాల ప్రవీణ్, బాలెంల నరేష్, చిప్పల పెళ్లి చరణ్, చిప్పలపల్లి ధనుష్, టి సాయి తదితరులు పాల్గొన్నారు.

నీట్‌పై విచారణ చేయాల్సిందే

ప్రజాపక్షం / హుజురాబాద్ : దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాముయాదవ్ డిమాండు చేశారు. మే 5న పరీక్ష జరిగిందన్నారు. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాలల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం, వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం తల్లిదండ్రుల అనుమానాలకు బలా నిస్తుందని, తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజిలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు.

పరీక్షా కేంద్రాల వద్ద పర్యవేక్షణ

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రారంభమైంది. దీంతో ఆదివారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు అదనపు ఎస్పీ రాములు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

జెఇఇలో సత్తా చాటిన నవీన్

ప్రజాపక్షం/డిండి(నల్లగొండ): డిండిమండలంలోని పెద్దతండాకు చెందిన కట్రావత్ శ్రీను కుమారుడు కాట్రావత్ నవీన్ జేఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్టి క్యాటగిరిలో 1134వ ర్యాంక్ సాధించాడు. నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి జేఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సత్తా చాటడంతో నవీన్‌ను వారి తల్లితండ్రులు, తండా వాసులు ఆదివారం అభినందించారు.

సుపరిపాలన అందిస్తాం

సిపిఐకి పూర్వ వైభవం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

కౌన్సిలర్లతో పాటు 200 కుటుంబాలు చేరిక

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి (ఖమ్మం) : కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని సమక్షంలో మున్సిపల్ పరిధిలోని 19, 12 వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మి, బండి నర్సింహారావుతోపాటు 200 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై కార్మిక కర్షకులు పార్టీలో చేరడం చాలా సంతోషదాయకమన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గా ప్రజలకు సిపిఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుంటుందని, అధికారం ఉన్నా లేకపోయినా సిపిఐ పార్టీ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు. కొత్తగూ డెం నియోజకవర్గంఓల సిపిఐ పార్టీ మొదటి నుండి కార్మిక కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా కూనంనేని సాంబశివరావును మున్సిపల్ కౌన్సిలర్లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు చంద్రగిరి శ్రీనివాస్, వంగా వెంకట్, కృష్ణమూర్తి, క్రిస్టఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ వార్డు కౌన్సిలర్‌లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, యూసుఫ్, చారి, మాచర్ల శ్రీనివాస్, విజయ్, దుర్గ, నాయకులు గెద్దడ నగేష్, దుర్గరాశి వెంకన్న, ప్రభాకర్, ఎరకాల రామారావు, నేరేళ్ళ రమేష్, గుత్తులు శ్రీనివాస్, ముదేడ్డుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'నీట్' లీకేజీపై స్పందించరేమి?

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రణీత్, సంతోష్

ప్రజాపక్షం/హన్మకొండటౌన్: దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్రం సమగ్ర విచారణ జరుపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉట్కూరు ప్రణీత్‌గౌడ్, బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. మే 5న పరీక్ష నిర్వహించగా దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాలలో అనేక అవక తవకలు జరిగినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అనుమనాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.వారి అనుమానాలకు సజీవసాక్ష్యంగా ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అనుమానాలకు బలం చేకూర్చిందని తెలిపారు.కవున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ టెస్ట్‌ను రద్దు చేసి ఫలితాలపై కేంద్రంసమీక్షించి విద్యార్థులకు న్యాయం చేయా లని కోరారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్‌ను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా వారి మాటని పెడ చెవిన పెట్టి నిర్లక్ష్యం చేయడం ద్వారా ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరం అవుతున్నారని, కేంద్రం సమగ్ర విచారణ జరిపి పరీక్షను రద్దు చేయాలని అందువల్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ప్రణీత్,సంతోష్ డిమాండ్ చేశారు.

సమస్యలపై వాట్సాప్‌లో సంప్రదిస్తే..స్పందిస్తా

ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/వీపనగండ్ల(వనపర్తి): గ్రామాల్లో ఉం డే సమస్యలను తన మొబైల్ నంబర్ వాట్సాప్‌కు పంపిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు , కార్యకర్తలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలుమార్లు ఫోన్లు చేసిన లిఫ్ట్ చేయడం లేదని మంత్రితో వాపోయారు. తాను పలు శాఖలకు మంత్రిగా ఉండటంతో ఒక్కసారి ఫోన్ ఎత్తటం వీలు కాదని సమస్య ఏదైనా ఉంటే కాగితంపై రాసి తన వాట్సాప్ నంబర్ పంపిస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వివరించారు. ప్రతి మండలంలో నెలకు మూడుసార్లు సమస్యలను పరిష్కరించేందుకు సమీక్ష సమావేశంనిర్వహిస్తానని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజా పాలనపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీని కూడా అమలు చేస్తామన్నారు. వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల భీరయ్య, పాన్‌గల్ సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి, కిసాన్ సెల్ మండలల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామిరెడ్డి, గోపి, మహేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

జైన శాసనాన్ని కాపాడుకోవాలి

పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

అఖిలభారత ప్రాచీన ఆలయ పునరుద్ధరణ ట్రస్టు చైర్మన్ ఆర్ కె జైన్

ప్రజాపక్షం/జడ్చర్లః జడ్చర్ల పంచాయితీ కార్యాలయం, వెంకటేశ్వర ఆలయాల్లో ఉన్న క్రీ.శ.12వ శతాబ్ది శాసనాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈఓ డా.ఈమని శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. పంచాయితీ కార్యాలయంలో ఉన్న క్రీ.శ.1125 వ సంవత్సరం జనవరి 21వ తేది నాటి కళ్యాణి చాళుక్య చక్రవర్తి మూడో సోమేశ్వరుని కుమారుడు, రందూరు నాడు యువరాజైన, మూడో తైలపుడు పాలిస్తుండగా, మూల సంఘానికి చెందిన మేఘచంద్ర భట్టారకుడు వేయించిన జైన శాసనంలో గంగాపురంలోని సార్శ్వనాథ చైత్య అలయ ప్రస్తావన ఉందని, ప్రస్తుతం గంగాపురం వద్ద గల గొల్లత్తగుడి ఇటుక ఆలయమే జైన చైత్యాలమని, దాన్ని పునరుద్ధరించి, ఈ శాసనాన్ని అక్కడకు తరలించాలని అఖిల భారత ప్రాచీన ఆలయ జీర్ణోద్ధరణ ట్రస్ట్ చైర్మన్ ఆర్ కె జైన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక వెంకటేశ్వర ఆలయంలో నున్న క్రీ.శ. 1162 నాటి కందూరు చోళ వంశానిఇ చెందిన రెండో ఉదయన చెడుడు, కోడూరు స్వయంభు సోమేశ్వర నాధుని నిత్య అర్చనలకు 5 గోకర్ణ సింగ రూకలను , గంగాపురం నుంచి వచ్చే ఆదాయాన్నిదానం చేసినట్లుగా ఉందని శివనాగి రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కో చైర్మన్ ముఖేష్ కుమార్ జైన్, స్థానిక ఆలయ పూజారి, వారసత్య ప్రేమికుడు అన్స్ జైన్ పాల్గొన్నారు. ఆ శాసనం పై ఉన్న సున్నాన్ని తొలగించాలని శివనాగి రెడ్డి ఆలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

జెఇఇలో బిసి గురుకుల విద్యార్థుల హవా

ర్యాంకులు సాధించిన బి. నిఖిత, ఆర్ పల్లవి, ఎస్.నందిని

ప్రజాపక్షం / హైదరాబాద్ : ఐఐటిలో ప్రవేశం కోసం నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో బిసి గురుకుల విద్యార్థులు సత్తా చాటి ర్యాంకులు సాధించారు. ముగ్గురు విద్యార్థినులు బి. నిఖిత(267), ఆర్ పల్లవి (306), ఎస్ . నందిని (768), ముగ్గురు విద్యార్థులు కె. అఖిల్ (1667), ఎ.జగదీశ్(2360), ఎం. శివ కుమార్ (4790) ర్యాంకులు సాధించారు. అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసిన 49మంది విద్యార్థుల్లో 21 మంది అబ్బాయిలు కాగా, 28 మంది అమ్మాయిలు ఉన్నారు. వీరిలో మొత్తం ఆరుగురు విద్యార్థులు ర్యాంక్ లు సాధించి ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హత సాధించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను , అధ్యాపక సిబ్బందిని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఎఎస్, మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల విద్యాలయాల సెక్రటరీ బి. సైదులు, ఐఎఫ్ఎస్ అభినందించారు.

క్వార్టర్ల కౌన్సెలింగ్‌కు పట్టు

న్యాయంగా, పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు జరగాలి

వర్కర్ల యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో దాదాపు మూడు నెలలుగా క్వార్టర్ల కౌన్సిలింగ్ యాజమాన్యం నిర్వహించడం లేదని, మంచిగా ఉన్నాయనుకుంటున్న క్వార్టర్లు కౌన్సిలింగ్ రాకముందే దొడ్డిదారిన అలాట్మెంట్ అయి పోతున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ లేకుండా కార్వర్ ల కేటాయింపులో అనేక అక్రమాలకు,అవినీతికిఆస్కారమేర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు. క్వార్టర్ల అప్పగింత మరియు కేటాయింపులు ఒక దందాగా నడుస్తున్నాయనేది కార్మిక వర్గంలో చర్చ జరుగుతున్నదన్నారు. ఒక పద్ధతి ప్రకారం, పారదర్శకంగా కేటాయింపులు జరగాల్సిఉండగా జరగడం లేదని ఆరోపించారు. అదే విధంగా ఖాళీ చేయబడిన ప్రతి క్వార్టర్ కౌన్సిలింగ్ లిస్టులో చేర్చాల్సి ఉండగా అలా జరగడం లేదని ఆయన అన్నారు. క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని కానీ ఈ విషయంలో యాజమాన్యం విఫలమవుతున్నదని ఆరోపించారు. పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యత వహించాలని, రికమండేషన్ లకు పైరవీలకు తావు లేకుండా సీనియార్టీ కలిగిన కార్మికులకు న్యాయం జరగాలని, పై స్థాయి అధికారులు ఈ విషయమై దృష్టి సారించి క్వార్టర్ల కేటాయింపులు అంటేనే కాసుల దందా అనే ఆరోపణలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన కార్మికులను గ్రాట్యుటీ చెల్లింపు ఆలస్యం చేసి మనోవేదనకు గురి చేయొద్దని కోరారు.

10గంటలకే గేట్లు మూత

జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు జిల్లాలోని గ్రూప్ 1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి, రూట్ లలో ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామన్నారు.సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.అధికారులకు సూచనలు చేశారు. డిఎస్‌పి చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రఘుపతి, ఎస్ఐ మాధుకర్ ఉన్నారు.

మోదీ కొలువు

(మొదటి పేజీ తరువాయి)

హర్దీప్ సింగ్ పూరి (బిజెపి), మన్‌సుఖ్ మాండవియా (బిజెపి), జి కిషన్ రెడ్డి (బిజెపి), చిరాగ్ పాశ్వాన్ (ఎల్‌జెపి రామ్ విలాస్).

సహాయ మంత్రులు (స్వతంత్ర బాధ్యత)

రావ్ ఇంద్రజిత్ సింగ్, డా. జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంత్ చౌదరి, ప్రతాపరావు జాదవ్.

సహాయ మంత్రులు

జితిన్ ప్రసాద, శ్రీపాద్ యస్సో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అథవాలే, రామ్‌నాథ్ ఠాకూర్, నిత్యానంద రాయ్, అనుప్రియా పటేల్, వి సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్‌పి సింగ్ బఘేల్, శోభా కరంధ్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బి ఎల్ వర్మ, శంతను ఠాకూర్, సురేష్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తమ్టా, బండి సంజయ్ కుమార్, కమలేష్ పాశ్వాన్, భగీరథ్ చౌదరి, రణ్‌వీత్ సింగ్, సతీష్ దూబే, సంజయ్ సేథ్, దుర్గా దాస్ యుకే, రక్షా ఖడ్సే, సుకాంత మజుందార్, సావిత్రి ఠాకూర్, తోఖాన్ సాహు, రాజ్ భూషణ్ చౌదరి.

ముఖ్యఅతిథులగా విదేశాధినేతలు!

దక్షిణాసియా సహకార సమాఖ్యసార్క్ సభ్య దేశాల నాయకులు మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని ప్రచండ, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జు, మారిషస్ ప్రధాని పర్వింద్ కుమార్ జుగ్నౌథ్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోగ్బే, షీచెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫిఫ్ మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.

చంద్రబాబు, పవన్ కూడా!

ప్రమాణ స్వీకారానికి అతిరథ మహారథులు కూడా హాజరయ్యారు. బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జేడీయూ అధినేత, బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఎన్సీపీ అధ్యక్షుడు, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కూడా పాల్గొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల గవర్నర్లు కూడా తరలివచ్చారు.

వెంకయ్య, ఖర్గే హాజరు

మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత హోదాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ప్రముఖ పారి శ్రామిక వేత్త ముకేశ్ అంబానీ, ఆయన కుమారుడు అనంత్ అంబానీ వచ్చారు. బాలీవుడ్ నటులు షారూక్ ఖాన్, అక్షయఖాన్ కూడాహాజరయ్యారు. నటుడు విక్రాంత్ మస్సే, నిర్మాత రాజ్‌కుమార్ హిరాణి, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అందరికీ ప్రధానిమోదీ తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటిపనిఅప్పగించినా ఎంతో అణకువగా పనిచేయాలని ప్రధాని సూచించారు. అణకువగా ఉండేవారినే సామాన్య ప్రజలు ప్రేమిస్తారని ఆయన చెప్పారు. విశ్వయనీయత, పారదర్శకత విషయంలో రాజీ పడొద్దని హితవు పలికారు. మనపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అందుకు తగ్గట్టుగా అందరూ పని చే యాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ఎంపీలందరినీ గౌరవించాలని కోరారు. వాళ్లు కూడా ప్రజలు ఎన్నుకున్నవారేనని గుర్తుపెట్టుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. ప్రభుత్వఉద్యోగాలు,అధికారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని కోరారు. బృంద స్ఫూర్తిగా బృందంగా కలిసి పనిచేయాలని సూచించారు.

ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

మూసివేశారు. ప్రతి కేంద్రం వద్ద భారీ బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పరీక్ష కేంద్రాల వద్ద కొందరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో లోపలికి అనుమతించలేదు. దీంతో వారు నిరాశతో వెనుదిరిగారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఏర్పాటు చేసిన కేంద్రానికి పలువురు అభ్యర్థులు ఆలస్యంగా కేంద్రానికి రాగా వారిని లోపలికి అనుమతించ లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆలస్యంగా వచ్చివారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ బృందంతో పాటు 3 నుంచి 5 కేంద్రాలకు ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు నిబంధనలు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా సాగింది. అయితే పరీక్షలో తెలంగాణ ఉద్యమానికి సంబంధించి ప్రశ్నలు అడగలేదని కొందరు అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా స్థాయి అధికార యంత్రంగా ముఖ్యపాత్ర పోషించిందని ప్రశంసించింది. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తునునిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించడం పట్ల టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి డాక్టర్ ఇ.నవీన్ నికోలాస్ అభినంధించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

నైరుతి రుతుపవనాలతో రైతుల్లో ఆనందం

గత రెండు రోజులుగా చిరుజల్లులు .. విత్తనాల పనుల్లో బిజీబిజీ

ప్రజాపక్షం/షాబాద్ : నైరుతి రుతుపవనాలు సకాలంలో వచ్చిన కారణంగా గత రెండు రోజులుగా చిరు జల్లులు కురుస్తున్నాయి. దీంతో షాబాద్ మండలంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలం పనులకు ఉపక్రమించారు. జూన్ మాసంలో విత్తనాలు నాటేందుకు అదునుగా ఉన్న మృగశిర కార్తిలో విత్త నాలు నాటితే పంటలు బాగ పండుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతులు అత్యధికంగా పత్తి, మొక్క జోన్న, కంది పంటలను సాగు చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారుల సహకారంతో సరైన సమయంలో విత్తనాలు నాటుతున్నామని రైతులు పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేందుకు అధికారులు కూడా సహకరించాలన్నారు.

నేడు ప్రజావాణి

ప్రజాపక్షం/హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగియడంతో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కమిషనర్ అమ్రపాలి కాట తెలిపారు. ఈ ప్రజావాణి సందర్భంగా ప్రధాన కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు నేరుగా ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా 04023222182 నెంబర్‌కు నగర వాసులు తమ సమస్యలను తెలుపవచ్చు అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో కూడా జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కమిషనర్ సూచించారు. ప్రతీ సోమవారం యథావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని, ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలకు సహకరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

అపూర్వ అత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/యాచారంః యాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001/02 సంత్సరంలోచదువుకున్న పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డేన్‌లో జరిగింది.. అప్పుడు చదువుకున్న పూర్వ విద్యార్థులందరు కొన్ని సంవత్సరాల తర్వాత ఒక చోట చేరి చిన్న నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని అత్మీయతను పంచుకున్నారు. వారి స్థితి గతులను ఒకరికి ఒకరు పంచుకున్నారు. వారి కుటుంబ సభ్యుల వివరాలను అనందంగా పంచుకున్నారు. అప్పుడు చదువు చెప్పిన వారిని పిలిచి సత్కరించారు.



యాచారంః మండల పరిధిలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన 1993/94 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం కర్మన్‌ఘట్ లోని సంధూర హోటల్‌లో ఘనంగా జరిగింది. దాదాపై 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్నప్పటి జ్ఞాపకాలను నేమరు వేసున్నారు. అప్పుడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అంకని ఈశ్వర్, బి. వెంకటేశ్వర్లు, వె. అంజనేయులు,ఎస్ రాజేశ్,ఎ. రాజీరెడ్డి, యశోధ, ప్రతిభ, శ్రీమనారాయణ , ఎంఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి పరిరక్షణ కోసం సదస్సు

ప్రజాపక్షం/యాచారంః ఉపాధి హమీ చట్ట ం రక్షణ కోసం సోమవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని వ్యవకాస రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య తెలిపా రు.అదివారం యాచారం మండల కేంద్రం లో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సదస్సుకు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హజరౌతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హమీ పథకంలో అనేక మార్పులు చేసిందని అన్నారు.నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి హమీ చట్టాన్ని దూరం చేయడానికి చూస్తుందని అన్నా రు. పోమ్మన లేక పోగ పెడ్తుందని అన్నారు. పాత పద్ధతిలో ఉన్న అవకాశాలు కూలీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు రోజుకు600రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తో బాటు ఇతర ప్రముఖులు హజరౌతున్నారని అన్నారు.

ఒక్కటైన వికలాంగుల ప్రేమజంట

ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన జాల మహేశ్ (అం ధత్వ వికలాంగుడు) మంచాలగ్రామానికి చెందిన మలుగు మంగమ్మ (శారీరక వికలాంగురాలు) ఇద్దరు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఆశ్ర యం కోసం మేడిపల్లి గ్రామంలోని గ్రీన్ ఫార్మాసిటి పోలీస్టేషన్‌ను అశ్రయించారు. వారికి పోలీసులు అండగా నిలిచారు.పోలీస్‌స్టేషన్‌లో దండలు మార్చుకున్నారు. ఇరు గ్రామాల పెద్దమనుషులు సైతం విరి పెండ్లిని అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు, పి.బాషు, శ్రీనివాస్‌రెడ్డి, విహెచ్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు చిట్టి రాజు,జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య, మండల అధ్యక్షులు సలీం తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్‌లో యువకుడు అదృశ్యం

ప్రజాపక్షం/కొత్తూరు: యువకుడు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దాపూర్ గ్రామానికి చెందిన గుండెమోని గోపాల్ (30) అనే యువకుడు జూన్ 1వ తేది నుండి కనిపించడం లేదని తండ్రి గుండెమోని లింగయ్య తెలిపారు. తాను పనుల నిమిత్తం మరోక గ్రామానికి వెళ్ళి వచ్చే సరికి ఇంట్లో గోపాల్ లేదని, గ్రామంతోపాటు కుటుంబ సభ్యుల ఇళ్ళల్లో, మహబూబ్‌నగర్‌లో సైతం వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని వివరించారు. దాంతో ఆదివారం కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర మంత్రులు, ఎంపిలకు సన్మానం

ప్రజాపక్షం/ హయత్‌నగర్ : ఇటీవల బిజెపి నుండి ఎంపిలుగా గెలుపొంది, మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డి,బండి సంజయ్‌ల తోపాటు ఈటల రాజేందర్‌లను ఆ పార్టీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి సన్మానించారు.ఢిల్లీలోవారినినరసింహారెడ్డి కలుసుకున్నారు. బిజెపి కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి,కొంతం దీపిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం రవీందర్‌రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు కూడా ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ప్రజాపక్షం/హయత్‌నగర్: సిఎంరిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎంఎల్ఎ సుదీర్‌రెడ్డి అన్నారు. బాధితురాలి భర్త రామకృష్ణకి 1,50,000 రూపాయల ఎల్.ఒసి శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి అందజేశారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వీ.వీ.నగర్‌లో నివాసం ఉంటున్న చంద్రవతి కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. వారి కుటుంబసభ్యులు శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని సంప్రదించారు. సుదీర్‌రెడ్డి అట్టి ఆపరేషన్‌కు కావలసిన డబ్బు కోసం ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేశారు. వారికి 1,50,000 ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరైంది.సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సి ఎం .సహాయనిధి దోహదపడుతుందన్నారు. మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,ఆనంతుల రాజిరెడ్డి, ఛాతిరి మధు, సాగర్ పాల్గొన్నారు.

వరద ముంపు నివారణే లక్ష్యం

542 అత్యవసర వర్షాకాల బృందాల ఏర్పాటు

ప్రజాపక్షం/హైదరాబాద్ : వర్షాకాలంలో వరదనీరు నిలిచే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సమస్యలుపరిష్కరించేందుకుమహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి)చర్యలుకుశ్రీకారం చుట్టింది. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రత్యేక అత్యవసర బృందాలను ఏర్పాటు చేసింది. వర్షాలు కురిసినప్పుడు నగర వ్యాప్తంగావరదనీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు మ్యాన్‌హోళ్లు, డ్రెయిన్‌ల ద్వారా సాఫిగా ప్రవహంసాగేలాఈ బృందాలు చర్యలు తీసుకుంటాయి. వర్షాకాలంలో జిహెచ్ఎంసి ముందస్తుగా వర్షాకాల ప్రణాళికను సిద్ధం చేసి, అమలు చేస్తోందని అధికారులు చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో వర్షాకాల ప్రణాళికను అమలు చేస్తామన్నారు. నీరునిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ వరద నివారణ కోసం ఈ ప్రత్యేక బృందాలు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకుంటాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్షాకాలంలో నగరంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలోఅగ్నిమాపక శాఖ, జలమండలి, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టనున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో వరదల నివారణ, విద్యుత్, రవాణాలో అంతరాయం లేకుండాచర్యలు తీసుకోనున్నారు. నగర వ్యాప్తంగా 534మాన్సూన్ అత్యవసర బృందాలను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసింది. అన్ని శాఖలతో కలిపి మొత్తం మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను 534 ఏర్పాటు చేశారు.అందులో మొబైల్ 157, స్టాటిక్ 242 బృందాలు, సిఆర్ఎంపి రోడ్‌లపై 29, డిఆర్ఎఫ్ 30బృందాలు, పోలీస్‌శాఖ 13 బృందాలు, విద్యుత్ శాఖ 41, జలమండలి 22 బృందాలు ఏర్పాటు చేశారు.

నీరునిలిచే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాలు..

నగర వ్యాప్తంగా 125 నీరునిలిచే ప్రాంతాలను ఉండగా, వాటిలో కొన్ని ప్రాంతాలలో దశలవారీగా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారు. ప్రస్తుతం 32 ప్రాంతాల్లో నీరు నిలిచే ప్రాంతాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వాటిని కూడా వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా సమస్యలు పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామన్నారు. నాలాలో ప్రజలు చెత్త, వ్యర్థాలు వేయకుండా సహకరించాలని జిహెచ్ఎంసి అధికారులు కోరారు. వర్షాలు కురిసిన సందర్భంగా నీరు నిలిచే ప్రాంతాల వద్ద డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నీరు నిలిచే ప్రాంతాల దగ్గర వరదనీరు త్వరగా వెళ్లేందుకు ఎక్కువ నీరు నిల్వ చేసే సంపులను పెద్దగా చేపట్టేందుక చర్యలు తీసుకున్నామన్నారు. వరదనీరు తొలగింపునకు ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. వర్షం కురిసినప్పుడు ఐటీ కంపెనీల సిబ్బందిని ఒకే సమయంలో పంపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర కంపెనీలు, కార్యాలయాలు కూడా పలు జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని ప్రజలు కూడా అత్యవరమనుకుంటేనే బయటకు రావాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు. డ్రైనేజి మ్యాన్‌హోళ్లు తీయవద్దని, తెరచిన మ్యాన్‌హోళ్లను బయట పెట్టకుండా వెంటనే మూసివేయాలని సూచించారు. వర్షకాలంలో ప్రజలకు వరద సమస్యలు ఎదురైనప్పుడు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్ 040 21 11 11 11 ఫోన్ చేయాలని సూచించారు.

డేటా చోరీకి పాల్పడ్డ హ్యాకర్ అరెస్టు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు డిజిపి రవిగుప్తా వెల్లడించారు. వెబ్ సైట్ హ్యాకింగ్ కేసులో నిందితుడిని గుర్తించి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులను ఆయనఅభినందించారు. నిందితుడు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీకి చెందిన జతీన్ కుమార్ (20)గా గుర్తించారు. ప్రస్తుతం ఇతను నోయిడాలో ఉంటూ హ్యాకింగ్‌కు పాల్పడ్డాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగంలోని 'హాక్ ఐ' అప్లికేషన్ డేటాను నిందితులు చోరీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసింది. హాక్ ఐ అప్లికేషన్ డేటా చోరీకి గురైందని తెలియగానే సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హుటాహుటీనా ఢిల్లీకి వెళ్లి అధునాతన సాధనాలను ఉపయోగించి నిందితుడిని గుర్తించి పట్టుకున్నట్లు డిజిపి వెల్లడించారు. చోరీ చేయబడిన డేటాను కోట్ల రూపాయలకు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. నిందితుడిని ఢిల్లీలో గుర్తించడానికి సోషల్ ఇంజనీరింగ్ పద్ధతులను ఉపయోగించారని డిజిపి రవి గుప్త అన్నారు. శనివారం అరెస్టు చేసిన హ్యాకర్ను ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు రవి గుప్త తెలిపారు. ఇతగాడికి పాత నేర చరిత్ర ఉందని పేర్కొన్నారు. న్యూ ఢిల్లీలోని స్పెషల్ సెల్ ద్వారక పోలీసు స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో గత ఏడాది అరెస్టు చేశారని తెలిపారు. గత ఏడాది నిందితుడు ఆధార్ కార్డులకు సంబంధించిన డేటా మరియు ఇతర ఏజెన్సీలకు సంబంధించిన క్లిష్టమైన సమాచారాన్ని కూడా లీక్ చేశారని డిజిపి చెప్పారు. ఈ కేసులో ఇతనితో పాటు మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా అనే విషయంపై ఆరా తీస్తున్నామన్నారు. ఏ వినియోగదారుడికి సంబంధించిన సున్నితమైన, ఆర్థిక డేటా లీక్ కాలేదని ఆయన తెలిపారు. హాక్ ఐ మొబైల్ అప్లికేషన్ డేటా రిపోజిటరీలో భాగంగా మొబైల్ నంబర్లు, చిరునామాలు మరియు ఇమెయిల్ వంటి వినియోగదారు సమాచారం మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. ఈ కేసును చేధించడంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఎస్పీలు భాస్కరన్, విశ్వజిత్ కంపాటి, కెవిఎం ప్రసాద్, డి.ఎస్.పిలు ఎ.సంపత్, ఆశిష్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మరియు హెడ్ కానిస్టేబుల్ సురేష్లను డిజిపి రవి గుప్త అభినందించారు.

ఉపాధి సమస్యలు పరిష్కరించరేమి?

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అంజయ్య

ప్రజాపక్షం/షాద్‌నగర్:ఉపాధి హామీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు జె.అంజయ్య డిమాండ్ చేశారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణం లోని పెన్షనర్స్ భవనంలో ఉపాధి హామీ పథకంలో నెలకొన్న సమస్యలుపరిష్కార మార్గాలు అనే అంశంపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వివిధ రకాలుగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. నరేంద్రమోదీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించకపోవడం, పనికి తగిన వేతనాలు ఇవ్వకపోవడం వంటి పరిస్థితుల్లో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కూలీలకు పనిముట్లు ఇవ్వకపోవడమే కాకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, నిరుపేదలకు కడుపు నింపుతున్న ఈ పథకాన్ని తొలగించేందుకు కుట్రలు చేయడం సరికాదని అన్నారు. ప్రణాళిక బద్ధంగా ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ రిటైర్డ్ అసిస్టెంట్ పిడి సామెల్, రాష్ట్ర సంఘవ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలకొండ కాంతయ్య, ఎన్.బాల మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకులు జంగయ్య, ఫిల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా మాజీ నాయకులు వెంకటేష్ వ్యాకాస, డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు ఎం.కృష్ణ, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల వల్లే.. ప్రాంతాల అభివృద్ధి

4.9కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి రూ.45కోట్లు

శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: రహదారుల నిర్మాణాలతోనే ప్రాంతాలు అభివృద్ధి సాధించే అవకాశాలు ఉంటాయని, అందులో భాగంగానే 4.9కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి రూ.45కోట్లు వెచ్చించినట్లు షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం పట్టణం నుండి అన్నారం బైపాస్ రహదారి వరకు నిర్మించనున్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేయడంతోపాటు కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి, డిఈ రవీందర్, ఏఈ రాజశేఖర్‌లను అభినందించడంతోపాటు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రణాళిక బద్ధంగా నిర్మించాలని, నాణ్యత లోపాలు ఉంటే సహించేది లేదని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం ప్రజల చిరకాల కోరిక అని, ఎన్ని అవాంతరాలు వచ్చిన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. షాద్‌నగర్ చౌరస్తా నుండి అన్నారం బైపాస్ వరకు నాలుగు లైన్ల రహదారితోపాటు కొత్తూరులో అరకిలో మీటర్ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. షాద్‌నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజలందరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బాబర్‌ఖాన్, మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణవేణి, సర్వర్‌పాషా, నేతలు చెంతి తిరుపతిరెడ్డి, జమ్మద్‌ఖాన్, రాజేందర్‌రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, యాదగిరి యాదవ్, శ్రీశైలం, విజయ్‌కుమార్, అప్పి, నల్లమోని శ్రీధర్, కొప్పునూరి ప్రవీణ్, నరేష్, లింగారెడ్డిగూడ అశోక్, సురేష్, అజ్మత్‌బాబాలు ఉన్నారు.

ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరు

ప్రజాపక్షం/షాబాద్:ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ యాలాల్ మహేశ్వర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 6 సంవత్సరాలుగా ఉద్యమకారుల ఐక్యత, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారి కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీ 250 గజాల ఇంటి స్థలంను ఇచ్చేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఉద్యమకారులమని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు ప్రభుత్వాన్ని తప్పు తోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న వారిని గుర్తించేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యమకారుల వేధికగా నూతన కమిటి వేసి నిజంగా నిజయితీగా ఉద్యమంలో పాల్గొన్న వారికి తప్పకుండ 250 గజాలు వచ్చేవిధంగా చూ స్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వారిని గుర్తించని బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండ పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హమీని వెంటనే అమలు చేయాలని తెలిపారు.

టీచర్లకు బదిలీ, పదోన్నతులు కల్పించాలి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీలు, పదోన్నతులు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు లేకపోవడం అన్యాయమని ఎస్ టి యుటిఎస్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అన్నారు. సంఘం 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎస్ టియు భవన్‌లో సంఘం పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అధికారులు చేసిన తప్పిదానికి ఉపాధ్యాయులు బలి అవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి మగ్దూం మొయినుద్దీన్1947లో ఏర్పా టు చేసిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అన్నారు. అప్పటినుండి హక్కులకోసం పోరాడుతూ మొదటగా పిఆర్సి, డిఎ, పెన్షన్ లను సాధించి పెట్టిన సంఘం ఎస్ టియు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి మాట్లాడారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎవి సుధాకర్,కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రావు, ఎఐ ఎస్.టి ఎఫ్ నాయకులు పరమేష,భాస్కర్,జిల్లానాయకులు రాజ మల్లయ్య, జగన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులున్నారు.

వికలాంగులకు ఇచ్చిన హమీని సత్వరమే నెరవేర్చండి

విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ

ప్రజాపక్షం/యాచారం : కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హమీని తక్షణమే నిలబెట్టుకొవాలని విహెచ్‌పియస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి డిమాండ్ చేశారు. అదివారం యాచారం మండల కేంద్రంలోని వికలాంగుల భవనంలో విహెచ్‌పియస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అమే ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఎన్నికల సమయంలో సకాలంలో పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వాలు ఎన్నికలు అయి పోగానే వికలాంగులను విస్మరించారని అన్నారు. 9 వ తేది దాటిన నేటికి పెన్షన్ రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వికలాంగులకు 4 వేల నుండి 6 వేలకు, వృద్ధులు, వింతతువులకు. ఒంటరి మహిళలకు 2 వేల నుండి 4 వేల వరకు పెంచుతామని చెప్పింది.తక్షణమే అమలు చేయాలని కొరారు.అదేవిధంగాఆర్టీసి బస్సులలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్నారు. వికలాంగులకు అన్ని విధాలా సహయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 22న కడ్తాల్ మండలంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. త్వరలో మంద కృష్ణ మాదిగా అధ్వర్యంలో జరుగబోయే పోరాటానికి వికలాంగులు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య,జిల్లాఅధికారప్రతినిధి యాచారం జంగయ్య, ఇబ్రహింపట్నం నియోజకవర్గం అధ్యక్షులు మద్దెల బాల్‌రాజ్,మండల అధ్యక్షులు మహ్మద్ సలీం, ఎమ్మార్పియస్ మండల ఇన్‌చార్జి మూలీ మహెశ్,సినియర్ నాయకులు జోగు అంజయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్1కు 75.01 శాతం మంది హాజరు

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్ పి ఎస్ సి) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ కె.శశాంక తనిఖీ చేశారు.అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సంజయ్ గాంధీ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు,బాలాపూర్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి పరీక్ష నిర్వహణతీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు,సిబ్బంది పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగానేనిర్ణీతసమయంలోప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా..? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయోమెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్ లతో,బయోమెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు.ఎ.ఎన్.ఎంబృందాలపై ఆరా తీశారు.కలెక్టర్ వివిధ పరీక్షా కేంద

కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాపక్షం/అచ్చంపేట : అచ్చంపేట మున్సిపాలిటిలో 2వవార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఇటీ వల ఎంపి ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఘర్షణలో జైలు కు వెళ్లొచ్చిన నిర్మల బాల్‌రాజు మంత్రి జూపల్లికృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అచ్చంపేట మున్సిపల్‌చైర్మన్ అవి శ్వాసతీర్మానం 12న నిర్వహించనున్నారు. అవిశ్వాసానికి 2వ వార్డుకౌన్సిలర్ కీలకం కానున్నది.

ప్రేమికుల ఆత్మహత్య

ప్రజాపక్షం/అచ్చంపేట : పెద్దలు మందలించారని ప్రేమించుకొని పెళ్లిచేసుకున్న ఓ జంట ఆత్మహత్యచేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బల్మూర్ మండలం జిన్నుకుంట గ్రామానికి చెందిన పోలేభాను మతి, ఎం.మహేష్ ఇరువురు గతంలో ప్రేమించుకున్నారు. అమ్మాయిమైనర్ అని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు మేరకు మహేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం అతనికి జైలుశిక్ష విధించారు. జైలుశిక్ష అనుభవించిన అనంతరం ప్రేమికుడు మహేష్ బయటకు వచ్చి అమ్మాయికి మైనార్టీ తీరడంతో వారిద్దరూ ఇష్టపడి గత సంవత్సరం అదే గ్రామంలో పెళ్లిచేసుకున్నారు. ఇటీవల వారి ఇద్దరిని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికిగురై మహేష్ పొలంలో ఇద్దరు కలిసి చెట్టుకు ఉరి వేసుకున్నారు. విషయం తెలుసుకున్న అమ్మాయితల్లి ఎల్లమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈవిషయంపై బల్మూర్ ఎఎస్ఐ రేణయ్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాపక్షం/కల్వకుర్తి : మండలపరిధిలోని సంజాపూర్ గ్రామానికిచెందిన దొడ్లశ్రీహరి ప్రమాదవశాత్తూ కొన్ని రోజులక్రితం మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిలు విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.8వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దశదినకర్మలో మంత్రి జూపల్లి

ప్రజాపక్షం/వీపనగండ్ల : మండల పరిధిలోని వల్లభాపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నారాయణరెడ్డి మాతృమూర్తి రావుల బాలమ్మ గత పదిరోజుల క్రితం మృతి చెందడంతో ఆదివారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రావుల బాలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రావుల బాలమ్మ కుమారులు నారా యణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి జూ పల్లి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల భీరయ్య, పాస్‌గల్ మాజీ జడ్పిటిసి రవి, పాస్‌గల్ సింగిల్ విండో మాజీ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు ఎత్తం కృష్ణయ్య, రఘునాథ్ రెడ్డి, రామిరెడ్డి, చక్ర వెంకటేష్ , గోపి, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజయ్య, రాజు ఉన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రజాపక్షం/పెబ్బేరు పెబ్బేరు మండల కేంద్రంలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీరంగాపూర్ మండలల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్‌రెడ్డి కుమార్తెల పుట్టు చీర కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ , జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ , మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ , మండల నాయకులు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్ అశ్విని , సత్యనారాయణ, పెద్దమందడి , ఎంపీపీ రఘు, మండలం నాయకులు దయాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, రాంచంద్రరెడ్డి, శ్రీరంగాపురూ నాయకులు శ్రీహరి, యాపర్ల రాంరెడ్డి, ఎల్లారెడ్డి, సునీల్ కుమార్ , వినయ్ , తాడికొండా కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో కార్పొరేటర్ శ్రవణ్



ప్రజాపక్షం/మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లోని బలరాంనగర్ ప్రాంతంలో మహారాణా ప్రతాప్ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కమార్ రాజ్‌పుత్ సమాజ్ ఆధ్వర్యంలో రాణాప్రతాప్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్‌సింగ్, సురేష్‌సింగ్, గోపాల్‌సింగ్, శశిరాణి, మాధురి, కౌసల్య బాయి, ఉదయ్ సింగ్, మహవీర్‌సింగ్, బాబు సింగ్, రామకృష్ణ, రామ్ లకన్‌సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇళ్లలోనే చెరువుల నిర్మాణంపై ఆసక్తి

ఈ నయా ట్రెండుకు ఆదరణ
సహజ సౌందర్యానికి కేరాఫ్ అడ్రస్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉన్నత స్థాయి నివాసాలలో అందంగా చెరువులను నిర్మించే నయా ట్రెండుకు అంతకంతా ప్రాధాన్యత పెరుగుతోందని ఆక్వా స్టూడియో ఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్ తెలిపారు. విల్లాలలో ఈ చెరువులు పరిసరాలకు ప్రశాంతతను చేకూరుస్తున్నాయని తెలిపారు. చెరువులు సౌందర్యం, వినోదం, పర్యావరణంతో పాటు ఆస్తి విలువను పెంచుతుందన్నారు. చెరువులు అందమైన పరిసరాలు, ప్రశాంతత, సామరస్య భావాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం యాంత్రిక జీవన విధానంతో పెరుగుతున్న ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఇది సరైన ప్రదేశం అవుతుందన్నారు. నీరు పక్షులు, సీతాకోక చిలుకలు, ఇతర జంతుజాలాన్ని ఆకర్షించడమేకాకుండ ఇది ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఏర్పడుతుందన్నారు.చెరువులు వేడి వాతావరణంలో గాలిని చల్లబరచడం, తేమను జోడించడం ద్వారా వాతావరణాన్ని నియంత్రించడంలో సైతం హాయపడతాయని తెలిపారు. అందుకే విలాసవంతమైన భవనాల్లో చెరువుల నిర్మాణం ఓ భాగంగా మారుతోందని ఆయన వెల్లడించారు. చెరువుల కనీస పరిమాణం 100 చదరపు అడుగులు కాగా, విశాలమైన చెరువు కోసం1000 నుంచి 2,500 చదరపు అడుగులు అవసరమన్నారు. చెరువును నిర్మించడానికి అయ్యే ఖర్చు పరిమాణం, డిజైన్ బట్టి చిన్న చెరువులకు రూ. 3 లక్షల వరకు,పెద్ద, మరింత విస్తృతమైన డిజైన్లకు రూ. 25 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. చెరువు పరిమాణం, చేపల సంఖ్య, ఇతర సామాగ్రి ఆధారంగా అదనపు నెలవారీ నిర్వహణ ఖర్చు సైతం వేలల్లోనే ఉంటుందన్నారు. అయితే ఇందుకు ఏమాత్రం వెనకడడం లేదని అనేక మంది ఇంటి నిర్మాణంతో పాటు చెరువుల ఏర్పాటుకు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.

బస్సుపై ఉగ్రవాదుల కాల్పులు

9 మంది మృతి.. 33 మందికి గాయాలు

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లాలో ఆదివారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 9మంది యాత్రికులు మృతి చెందగా, 33 మంది గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీనితో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. రియాసి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) మొహితా శర్మను ఉటంకిస్తూ పిటిఐ ఇచ్చిన సమాచారం మేరకు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాత్రికులు 53 మంది ప్రయాణికుల సామర్థ్యంగల బస్సులో తీర్థయాత్రలకు బయలుదేరారు. శివ్ ఖోరీ ఆలయం నుంచి కత్రాలోని మాతా వైష్ణోదేవి ఆలయానికి వెళుతుండగా,తెర్యాథ్ గ్రామం, పొనీ ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సమాచారం అదుకున్న వెంటనే బలగాలు ఆ ప్రాంతానికి చేరుకొని, గాలింపు చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి, చికిత్స జరిపిస్తున్నారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉగ్రవాదుల దాడి గురించి ప్రత్యక్ష సాక్షులు చెప్పారని పేర్కొన్న ఎస్ఎస్‌పి, నిందితుల కోసం గాలిస్తున్నామని అన్నారు.

పేటలో ఘోర రోడ్డుప్రమాదం

ప్రమాదంలో నలుగురు వ్యక్తుల మృతి

ప్రజాపక్షం/సదాశివపేట : సదాశివపేటలో లారీ ట్యాంకరు–కారు ఢీకొని నలుగురు వ్యక్తులు మృతి చెందిన ఘటన ఘటన సశివపేట ఎన్‌హెచ్ 65నందికంది గ్రామ మెయిన్ రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేట ఎన్‌హెచ్65 నందికంది గ్రామ మెయిన్ రోడ్డుపై హైదరాబాద్ నుంచి వస్తున్న అయిల్ ట్యాంకరు ఎం04–8801 హైదరాబాద్ వైపు వెళ్తున్నలారీ జిఎన్52ఎఫ్ 8496, కెఎ35ఎన్ 6126 నెం. గల కారును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అవ్వగా, ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు.

కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు
మంత్రి పొన్నం శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లకు రాష్ట్ర రవాణా బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సఖ్యత లేకపోవడంతో రాష్ట్రంలో అభివృద్ధి నోచు కోలేదు దని, తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పూర్తి సఖ్యతతో వ్యవ హరించడం ద్వారా అన్ని రకాల నిధులు తెచ్చుకోవాలని ఆలోచనతో ఉందని, అందుకు రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులుగా రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా విభజన చట్టంలోని అన్ని హామీలను నెరవేర్చి అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్‌పి గైక్వాడ్‌వైభవ్‌రఘునాథ్‌లు జిల్లాలోని పలు సెంటర్లను స్వయంగా సందర్శించి పర్య వేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షాకేంద్రాల వద్ద పటిష్టభద్రత ఏర్పాటుచేశామని పరీక్షకేంద్రాలవద్ద ఇన్‌స్పెక్టర్‌స్థాయి అధికారి, రూట్‌లలో ఎస్ఐస్థాయి అధి కారిని నియమించామన్నారు. జిల్లాలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 18కేంద్రాల్లో 5221మంది అభ్యర్థులకు గాను 4184మంది అభ్యర్థులు హాజరయ్యారు. నేటిపరీక్షకు 1037మంది గైర్హాజరయ్యారని తెలిపారు. 2657మంది పురుష అభ్యర్థులు, 1527మంది మహిళా అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 621మంది పురుష అభ్యర్థులు, 416 మంది మహిళా అభ్యర్థులు నేటి గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు గైర్హాజరయ్యారు. ఉదయం 10గంటలకు ప్రారంభమైన ఈపరీక్షకు గాను అభ్యర్థులు అధికారుల సూచనల మేరకు 9గంటలకే పరీ క్ష కేంద్రానికి హాజరయ్యారు. ముఖ్యంగా బయోమెట్రిక్ హాజరు నిబంధన అమల్లో ఉండటంతో అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరు కున్నారు. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశా లలోని కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఓఎంఆర్‌షీట్ల పంపిణీ తదితర సౌకర్యాలను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ డిఎస్‌పి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

అడ్డూ అదుపు లేకుండా మొరం''తోడే''ళ్ళు

స్మశాన వాటిక వెనకాల తవ్వకాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా...? లేవా...? హరితహారంలో పెట్టిన మొక్కలను తొలగించి మరి తవ్వకాలు...?

ప్రజాపక్షం/నవాబుపేట: మండల పరిధిలోని నారెగూడ గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక వెనక సుమారు ఎకర ప్రభుత్వ భూమిలో ఎనిమిది ఫీట్ల లోతుతో అక్రమంగా మొరం తవ్వకాలు జరిపారని స్మశాన వాటికకు దగ్గర ఉన్న ఆయా గ్రామాల రైతులు తెలిపారు. కొంతమంది తెలిపిన వివరాల ప్రకారం నారెగూడ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్మశాన వాటికకు హరితహారం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలములో స్మశాన వాటికకు అనుకొని కొంతమంది అక్రమంగా మోరం వారి ఇష్టానుసారంగా తొవ్వి ఈ స్థలం నుంచి తీ సుకు వెళ్లడం జరిగిందన్నారు. ఇది తీసుకెళ్లిన మట్టిని దేనికి ఉపయోగించుకున్నారు. అమ్ము కున్నారా...?వారి కాంట్రాక్ట్ అవసరాలకు వాడుకున్నారా...? తెలియదు కానీ ఈ ప్రభుత్వ స్థలాన్ని ఎవరికి తెలియకుండా కొన్నినెలలుగా త్రవ్వకాలు జరపడం ఎంత విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ త్రవ్వకాలకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చారా...? ఇవ్వలేదా...? వారికి తెలియాదు కానీ ఇంత తవ్వకాలు జరిపిన అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు మౌనం వహించారు అనే విషయంపై సందిగ్ధం ఏర్పడిందన్నారు.ఏ ప్రాంతంలో ఏమి జరిగిందో తెలిసే ఈ పరిస్థితులలో ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారా...? లేక ఈ మైనింగ్ వెనకాల ప్రజాప్రతినిధుల హస్తం ఉందా...?దీని వెనకాల ప్రభుత్వ అధి కారులు ఉన్నారా...? అనే కోణంలో అనుమానాలు వస్తున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన పాలకులు అధికారులు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారా అనే కోణంలో కూడా ఒకసారి ఆలోచించి ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వం హరితహారం పథకం కింద చెట్లను నాటితే ఈ స్మశాన వాటిక యందు ఉన్న హరితహారంలో సుమారుగా 10 గుంటల భూమిలో ఉన్న మొక్కలను తొలగించి ఈ విధంగా మట్టిని తొవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్మశాన వాటికకు ఉన్న ఫన్సింగ్ తొలగించి కడీలని ఒకచోట సమకూర్చి ఇంత పకడ్బందీగా దర్జాగా మట్టిని తరలిస్తుంటే ఇంత తంగము నడుస్తున్న అధికారులు దీనిలో ఎవరైనా భాగస్తులు ఉండి కిందిస్థాయి అధికారులను బెదిరించి ఈ తతంగం నడిపించారా? అని అనుమానాలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అడిగితే ఇందులో నా ప్రమేయం ఏమీ లేదని ఈ సంఘటన నాకు తెలియకుండానే జరిగిందని బదులు జవాబు ఇస్తున్నారని ప్రజలు అంటున్నారు. లక్షల్లో వచ్చిన డబ్బు ఎక్కడ సమకూర్చబడింది...? దీని వెనక అసలు సూత్రధారులు ఎవరు? కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వా అధికారులకు ఉందని స్థానికులు అంటున్నారు. స్మశాన వాటికను తొలగించి హరితహారం మొక్కలను తొలగించి అక్కడ ఉన్న స్థలాన్ని కబ్జా చేసి అమ్ముకునే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరిగిన ఈ గ్రామ పరిధిలోని స్మశాన వాటికను సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ మొరం తవ్వకానికి పాల్పడిన వారందరిని గుర్తించి అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చేతిలోకి పోకుండా కాపాడి గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/దుండిగల్ తమ విద్యార్థి జీవితంలో ఎన్నో మధురానుభూతులు స్నేహాన్నిగా మెలిగిన జ్ఞాపకాలను గుర్తు చేస్తూ దుండిగల్ జిల్లా పరిషత్ 2004–2005 ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమ్మేళనం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలో తము పంచుకున్న స్నేహాన్ని నెమ రు వేసుకున్నారు. తమ విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తమ చదివిన పాఠశాలలో ఏదో ఒకటి చేద్దాం అని దృఢ సంకల్పంతో తమ పాఠశాలకు సీసీ కెమెరాలు లేకపోవడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి : గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెయిన్‌బోస్కూల్, ఎస్‌వివిఎస్ మెడికల్ కాలేజీ, ఎంవిఎస్ కాలే జీలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

అనుమతులు ఒకలా..నిర్మాణాలు మరోలా.. చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. మల్లంపేట లోని కాజీపల్లి రోడ్డు,సాయి బాలాజీ కాలనీ, కెవిఆర్ కాలనీ, మాదాసు కాలనీ లలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదు, మల్లంపేటలో జరుగుతున్నవి అక్రమ నిర్మాణాలు అని తెలిసినా బ్యాంక్ అధికారులు సైతం కింది స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తూ హౌసింగ్ రుణాలు మంజూరు చేస్తుండడంతో కొనుగోలు దారులు ఆగమవుతున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా అన్నట్లుగా అక్రనిర్మాణాలు జరుగుతున్నా కాసులకు కక్కుర్తి పడుతున్న మున్సిపల్ అధికారులు చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. మల్లంపేట కాజీపల్లి రోడ్డులో 3 ఫ్లోర్లకు రెసిడెన్షియల్ అనుమతి పొందిన ఓ నిర్మాణదారుడు ఏకంగా 5 ఫ్లోర్ల నిర్మాణం చేపట్టరు. కమర్షియల్ స్థానంలో 3 ఫ్లోర్ల లో నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ అధికారులు చర్యలకు వెనకడుగు వేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కింది స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం అన్నట్లుగా బాలాజీ కాలనీ, కెవిఆర్ కాలనీ, మాదాసు కాలనీలలో పదుల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదు. అక్రమాలను సక్రమం చేసేందుకే అధికారులు పనిచేస్తున్నారు అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి,మల్లంపేట సాయి బాలాజీ కాలనీలో 2018 లో అప్పటి గ్రామ పంచాయితీ అనుమతులతో నిబంధనలు విరుద్ధంగా సెల్లార్ తవ్వి అక్రమ నిర్మాణం చేపట్టారు. అప్పట్లో అక్రమనిర్మాణం అని తెలిసి అధికారులు నిర్మాణాలను అడ్డుకున్నారు. 6 సంవత్సరాలు తర్వాత రెన్యూవల్ చేయకుండా సెల్లార్ ప్లస్ కమర్షియల్, పైన భారీ షెడ్డు నిర్మిస్తున్నా నోటీస్ ల పేరుతో మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తున్నారు. తప్పా చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. బ్యాంక్ అధికారుల తీరు చేతులు కాలాకా ఆకులు పట్టుకున్నట్లుంది. బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలంటే నిర్మాణదారుడు అన్ని అనుమతి పత్రాలను తప్పనిసరిగా పొంది ఉండాలి. మల్లంపేటలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కాసులకు కక్కుర్తి పడుతున్న కింది స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం అన్నట్లుగా రుణాలు మంజూరు చేస్తున్నారు. వార్తా కథనాలతో మున్సిపల్ అధికారులు నిర్మాణాలను కూల్చివేస్తుండంతో కొనుగోలు దారులు ఆగమవుతున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కింది స్థాయి సిబ్బంది చేతి వాటంతోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ పలువురు విమర్శిస్తున్నారు.

నేటి యువతకు కంప్యూటర్ విద్య అవసరం

ప్రజాపక్షం / కొడంగల్ : నేటి కాలంలో యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో ముఖ్యమైనదని VBR కంప్యూటర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ భీమరాజు అన్నారు. వేసవి కాలంలో 45 రోజుల పాటు విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పరీక్షలను నిర్వహించారు. PGDCA, DCA కోర్సులకు సంబంధించినటు వంటి విద్యార్థులు ఈ పరీక్షలను వ్రాయడం జరిగిందన్నారు. పరీక్ష నిర్వహకులు ప్రభాకర్, మాసాని వెంటకయ్యలతో పాటు విద్యార్థిని విద్యార్థులున్నారు.

నేటి నుంచి ప్రజావాణి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలోని ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంన్ని వికారాబాద్ జిల్లా ప్రజాలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌లు ఆదర్శనీయులు:స్పీకర్

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: ప్రజల భవిష్యత్తు గురించి దూరదృష్టితో ఆలోచించి భావితరాల కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ కృషి ఫలితాలను నేటికీ ప్రతి ఒక్కరూ ఏదో ఓ రూపంలో అనుభవిస్తున్నారని రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు అ న్నారు. అదే విధంగా దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ పే రొందిన సంఘ సంస్కర్త అని, పీడిత, దళిత దీన జనుల కోసం శ్రమించిన సం స్కరణల యోధుడన్నారు. ఆదివారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్, కాప్రా సర్కిల్‌లలో అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాసరెడ్డి,గొల్లూరి అంజయ్య, ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొన్నార.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

ప్రజాపక్షం/బోడుప్పల్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం శ్రీకారం చుట్టిన ప్రజావాణి కార్యక్రమం ప్రజాభవన్‌లో విజయవంతంగా కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రజావాణిని అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పునః ప్రారంభం జరుగుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 వరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో తమ అర్జీలను అందజేయాలని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు.

ఇసిఐఎల్‌లో రామోజీరావుకు ఘనంగా నివాళి

ప్రజాపక్షం/చర్లపల్లి: ఉషోదయ పలకరింపుతో ఈనాడు దిన పత్రికను స్థాపించి నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా నిజాయితీగా ప్రజలకు అందించిన ఆనిముత్యం రామోజీరావు మరణం తీరని లోటని తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్‌బాబు అన్నారు.సతీష్‌బాబు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు టిజికె మూర్తి రామోజీరావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ రెడ్డి,గగన్‌కుమార్,శివ ప్రసాద్,బుజ్జీ,ఎస్‌వి రావు,ఎం శ్రీనివాస్,వడ్లమూడి శ్రీనివాస్,బొప్పాన రామ్మోహన్,వెంకటేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

ప్రజాపక్షం/మల్కాజిగిరి: తమ సమస్యలను పరిష్కరించాలంటూ రానే ఇంజన్ వాల్వ్ లిమిటెడ్ కంపనీ యూనియన్ సభ్యులు మల్కాజిగిరి శాసన సభ్యుడిని కల్సి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగ భద్రత, పర్మినెంట్, పి ఎఫ్ తదితర సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. బిఆర్‌టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్, కంపనీ ప్రధాన కార్యదర్శి నరసింహాచారి, విఠల్, శ్రీనివాస్, రమేష్ ఎమ్మెల్యేను కల్సిన వారి లో ఉన్నారు.

సబ్సిడీ విత్తనాల కొరత

అందుబాటులో లేని
జనుము, కందులు, మొక్కజొన్న విత్తనాలు

ప్రజాపక్షం/నవాబుపేట్: మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో జనుము సబ్సిడీ విత్తనాలు ఇంకా అందుబాటులో లేవని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనుము విత్తనాల కోసం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నిసార్లు అడిగినా ఇప్పటివరకు ఎలాంటి స్కీములు కానీ సబ్సిడీలు కానీ అందుబాటులో లేవని అంటున్నారని తెలిపారు. జనము విత్తనాల కోసం వెళితే ఎప్పుడు వస్తాయో మాకే తెలియదని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఒకపక్క వర్షాలు కురుస్తూ విత్తనాలు పంట పొలాలలో విత్తే సమయం ఇది ఈ సమయం లోనే రైతులకు సబ్సిడీ విత్తనాలు కానీ వ్యవసాయ పొలానికి సంబంధించిన విత్తనాలు వ్యవసాయ కార్యాలయంలో లేకపోవడం విడ్డూరంటున్నారు. అవసరానికి విత్తనాలు లేకపోయితే విత్తనాలు విత్తుకునె సమయం అయిపోయిన తర్వాత వస్తే మాకేం ప్రయోజనం అని రైతులు ప్రశ్నిస్తున్నారు...? ఆకలికి అందని అన్నం అవసరానికి అందని విత్తనాలు దీనివల్ల ఎవరికీ ప్రయోజనం లేదు దయచేసి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదనతో తెలిపారు. ఇటీవల జోరుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలను సాగు చేసుకోవడానికి సమయం వచ్చిన మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో విత్తనాలు లేకపోవడం ఇంత కరువు ఎందుకో తెలియదు అని అంటున్నారు. రైతు రాజ్యమని దేశానికి అన్నం పెట్టే రైతే ఈరోజు విత్తనాలు సబ్సిడీలు లేక తలదిల్లుతుంటే కావలసిన సహాయానికి సబ్సిడీలు అందించవలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో సకాలములో విత్తనాలు సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మేడ్చల్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాతం

ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనతో
వెనుతిరిగిన పలువురు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: మేడ్చల్ జిల్లాలో తెలంగాణా గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా హాజరయ్యే 69,727 మంది అభ్యర్థులకు గాను ఏర్పాటు చేసిన 105 సెంటర్లలో అధికారులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో పూర్తి గావించారు. పరీక్షా కేంద్రాల సమీప ప్రాంతాల్లో పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144సెక్షన్ అమలు చేసారు. పరీక్షా కేంద్రాల్లోకి నిర్ణీత సమయం కంటె గంటన్నర ముందు నుండే అభ్యర్థులను ఒక్కొక్కరిని తనిఖీ చేస్తూ బయో మెట్రిక్ హాజరు విధానంతో హాల్ టికెట్లు, ఫొటోలు పరిశీలించి లోపలికి పంపించారు. ఒక్క నిమిషం ఆలస్యమైతే అనుమతిని పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిని నిరాకరించే నిబంధన ఖచ్చితంగా అమలు చేయటం వల్ల పలు సెంటర్లలో ఆ తర్వాత సెంటర్లకు చేరుకొన్న వారిని లోపలికి అనుమతించక పోవటంతో పలువురు రోదనలు, నిరాశతో వెనుతిరిగారు. జిల్లా కలెక్టర్ గౌతం స్వయంగా పరీక్ష జరుగుతున్న సమయంలో కూకట్‌పల్లిలోని ప్రతిభా డిగ్రీ కాలేజి, బాలానగర్‌లోని మార్టిన్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహన విధానాన్ని పరిశీలించారు. మరో పక్క జిల్లా అదన పు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మేడిపల్లిలోని ఆరోరా పిజి కాలేజి, ఉప్పల్‌లోని శ్రీమేథా డిగ్రీ కాలేజి, స్ఫూర్తి ఉమెన్స్ కాలేజి, మేఘ ఉమెన్స్ డిగ్రీ కాలేజి, ఒమెగా డిగ్రీ కాలేజిలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. గతంలో రాష్ట్రంలో జరిగిన గ్రూప్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, లీకేజి లాంటి చేదు అనుభవాల దృష్ట్యా ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా సమీప ప్రాంతాల్లోనిజిరాక్స్ సెంటర్లను పూర్తిగా మూసి వేయించారు.

ఒక్క నిమిషం ఆలస్యం...వెనుతిరిగిన పలువురు అభ్యర్థులు

పరీక్షా సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వస్తే లోపలికి వస్తే అనుమతి లేదన్న ప్రభుత్వ నిబంధనను జిల్లాలోని అన్ని సెంటర్లలోనూ నిర్వాహకులు ఖచ్చితంగా అమలు చేసారు. పరీక్ష ప్రారంభమైన ఉదయం 10.30 వరకు వచ్చిన అభ్యర్థులను లోపలికి అనుమతించి ఆ తర్వాత వెంటనే పరీక్షా కేంద్రాల ప్రధాన గేట్లను మూసి వేయించారు. వివిధ కారణాల వల్ల పరీక్షా కేంద్రాలకు 10.30 తర్వాత చేరుకొన్న విద్యార్థినీ విద్యార్థులు సెంటర్ల ముందున్న నిర్వాహకులు, పోలీసు సిబ్బందిని బస్సులు దొరకలేదని, పరీక్షా కేంద్రం తెల్సుకోవటంలో ఇబ్బంది అయిందని, ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని వివిధ కారణాలు చెబుతూ ఎంత బతిమిలాడినా ససేమిరా అంటూ లోపలికి అనుమతించలేదు. దీంతో ఆటోలలో, కార్లలో ఉరుకులు, పరుగులతో సెంటర్లకు ఆలస్యంగా చేరుకొన్న పలువురు చేసేది లేక కొంత మంది ఏడుస్తూ నిరాశతో వెనుతిరిగారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమీరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది అని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. కలెక్టర్ వికారాబాద్ జిల్లాలోని సాయి డెంటల్ కళాశాల, శ్రీఅనంతపద్మనాభ కళాశాల, సిద్దార్థ జూనియర్ కాళాశాల నందు నిర్వహించినను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ;గ్రూప్ 1పరీక్ష లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారన్నారు. జి ల్లాలో వికారాబాద్ 7 ,పరిగి 2, తాండూర్ 4 చొప్పున మొత్తం 13 సెంటర్ లు ఏర్పాటు చేశామాన్నారు. మొత్తం 5468మందకి గాను 4277 మంది పరీక్షకు హజరయ్యారని 1191మంది గైరహజయ్యారని పరీక్షలను ప్రశాంతవాతారణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

పలు పరీక్ష కేంద్రలను సందర్శించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ / వికారాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వభారతి కళాశాల ,గౌమమి జూనియ్ కళాశాల ,సోషల్ వెల్ఫేర్ రెసిడేన్సియల్ స్కూల్ కొత్తగడి నందు ఏర్పాటు చేసిన గ్రూప్ 1 పరీక్ష కేంద్రలను వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ కోసం ఉదయం అధికారుల ఈధ్వర్యంలో స్ట్రాంగ్ రూం ఓపెన్ చేసి పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రలకు తరలించడం జరగింది అన్నారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పరీక్షలు ప్రశాంత వాతావణలంలో నిర్వహించామని అదనపు కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ వాసుచంద్ర ,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగగిరి బ్రహ్మోత్సవాల్లో స్పీకర్, ఎంఎల్ఎ

ప్రజాపక్షం/చర్లపల్లి: ప్రతి ఒక్కరూ భక్తి భావన కల్గి ఉండాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీగోదా రంగనాథస్వామి ఆలయం శ్రీరంగగిరి బ్రహ్మోత్సవాలో భాగం గా మూడవ రోజు ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డిలు ఆలయ చైర్మన్ డాక్టర్ ధనంజయతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్,ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డిలను శాలువాలతో సత్కరించారు. కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,జి శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

వీధి కుక్కలు స్వైర విహారం

ఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ అధికారులు

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ మున్సిపల్ పరిధిలోని వీధి కుక్కలు సైరా విహారం చేసి పలువురుని గాయపరిచిన సంఘటనలు శనివారం జరగడం పలు పత్రికలలో కథనాలు రావడంతో మేలుకొని స్పందించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో డాగ్ స్క్వాడ్ టీంలతో పర్యటించి కుక్కల నివారించే పనిలో నిమగ్నమైనారు కేవలం కొన్ని వార్డులకే పరిమితం కాకుండా పూర్తిగా మున్సిపల్ పరిధిలోని వార్డులను పర్యటించి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కేవలం సంఘటనలు జరిగితేనే హడావిడి చేసే అధికారులు తదనంతరం సమస్యలను గాలికి వదిలేయడం పరిపాటిగా మారిపోయిందని, సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యను రుప్పు మాపాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, దొమ్మర పోచంపల్లి వార్డ్ లోని 10వ వార్డ్ లో గల శ్రీ కృష్ణా నగర్ కాలనీలో కుక్కలు బస్తీ వాసులపై దాడి పైన వెంటనే బ్లూ క్రాస్ సొసైటీ వారిని సంప్రదించి యానిమల్ కంట్రోల్ బర్త్ వ్యాన్ సంప్రదించి వీధుల్లోని కుక్కలను పట్టించమని అదేవిధంగా మున్సిపల్ పరిధిలోనీ ఎక్కడైనా కుక్కల సమస్య ఉంటే (994879555, 9542715377) ఈ నెంబర్లకు ఫోన్ చేసిన వెంటనే వచ్చి బ్లూ క్రాస్ సొసైటీ వారి ద్వారా కుక్కలు తీసుకొని పోయి ట్రీట్మెంట్ ఇప్పించడం జరుగుతుందని కమిషనర్ ప్రకటనలో తెలిపారు.

అలుపెరగని నాయకుడు.. ప్రజాసేవలో నిత్యం శ్రామికుడు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: ప్రజాసేవే పరమావధిగా నియోజగవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిను వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలలో మిగిలి ఉన్న మెయిన్ రోడ్లు సిసి రోడ్లు మరియు గల్లీలో ఉన్న రోడ్డు అలాగే కమ్యూనిటీ వాల్ వెనుక ఉన్న ప్రాంతంలోని కాల్వ దగ్గర ఉన్న మట్టి చెత్తకుప్పలకు మరియు కాలువలో ఉన్న పుడికను తీయుట కొరకైచేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే వ్యయ ప్రణాళికలను రూపొందించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని, అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధికి కొనసాగింపుగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిను వెంకటేశం గౌడ్. కుడికెల సహదేవ్ చిప్ప రమేష్, కుడికల నాగరాజ్, సతీష్, వెంకటస్వామి, సదల రమేష్, బి.కిషన్ గౌడ్, వి.అనిల్ కుమార్, శేఖర్ గౌడ్, జగదీష్ గౌడ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల సారథ్యంలో రాష్ట్రం ప్రగతి

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: కేంద్ర మంత్రులుగా కి షన్‌రెడ్డి, బండి సంజయ్‌ల సారథ్యంలో రాష్ట్రం మరిం త ప్రగతి పథంలోకి వెళుతుందని తెలంగాణా రాష్ట్రం మరింత వేగంగా ప్రగతి పథంలోకి దూసుకొని వెళుతుందని రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపిపి ఏనుగు సుదర్శనరెడ్డి బిజెపి నేత గోం గల్ల బాలేష్‌తో కల్సి ఆశాభావం వ్యక్తం చేసారు. కేంద్ర మంత్రి వర్గంలో చేరుతున్న వారిని న్యూఢిల్లీలో ఆయన కల్సి పుష్పగుచ్చం అంద చేసారు పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తే అధిష్టానవర్గం నుండి ఏ నాడైనా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

ముడుపులు ఇచ్చుకో.. అంతస్తు పెంచుకో

టిసిఎస్ కావ్య కనుసైగల్లో
అక్రమ నిర్మాణాలు
మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తున్న
టిపిఒ వీరాస్వామి
పత్తాలేని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్
అధికారులు

ప్రజాపక్షం/బోడుప్పల్: లంచం.. లంచం.. లంచం..! కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలోని లంచం లేనిదే పని జరుగదు. పేరుకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుల స్వీకరణ, అనుమతుల జారీ అని చెబుతున్నప్పటికీ పైసలు లేనిదే ఫైలు కదలడం లేదు.తెలంగాణ రాష్ట్రములో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో అవినీతిని నిరోధించి త్వరగా అనుమతులు ఇవ్వాలని టీఎస్ బిపాస్ ఆన్‌లైన్ వ్యవస్థను తీసుకొచ్చారు .బిల్డింగ్ అప్రూవల్ కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే అన్ని కరెక్ట్‌గా ఉంటే అక్కడికక్కడే ఆన్‌లైన్ వేదికగా అప్రూవల్ ఇచ్చేయాలి. కానీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అందుకు భిన్నమైన వ్యవహారం నడుస్తున్నది. అన్ని కరెక్ట్ గా ఉన్నప్పటికీ కచ్చితంగా నిర్మాణదారుడు మున్సిపల్ కార్యాలయానికి రావలసిందేనని లేకపోతే టౌన్ ప్లానింగ్ అధికారులు ఫైల్ ను ఏదో ఒక కొర్రీ వేసి రిజెక్ట్ చేస్తుంటారని వినికిడి. దీంతో ఆన్ లైన్‌లో అప్లై చేసిన వెంటనే నిర్మాణదారుడు వచ్చి ఎంతో కొంత ముట్టచెప్పి బిల్డింగ్ అనుమతులు తీసుకొని వెళ్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆప్రూవల్ ఇచ్చిన తరువాత ఆ బిల్డింగ్ ఏ విధంగా కడుతున్నారు.ఎన్ని అంతస్తులు వేస్తున్నారు.రెసిడెన్సియల్ పేరుతో కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారోనని ఏ మాత్రం పర్యవేక్షణ ఉండదు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు, అపార్టమెంట్లు అయితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నప్పటికీ తమ ముడుపులు తమకు ముడితే చాలు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారిణి హస్తం ఉందని ప్రజలు బాహాటంగానే విమర్శలు గుపిస్తున్నారు. వివిధ పత్రికలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కథనాలు వస్తే మేము చర్యలు తీసుకోమని నిర్మొహమాటంగా టీపీఎస్ చెప్పుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎందుకంటే మాకు రావలసినవి వస్తున్నాయి. దీంతో కార్పొరేషన్ రావలసిన ఆదాయం గండి పడుతుందన్నారు. దీనిపై టీపీఎస్ అక్రమదారులకు వత్తాసు పలుకుతూ ఫిర్యాదు చేసిన వారిపైకి అక్రమదారులను ఊసగోలిపి భయభ్రాంతులకు గురి చేయిస్తుందని వినికిడి, వీటిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు వాటాలు అందటంతో ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బోడుప్పల్ మున్సిపాలిటీలో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకోని కమర్షియల్ కోసం షెడ్లు, విచ్చల విడిగా షెటర్ల నిర్మాణాలు యదేచ్చగా సాగిసున్నారు. కమర్షియల్ నిర్మాణలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి కావ్య అక్రమ సంపాదనకు అలవాటు పడి నిర్మాణదారులతో అంటకాగుతోందని బహిరంగ రోపణలు వినిపిస్తున్నాయి. టీపీవో వీరాస్వామి జనగాం, నర్సంపేట రెండేసి రోజులు, మిగిలిన రెండు రోజులు బోడుప్పల్ ఇంచార్జి భాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో బోడుప్పల్ తో పాటు నాగారం మున్సిపాలిటీలలో విధులు నిర్వర్తిస్తున్న టీపీఎస్ కావ్య ఇచ్చిందే పర్మిషన్.. కట్టిందే నిర్మాణం అన్న చందంగా గుట్టు చప్పుడు కాకుండా ఒక్కొక్క బిల్డింగ్ దగ్గర ... 4 నుండి 5 లక్షల వరకు డిమాండ్ చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఈ ప్రాంతంలో చర్చ జోరుగా జరుగుతోంది. ఆమే సెల్లార్ కో రేటు, అదనపు అంతస్తులు, పెంట్ హౌస్ కు మరో రేటు వెలకట్టి టీపీఎస్ కావ్య అక్రమ వసూళ్లకు తెగబడుతోందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముడుపులు ముడితే చాలు నిర్మాణం చేసే స్థలం సక్రమమా...అక్రమమా...అవసరం లేదు...పర్మిషన్ ఇచ్చుడే.... బోడుప్పల్ లో లేఅవుటుపై ఉన్న ఫ్లాట్లకు ముడుపులు తీసుకొని బాహాటంగా నిర్మాణ అనుమతులను జారీ చేసింది.గత నెలలో నాగారం మున్సిపాలిటీలో ఒకే ప్లాట్ నెంబర్, ఒకటే సర్వే నంబర్లో గల 300 గజాలకు నాలుగు నెలలు కాలంలో రెండు సార్లు వేరు వేరు వ్యక్తులకు నిర్మాణ అనుమతులు జారీచేసింది.ఈ విషయంలో భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని దొడ్డిదారిన అనుమతులు మంజూరు చేయటంతో బాధితులు న్యాయస్థానం బాటపట్టారు. అక్రమార్కుల భరతం పట్టాల్సిన అధికారులు అక్రమ నిర్మాణ దారులకు కొమ్ము కాస్తున్నరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చిలకానగర్ నుండి బోడుప్పల్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో ఇరువైపుల షెడ్లు,కమర్షియల్ శేటర్లు, బోడుప్పల్ నుండి మల్లాపూర్ కు వెళ్ళే ప్రధాన రహదారి లో కమర్షియల్ నిర్మాణాలతో పాటు అనధికారిక సెల్లార్, అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతుంటే వాటిని ఎందుకు కూల్చటం లేదంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బోడుప్పల్ మున్సిపాలిటీలో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నకిలీ పర్మీషన్లతో నిర్మాణాలకు పచ్చజెండా

గతంలో కమీషనర్ అక్రమ నిర్మాణాలను గుర్తించి నిర్మొహమాటంగా కూల్చివేస్తే....కమీషనర్ బదిలీ కాగానే నేటి కమీషనర్ హయాంలో అక్రమాలన్ని సక్రమమై బహిరంగంగానే నిర్మాణం పూర్తి చెయిస్తున్నారు.గతంలో కార్పొరేషన్ ఏర్పడగానే నకిలీ గ్రామ పంచాయతీ పర్మీషన్ లతో నిర్మాణాలు జరుగుతున్నాయని అప్పటి కమీషనర్ వాటిని గుర్తించి పూర్తయిన నిర్మాణాలకు

క్రీడ

వచ్చేసింది లేడి నాదల్..

టెన్నిస్ భవిష్యత్ రారాణి ఈమెనే..

ప్రపంచ టెన్నిస్ లో నాలుగు గ్రాండ్ స్లామ్ లు ఉంటే.. వాటిలో ఫ్రెంచ్ ఓపెన్ ప్రత్యేకతే వేరు.. మట్టి కోర్టుపై జరిగే ఈ టోర్నీలో బంతి ఆలస్యంగా రాకెట్ పైకి వస్తుంది. ఆటగాళ్లు కూడా ఎర్రమట్టిలో కదలాలంటే ఎక్కువ చెమటోడ్చాల్సి ఉంటుంది. అందుకనే ప్రపంచ దిగ్గజాలు చాలామంది ఫ్రెంచ్ ఓపెన్ ను విషమ పరీక్షగా పేర్కొంటారు. సంప్రాస్ లాంటి దిగ్గజం అయితే, ఫ్రెంచ్ ఓపెన్ ఒక్కసారీ గెలవలేకపోయాడు. ఫెదరర్ వంటి ఆల్ టైమ్ గ్రేట్ ఒక్కసారి కనాకష్టంగా నెగ్గాడు. ఇక ఫ్రెంచ్ ఓపెన్ లో ఆల్ టైమ్ గ్రేట్ అంటే స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ మాత్రమే. అతడు కెరీర్ లో 22 టైటిల్స్ కొడితే అందులో 14 ఫ్రెంచ్ ఓపెన్లు. అలాంటి నాదల్ కెరీర్ దాదాపు ముగిసింది. ఈసారి అతడు తొలి రౌండ్‌లోనే ఓడాడు. 2022 తర్వాత ఇక్కడ విజేతగా నిలవలేదు. అయితే, ఫ్రెంచ్ ఓపెన్ లో నాదల్ తరహా ఏకచ్ఛత్రాధిపత్యం మళ్లీ చూడ

లేమా? కనీసం మహిళల్లో అయినా చూస్తామా? అనే ప్రశ్న వస్తుండగా నేను ఉన్నానంటూ ఓ క్రీడా కారిణి దూసుకొచ్చింది. ఒకప్పుడు స్టెఫీ గ్రాఫ్, మోనికా సెలెస్, విలియమ్స్ సోదరీమణులు మహిళా టెన్నిస్ ను దశాబ్దాల పాటు ఏలారు. వరుసపెట్టి టైటిల్స్ కొట్టారు. ఇప్పటి తరంలో ఆ స్థాయి వారే లేరు. కేవలం ఒకటీ అరా టైటిల్స్ కొట్టి కనమరుగు అయ్యేవారే. కానీ.. లేడీ నాదల్ అనిపిస్తోంది పోల్‌ండ కు చెందిన స్వ్యటెక్. నాదల్ లాగానే దూకుడైన ఆటతో నాలుగోసారి ఫ్రెంచ్ ఓపెన్ కొట్టిందీమె. అదికూడా వరుసగా మూడో టైటిల్ కావడం విశేషం. శనివారం మహిళల సింగిల్స్ తుదిపోరులో స్వ్యటెక్ 62, 61తో పన్నెండో సీడ్ పౌలీనిని చిత్తు చేసింది. వాస్తవానికి పౌలినీ మంచి ఫామ్ లో ఉంది. దీంతో హోరాహోరీ పోరు సాగుతుందనుకుంటే గేమ్ ను టాప్ సీడ్ స్వ్యటెక్ ఏకపక్షంగా మార్చింది. మెరుపు విన్నర్లు.. చక్కని ప్లేస్ మెంట్లతో.. బలమైన ఫోర్ హ్యాండ్ షాట్లతో స్వ్యటెక్ అదరగొట్టింది. కాగా, ఫ్రెంచ్ ఓపెన్ ను వరుసగా మూడుసార్లు గెలిచిన మూడో క్రీడాకారిణి స్వ్యటెక్. గతంలో జస్టిన్ హెనిన్ (2005, 06, 07), మోనికా సెలెస్ (1990, 91, 92) మాత్రమే ఈ ఘనత అందుకున్నారు. 2021లో మినహా నాలుగు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ స్వ్యటెక్ వే. 2022లో యూఎస్ ఓపెన్‌నెగ్గింది.

యుఎఫ్‌సి గెలిచిన మొదటి భారతీయురాలు పూజా తోమర్

భారత మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ పూజా తోమర్ సరికొత్త చరిత్ర సృష్టించింది. అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్‌లో బౌట్ గెలిచిన మొదటి భారతీయురాలిగా రికార్డులకెక్కింది. బ్రెజిల్‌లోని లూయిస్‌విల్లే వేదికగా జరిగిన గేమ్‌లో ఫైటర్ రేయాన్నే అమండా డోస్ శాంటోస్‌ను ఓడించి విజేతగా నిలిచింది. తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై 3027 స్కోర్‌తో పూజా పైచేయి సాధించింది. అయితే రెండో రౌండ్‌లో అమండా శాంటోస్.. పూజాను సమర్థంగా ఎదుర్కొని 2730 పాయింట్లతో గట్టి కమ్‌బ్యాక్ ఇచ్చింది. మూడో రౌండ్‌లో హోరాహోరీగా తలపడిన ఇద్దరు.. ఫైనల్ బెల్ మ్రోగే సమయానికి వరుస కిక్‌లతో అమండాను వెనక్కి నెట్టింది. దీంతో మూడో రౌండ్‌ను 2928తో సొంతం చేసుకున్న ఆమె యూఎఫ్‌సీ చాంపియన్‌గా నిలి

చింది. గేమ్ అనంతరం ఆమె మాట్లాడుతూ.. చాలా గర్వంగా ఉందని చెప్పింది. గెలుస్తాననే నమ్మకంతో తాను ఇక్కడి వచ్చానని తెలిపింది. చాలా కష్టపడినందువల్లే తాను ఈ స్థాయికి చేరానని వెల్లడించింది. ప్రేక్షకులు తనకు మద్దతుగా నిలిచారని 28 ఏండ్ల పూజా పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లోని బుధానా గ్రామంలో జన్మించిన పూజా.. చైనీస్ యుద్ధ కళ అయిన వుషుతో తన పోరాట క్రీడా ప్రయాణాన్ని ప్రారంభించింది. వుషు గేమ్‌లో పూజ జాతీయ టైటిళ్లను సొంతం చేసుకుంది. ఆ తర్వాత 2012 లో సూపర్ ఫైట్ లీగ్‌తో మిక్స్‌డ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశించింది.

టి20ల్లో చరిత్ర సృష్టించిన ఆండ్రీ రస్సెల్!

వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టి20ల్లో 1000కి పైగా రన్స్, 50 ప్లస్ వికెట్స్ తీసిన రెండో విండీస్ ఆటగాడిగా రికార్డుల్లో నిలిచాడు. టి20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఆదివారం ఉగాండతో జరిగిన మ్యాచ్‌లో రస్సెల్ ఈ ఫీట్ అందుకున్నాడు. ఉగాండతో మ్యాచ్‌లో 17 బంతుల్లో 30 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో అంతర్జాతీయ టీ20ల్లో విండీస్ తరఫున 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇక బౌలింగ్‌లో ఓ వికెట్ తీసాడు. వెస్టిండీస్ తరఫున ఇప్పటివరకు 77 అంతర్జాతీయ టి20లు ఆడిన ఆండ్రీ రస్సెల్.. 1000 పరుగులు చేసి 52 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో రస్సెల్ కంటే ముందు డ్వేన్ బ్రావో ఉన్నాడు. వెస్టిండీస్ తరఫున 91 టీ20ల్లో 1255 పరుగులు చేసిన బ్రావో.. 78 వికెట్లు పడగొట్టాడు. 2012, 2014లో టీ20 ప్రపంచకప్ టైటిల్స్ గెలిచిన విండీస్ జట్టులో బ్రావో ఉన్నాడు. బ్రావో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. ఇక యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డుపై హిట్టర్ నికోలస్ పూరన్ కన్నేశాడు. వెస్టిండీస్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన గేల్ రికార్డును అధిగమించేందుకు 3 పరుగుల దూరంలో ఉన్నాడు. ఉగాండతో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో 22 పరుగులు చేసిన పూరన్.. 90 టీ20ల్లో 1897 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. గేల్ 79 టీ20ల్లో 1899 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు.

రీల్

డీమ్‌రోల్‌పై చాందిని చౌదరి కామెంట్

యంగ్ బ్యూటీ చాందిని చౌదరి 'గామి' మూవీతో మంచి విజయాన్ని అందుకుంది. ఆమె ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికే 'యేవమ్' అనే క్రైమ్ థ్రిల్లర్ మూవీని రిలీజ్ కు రెడీ చేసిన చాందిని, తన నెకట్స్ మూవీ 'మ్యూజిక్ షాప్ మూర్తి'ని కూడా రిలీజ్ కు రెడీ చేసింది. రెండు సినిమాల్లోనూ ఆమె భిన్నమైన పాత్రల్లో నటిస్తోంది. ఇక 'యేవమ్' సినిమా ప్రమోషన్స్ లో చాందిని బిజీగా ఉంది. ఈ క్రమంలో ఆమె తన డ్రీమ్ రోల్ గురించి చెప్పుకొచ్చింది. తనకు ఎప్పటినుంచో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఓ సినిమా చేయాలని ఉన్నట్లుగా తెలిపింది. స్పోర్ట్స్ బయోపిక్ చిత్రంలో నటించాలనేది తన కోరిక అని చాందిని పేర్కొంది. తన చిన్నతనంలోనే స్పోరట్స్ లో రాణించినట్లుగా.. జిల్లా, స్టేట్ లెవెల్ ఖోఖో ఆటలను ఆమె ఆడినట్లుగా తెలిపింది. తన కెరీర్ లోనూ ఓ స్పోరట్స్ సినిమా వస్తే చాలా సంతోషిస్తానని చాందిని పేర్కొంది. ఇక 'యేవమ్' సినిమాలో తన పాత్ర చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని, ప్రేక్షకులకు ఈ సినిమా ఖచ్చితంగా నచ్చుతుందని ఆమె చెబుతోంది. ఈ సినిమాలో వశిష్ట సింహా, భరత్ రాజ్, అషు రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ప్రకాష్ దంతులూరి డైరెక్ట్ చేయగా, జూన్ 14న ఈ సినిమా రిలీజ్ కానుంది.

దీపికపై 'కల్కి' నయా పోస్టర్

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న అవైటెడ్ వరల్ క్లాస్ లెవెల్ చిత్రం కల్కి 2898 ఎడి కోసం అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కోసం అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తుండగా మన ఇండియన్ సినిమా నుంచి ఇది డెఫినెట్‌గా ఒక గేమ్ ఛేంజింగ్ సినిమాగా నిలుస్తుంది అని చాలా మంది నమ్ముతున్నారు. మెయిన్‌గా దర్శకుడు నాగ్ అశ్విన్ విజన్‌పై అందరిలో చాలా నమ్మకంగా ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ప్రతి అప్డేట్, పోస్టర్ కూడా మంచి అంచనాలు రేకెత్తించాయి. అలా లేటెస్ట్‌గా సినిమా నుంచి నటి దీపికా పడుకోణ్ తాలూకా నయా పోస్టర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో దీపికా ఎమోషనల్ గా కనిపిస్తుంది. ఒక ఆశ మొదలయ్యేది ఆమెతోనే అన్నట్టుగా తెలిపారు. ఇంకా బ్యాక్గ్రౌండ్ వర్క్ అదంతా చూస్తుంటే మాత్రం బిగ్ స్క్రీన్ పై విజువల్ గా చాలా గ్రాండ్ ట్రీట్ ఇచ్చేలా కనిపిస్తుంది. మొత్తానికి అయితే ఈ సినిమాపై అంచనాలు ఇప్పుడు మరింత స్థాయిలోకి వెళ్తూ వస్తున్నాయి అని చెప్పాలి. ఇక ఈ మాసివ్ ప్రాజెక్ట్‌కి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా వైజయంతి మూవీస్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ జూన్ 27న సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది.

మరో రికార్డ్ తో కుర్చీ మడత పెట్టి..

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించిన మాస్ అండ్ ఫామిలీ ఎంటర్టైనర్ చిత్రం గుంటూరు కారం. మరి డివైడ్ టాక్ తో కూడా రీజనల్ గా భారీ వసూళ్లు కొల్లగొట్టిన ఈ చిత్రం అనేక అంశాల్లో హైలైట్ అయ్యింది. అయితే ఈ చిత్రంలో థమన్ కంపోజ్ చేసిన సెన్సేషనల్ హిట్ కుర్చీ మడత పెట్టి సొంగ్ కూడా ఒకటి. మరి ఈ సాంగ్ వచ్చాక భారీ రెస్పాన్స్ అందుకుంది. మన తెలుగు నుంచి ఫాస్టెస్ట్ 100 మిలియన్ నుంచి 200 మిలియన్ వ్యూస్ ఉన్న సాంగ్స్ లో ఒకటిగా అదిరే రెస్పాన్స్ తో దూసుకెళ్లగా ఇప్పుడు 2 మిలియన్ లైక్స్ ని క్రాస్ చేసి మహేష్ ఖాతాలో ఇంకో రికార్డ్ అందించింది ఎం ఇక దీనితో పాటుగా సాంగ్ ఇప్పుడు 300మిలియన్ వ్యూస్ దిశగా దూసుకెళ్తూ అన్ స్టాప్పబుల్ గా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, రమ్యకృష్ణ తదితరులు నటించగా హారిక హాసిని వారు నిర్మాణం వహించారు.

కౌర్‌కు మద్దతుగా రైతుసంఘాల భారీ ర్యాలీ

నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్

చండీగఢ్: బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రణావత్‌ను చండీగఢ్ విమానాశ్రయంలో చెంపదెబ్బ కొట్టిన సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్‌కు వివిధ రైతు సంఘాలు మద్దతుగా నిలిచాయి. ఈ కేసులో సదరు కానిస్టేబుల్‌కు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సహా వివిధ రైతు సంఘాలు ఆదివారం మొహాలీలో భారీ ప్రదర్శన చేపట్టాయి. మహిళా కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్‌కు ఎలాంటి అన్యాయం జరగకూడదని, ఈ వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలని రైతు నాయకులు డిమాండ్ చేశారు. మొహాలీలోని గురుద్వారా ఎఎంబి సాహిబ్ నుండి ప్రదర్శన ప్రారంభం కాగా... తగిన భద్రత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ విలేకరులతో మాట్లాడుతూ.... ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు దారి తీసిన విషయం తెలియాల్సి ఉందని, మహిళా కానిస్టేబుల్‌కు ఎలాంటి అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. పంజాబ్ ప్రజలను రెచ్చగొట్టే ప్రకటనలు చేశారంటూ రణావత్‌పై కూడా రైతు నేతలు మండిపడ్డారు. రైతుల నిరసనలపై కంగన వైఖరిపై కలత చెందినట్లు తెలుస్తోందని చెప్పారు. కాగా విమానాశ్రయాల వద్ద భద్రతా ఏర్పాట్లు చూసే సీఐఎస్ఎఫ్...ఈ ఘటనపై కౌర్‌ను విధులనుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలివ్వడంతోపాటు కోర్టు విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. మొహాలీ పోలీసులు కౌర్‌పై ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్ 323, 341 కింద కేసు నమోదు చేశారు.ఈ రెండూ బెయిల్ లభించే సెక్షన్లు. కాగా కానిస్టేబుల్ తన వద్దకు వచ్చి దాడికి పాల్పడినట్లు కంగన ఫిర్యాదు చేశారు. ''ఆమె నా ముఖం మీద కొట్టింది మరియు నన్ను దుర్భాషలాడడం ప్రారంభించింది. ఆమె ఎందుకు అలా చేసిందని నేను ఆమెను అడగ్గా... ఆమె రైతు నిరసనలకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పింది'' అని తెలిపారు. కాగా శుక్రవారం చండీగఢ్‌లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్, కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ సర్వన్ సింగ్ పంధేర్ పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్‌ను కలిశారు. ''ఈ ఘటన జరగడానికి గల మొత్తం పరిణామాలపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. మహిళా కానిస్టేబుల్‌కు అన్యాయం జరగకుండా చూడాలి'' అని వారు విజ్ఞప్తి చేశారు. కుల్వీందర్ కౌర్‌కు గాయకుడు, స్వరకర్త విశాల్ దద్లానీ తన మద్దతు ప్రకటించారు.

క్రియాశీల రాజకీయాలకు పాండియన్ దూరం

ఒడిశాలో బీజేడీ ఓటమి తర్వాత నిర్ణయం

భువనేశ్వర్ : ఒడిశాకు చెందిన పదవీ విరమణ చేయనున్న ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సన్నిహితుడు, బీజేడీ సీనియర్ నాయకుడు వి.కె.పాండియన్ ఆదివారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో ప్రాంతీయ పార్టీ ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వాధికారి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన పాండియన్... ఒక వీడియో సందేశంలో, 'ఇప్పుడు నేను క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలగాలని స్పహతో నిర్ణయించుకున్నాను. ఈ ప్రయాణంలో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించండి. బిజూ జనతాదళ్‌కు నష్టం కలిగించడంలో నాపై ఈ ప్రచార కథనం భాగమైతే నన్ను క్షమించండి. దీని కోసం 'కర్మ'లందరితో సహా మొత్తం బిజూ పరివార్‌కు నా క్షమాపణలు' అని తెలిపారు. రాజకీయాల్లోకి రావాలన్న ఏకైక ఉద్దేశం పట్నాయక్‌కు సహాయం చేయడమేనని, అందుకే ఎన్నికల్లో పోటీ చేయలేదని పాండియన్ చెప్పారు. ఒడిశాలో 147 మంది సభ్యులున్న అసెంబ్లీలో 78 సీట్లు గెలుచుకుని 24 ఏళ్ల బీజేడీ పాలనకు ముగింపు పలికి బీజేపీ అధికారంలోకి వచ్చింది. మరోవైపు పట్నాయక్ నేతత్వంలోని పార్టీ 51 స్థానాలను కైవసం చేసుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, సీపీఎం ఒకటి గెలుచుకుంది. రాష్ట్రంలోని లోక్‌సభ స్థానాల్లో బీజేడీ ఒక్కటి కూడా గెలవలేకపోయింది. బీజేపీ 20, కాంగ్రెస్ ఒకటి గెలుచుకుంది. కాగా, 'నేను ఎప్పుడూ ఒడిశాను నా హృదయంలో ఉంచుతాను. నా గురువు నవీన్ బాబును నా శ్వాసలో ఉంచుతాను' అని చెప్పారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌తో ప్రధాని మోదీ సహా 72 మందితో కొత్త మంత్రివర్గం

డిప్యూటీ స్పీకర్ పదవిపై ప్రతిపక్షం ఆశ

పదేళ్ల తర్వాత లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా అవకాశం

న్యూఢిల్లీ : 18వ లోక్‌సభలో ఇండియా ఐక్య సంఘటన పార్టీల సీట్ల సంఖ్య పెరగడంతో దిగువ సభ పదేళ్ల తర్వాత ప్రతిపక్ష నాయకుడిని పొందేందుకు సిద్ధమయ్యింది. గత ఐదేళ్లుగా ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవికి త్వరలో ఎన్నికలు జరుగుతాయని ప్రతిపక్ష నేతలు కూడా ఆశిస్తున్నారు. జూన్ 5న రద్దయిన 17వ లోక్‌సభ పూర్తి కాలానికి డిప్యూటీ స్పీకర్‌ను కలిగి లేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత లేకుండా దిగువ సభకు ఇది వరుసగా రెండోసారి. ప్రతిపక్ష నేతను పొందే దిగువ సభపై అందరి దృష్టి ఉంది. అలాగే, డిప్యూటీ స్పీకర్ పదవికి కూడా ఎన్నిక జరుగుతుందని అందరూ ఆశిస్తున్నారు. ఈ పదవి సాధారణంగా ప్రతిపక్ష శ్రేణులకు వెళుతుంది. పార్లమెంటుకు సంబంధించిన వ్యూహంపై ఇండియా ఐక్య సంఘటన ఇంకా ఎలాంటి సమన్వయ సమావేశాన్ని నిర్వహించనప్పటికీ, ఈసారి డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచకూడదని ఒత్తిడి తెస్తామని ఒక ప్రతిపక్ష నాయకుడు చెప్పారు. 'బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారు. గత ఐదేళ్లలో వారు ఏ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు. వారు గుణపాఠం నేర్చుకొని ఈసారి డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారని ఆశిస్తున్నాం' అని టీఎంసీ నాయకుడు ఒకరు అన్నారు. 17వ లోక్‌సభలో బీజేపీ 303 సీట్లతో పూర్తి మెజారిటీతో ఓం బిర్లాను స్పీకర్‌గా ఎన్నుకుంది. మొదటిసారిగా, ఐదేళ్ల కాలానికి డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం, లోక్‌సభ వీలైనంత త్వరగా ఇద్దరు సభ్యులను స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకోవాలి. ఈ పదవులకు నిర్దిష్ట కాలపరిమితి ఉండదు. 'డిప్యూటీ స్పీకర్ కార్యాలయం రాజ్యాంగ ఆవశ్యకం. అయితే, సమస్యాత్మక ధోరణి ఏమిటంటే, జాతీయ, రాష్ట్ర శాసనసభలు డిప్యూటీ స్పీకర్ పదవులను భర్తీ చేయలేదు. ఉదాహరణకు, 20192024 మధ్య డిప్యూటీ స్పీకర్ లేరు.

'నరేంద్ర విధ్వంసక కూటమి'

నితీశ్, చంద్రబాబుతో కలిసి గట్టెక్కాడు

వ్యక్తిగతంగా, నైతికంగా అతనిది భారీ ఓటమి మోదీపై కాంగ్రెస్ ధ్వజం

న్యూఢిల్లీ : నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ ఆదివారం విరుచుకుపడింది. ఆయనకు అన్ని చట్టబద్ధత లేకపోయినా 'నరేంద్ర విధ్వంసక కూటమి (ఎన్‌డీఏ) నాయకుడిగా' ఈ సాయంత్రం ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మాట్లాడుతూ 'మే 28, 2023 గుర్తుందా? నరేంద్ర మోదీ రాజదండంతో కొత్త పార్లమెంటు భవనంలోకి అడుగుపెట్టిన రోజు. దీనికోసం ఆగస్టు 15, 1947 చరిత్రను 'మోదీ సామ్రాట్'గా వ్యవహరించడాన్ని సమర్థించడమే కాదు. కానీ తమిళ ఓటర్లను ఆకర్షించడానికి కూడా' అని తెలిపారు. 'ఆ రోజే నేను పురావస్తువును ఉపయోగించి మోదీ నకిలీని బయటపెట్టాను' అని అన్నారు. 'ఆ నాటకం ఫలితం ఇప్పుడు మనకు తెలిసిపోయింది. రాజదండం తమిళ చరిత్రకు గౌరవప్రదమైన చిహ్నంగా మిగిలిపోయింది. అయితే తమిళ ఓటర్లు, వాస్తవానికి భారత దేశ ఓటర్లు మోదీ వేషాలను తిరస్కరించారు' అని అన్నారు. మోదీ వ్యక్తిగతంగా, రాజకీయంగా, నైతికంగా భారీ ఓటమిని చవిచూశారని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. గత పదేళ్లలో తాను తుంగలో తొక్కిన రాజ్యాంగానికి మోదీ తలవంచాల్సి వచ్చిందని జైరాం రమేశ్ అన్నారు. 'విపరీతంగా క్షీణించిన 'మూడవ వంతు' ప్రధాన మంత్రి, ఇప్పుడు అన్ని విధాలా చట్టబద్ధత లేకుండా ఆదివారం సాయంత్రం నరేంద్ర విధ్వంసక కూటమి (ఎన్‌డీఏ) నాయకుడిగా ప్రమాణ స్వీకారం చేయగలిగారు' అని ఆయన చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ మద్దతు లేకుండా మోదీ మూడోసారి ప్రధాని అయ్యేవారు కాదని, ఇప్పుడు 240 సీట్లతో ప్రధాని అయ్యారని కాంగ్రెస్ నేత అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ఆయన ఏదోవిధంగా తన మిత్రులను పొందగలిగాడు. బీజేపీ ఎంపీలు కూడా ఆయనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకోలేదు. ఎన్‌డీఏ కూటమికి అధిపతిగా తనను తాను అభిషేకించుకున్నారు. ఆపై పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఎన్‌డీఏ ఎంపీల సమావేశాన్ని నిర్వహించారు' అని తెలిపారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో పోల్చుతూ, 'నెహ్రూ మూడింట రెండొంతుల మెజారిటీతో వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి అయ్యారు. ఆయన ప్రజాస్వామ్యవాదిగా మిగిలిపోయాడు. మోదీ తనంతట తానుగా 270 కూడా రాకుండా ప్రధాని కాబోతున్నాడు' అని అన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అతిథి జాబితాపై మోదీపై ధ్వజమెత్తిన జైరాం రమేశ్... 'సరే, ఇప్పుడు స్వీయశైలి విశ్వగురు అంతర్జాతీయ నాయకులను పొందడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావడం ఏమిటి? ఎందుకంటే నరేంద్ర మోదీకి చట్టబద్ధత లేదు' అని తెలిపారు. 'ఇది చట్టవిరుద్ధమైన ప్రభుత్వం. ఇది డబ్బు శక్తి, సంస్థలు, మీడియా, భయం, బెదిరింపులను ఉపయోగించింది. ఇది ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వంగా నేను చూడను. ఎందుకంటే ప్రజల తీర్పు మోదీకి లేదు' అని అన్నారు. 'ఎక్స్' లో మరో పోస్ట్‌లో, జైరాం రమేశ్ ఆదివారం ఉదయం రాజ్‌ఘాట్‌ను సందర్శించడంపై మోదీపై విరుచుకుపడ్డారు. 'మీ ట్రాక్ రికార్డు చూడండి : ఆయన సైద్ధాంతిక సోదరభావం శత్రుత్వం, ద్వేషం విషపూరిత వాతావరణాన్ని సృష్టించింది. ఫలితంగా జనవరి 30, 1948న మహాత్ముని హత్యకు దారితీసింది' అని పేర్కొన్నారు. 'నాథూరామ్ గాడ్సేను హీరోని చేసే తన సహచరులను ఆయన (మోదీ) ఎప్పుడూ పైకి లాగరు. పార్లమెంటు హౌస్‌లోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఒకసారి కాదు రెండుసార్లు స్థానభ్రంశం చేశాడు' అని తెలిపారు. 1982లో అటెన్‌బరో చిత్రం రాకముందు మహాత్మా గాంధీ గురించి ప్రపంచానికి తెలియదని ఆయన (మోదీ) తప్పుడు ప్రచారం చేశారు. వారణాసి, అహ్మదాబాద్, ఇతర ప్రాంతాలలో గాంధేయ సంస్థలను కూల్చివేసి, ధ్వంసం చేశాడు. ఊపిరి పీల్చుకునే కపటత్వం!' అని జైరాం రమేశ్ అన్నారు.

ఒడిశా కొత్త సిఎంపై సస్పెన్స్

ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారం 12కు వాయిదా

న్యూఢిల్లీ : ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని బిజెపి అగ్రనేతలు ఈనెల 12కు వాయిదా వేశారు . ఈ ప్రతిష్టంభన మధ్య సిఎం రేసులో ఉన్న సీనియర్ బిజెపి నాయకుడు హూటాహూటిన ఢిల్లీ వెళ్లారు. తొలుత జూన్ 10న ఒడిశాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ నరేంద్ర మోదీ తీరకలేకుండా ఉన్నందు వల్లే ఒడిశాలో ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేసినట్లు బిజెపి నేతలు జతిన్ మెహంతీ, విజయ్‌పాల్ సింగ్ తోమర్ తెలిపారు. ఆదివారం కేంద్ర మంత్రివర్గ ప్రమాణం, సోమవారం కొత్త ఎంపిల సమావేశంతో మోదీ బీజీగా ఉన్నారని పేర్కొన్నారు. జూన్ 11న ఒడిశా బిజెపి శాసనసభా పక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. దీంతో జూన్ 12న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనుందని ప్రకటించారు. ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరో ఇంకా సస్పెన్స్ వీడకపోగా, సీనియర్ బిజెపి నాయకుడు, ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పూజారి ఢిల్లీ వెళ్లారు. ముఖ్యమంత్రి రేసులో ఉన్న ప్రధాన పోటీదారుల్లో ఆయన కూడా ఒకరని సమాచారం. అయితే బిజెపి నాయకత్వం మాత్రం అధికారికంగా ఎవరి పేరూ ఇంతవరకు ప్రకటించలేదు.

సిఎం రేసులో ప్రముఖులు

25 ఏళ్ల తర్వాత ఒడిశాకు కొత్త వ్యక్తి ముఖ్యమంత్రిగా ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో కొంతమంది బిజెపి నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మాజీమంత్రి జోయల్ ఓరం, పిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు భైజయంత్ పండా, భువనేశ్వర్ ఎంపి అపరాజిత సారంగి, బాలేశ్వర్ ఎంపి ప్రతాప్ సారంగి, కాగ్ గిరీశ్ చంద్ర ముఖ్యమంత్రి రేసులో ముందున్నారు. అయితే, ఒడిశా సిఎంగా బిజెపి కొత్తవారిని పరిచయం చేసే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. నవీన్ పట్నాయక్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎవరిని తీసుకువస్తుందనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్ర